# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, మార్చి 12, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- IV నంబరు --1

శక సంవత్సరము – 1931, ఫాల్గుణం – 21

**FRIDAY, THE 12th MARCH, 2010**

**13 L.A. IV SESSION, VOL—IV No. - 1**

**21 - Phalgun, 1931 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 19 వ రోజు)**

**శుక్రవారము, మార్చి 12, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

5. స్వల్పవ్యవధిప్రశ్నలు

6. జీరో అవర్

7. అర్జీల సమర్పణ

8. జీరో అవర్ (కొనసాగింపు)

9. అర్జీల సమర్పణ(కొనసాగింపు)

10. ప్రత్యేక ప్రస్తావనలు

11. 2010–2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
గ్రాంట్ల కొరకు అభ్యర్థనలుపై చర్చ (కొనసాగింపు)

&&&&&

(సభ ఉదయం గం. 09.00 ని.లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

( అధికార మరియు ప్రతిపక్షపార్టీల సభ్యులు గౌరవ సభాపతికి ''గుడ్ మార్నింగ్'' అంటు సంభోదించా రు)

మిస్టర్ స్పీకర్: వెరీ గుడ్ మార్నింగ్. ఈరోజు సభలో చాలా బిజినెస్ వుంది. డిమాండ్స్‌లోకి పోవాలి. షార్ట్ డిస్కషన్ వుంది. I request all the Members to co-operate. You have long holiday. Before that, let us have a long session also.

01. Adjournment Motion given notice of by Sri D.Narendra Kumar garu and others regarding the alleged irregularities in Andhra Pradesh Public Service Commission, is disallowed.

02. Adjournment Motion given notice by Sri Bandaru Satyananda Rao Garu and others regarding the alienation of properties of Dalit Christians, is disallowed.

03. Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the non withdrawal of cases against the students participated in separate Telangana agitation and non payment of compensation to the families of the persons who committed suicide, is disallowed.

04. Adjournment Motion given notice by Sri G.Kishna Reddy garu regarding the delay in the construction works of irrigation projects and payment of funds to the contractors and lack of proper supervision over works is disallowed.

05. Adjournment Motion given notice by Sri Julakanti Ranga Reddy garu regarding the agreement entered by the Government with the World Bank for a loan of Rs. 3750 Crores and collection of user charges on civil amenities, Municipal Projects and Roads is disallowed.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

## నీటి పారుదల శాఖలో ఇ.పి.సి. విధానం

ప్రశ్న నెం. 181 (1634)

Sarvasri Thummala Nageswara Rao(KHammam), B.Masthan Rao(Kavali), A.Revanth Reddy(Kodangal), D.Narendra Kumar(Ponnur) and Payyavula Keshav (Uravakonda) - Will the Minister for Major and Medium Irrigation be pleased to State:

a) the regulations imposed by Government to adopt the EPC system in Irrigation Department;
b) the Projects in which the EPC system is being implemented in construction;

c) whether the Government is aware that the works of the projects taken up under EPC are not being carried out as per the regulations; and
d) if so, the action being taken by the Government in this regard?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) Govt. took a decision to execute irrigation projects on EPC Turnkey System to derive early benefits of the projects and projects are being executed under EPC from 2003 onwards. In addition to the provisions contained in G.O.Ms.No. 94, I & CAD Dept. dt. 1-7-2003 detailed guidelines specific to EPC were issued vide Memo. No. 5217/Reforms/2006, I & CAD Dept. dt. 23.2.2006.
b) List of Projects Appended in Annexure. (అనుబంధం)
c) The Project works are being carried out as per the agreements which are as per the guidelines issued from time to time.
d) Does not arise.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి(కొనసాగింపు)

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు(పాలకుర్తి): (మైక్ లేకుండా) సార్, ఎ.పి.పి.ఎస్.సి.లో చాలా అవినీతి జరుగుతోంది. మీరు దయచేసి ఆ విషయంలో ప్రభుత్వం చేత స్టేట్‌మెంట్ ఇప్పించండి.

(ప్రతిపక్షపార్టీలైన తెలుగుదేశం, మిత్రపక్షాలు, బి.జె.పి. మరియు ప్రజారాజ్యం పార్టీలకు చెందిన సభ్యులు సర్వశ్రీ మోత్కుపల్లి నర్సింహులు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, దేవినేని ఉమామహేశ్వరరావు, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, ఎల్.రమణ, తుమ్మల నాగేశ్వరరావు, కె.దయాకర్ రెడ్డి, పి.రాములు, ఎ.రేవంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, సి. విజయరమణా రావు, శ్రీమతి ఎ. ఉమామాధవరెడ్డి, శ్రీమతి సుమన్ రాథోడ్, శ్రీమతి ఎ.అన్నపూర్ణ, శ్రీమతి డి.అనసూయ, శ్రీ జూలకంటి రంగారెడ్డి, శ్రీ గుండ మల్లేష్, కుమారి బి.చంద్రావతి శ్రీ బండారు సత్యానందరావు తదితరులు వారి స్థానాల్లో నిల్చొని ఎ.పి.పి.ఎస్.సి.పై చర్చకు పట్టుబట్టారు.)

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

( గౌరవ సభ్యులు, శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు "ప్రపంచ బ్యాంకు రుణ ఒప్పంద పత్రాలను శాసన సభలో పెట్టాలని, మునిసిపల్, పట్టణ ప్రజలపై వేయుచున్న పన్నుభారాలను ఉపసంహరించుకోవాలంటు" బ్యానర్‌ను గౌరవ సభాపతిగారి దృష్టికి చూపించారు)

MR.SPEAKER: All of you, please come in some other form. Please resume your seats. This is not correct.

ఐదు డిఫరెంట్ అడ్జార్న్‌మెంట్ మోషన్స్ వస్తే, వచ్చిన ఐదు అడ్జార్న్‌మెంట్ మోషన్స్‌పై మనం సభలో చర్చించలేము కాబట్టి మీరు వేరే విధంగా రండి. చర్చించుటకు వీలుగా వుంటుంది. I am going to close

the Question Hour at 10.30 A.M. Today. We are going on to Demands or Short Discussion. Please resume your seats.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

Please resume your seats. One of your Members is on his legs to ask Question. He seems very enthusiastic to ask his question. ఐదు సమస్యలపైన ఐదు పార్టీలకు చెందిన సభ్యులు అడ్జార్న్‌మెంట్ మోషన్స్ ఇస్తే, ఎట్లా చర్చిస్తామండి? మీరే చెప్పండి. We cannot do like this.

(అంతరాయం)

Please resume your seats. Five different parties, five different issues, All five issues are important. Please resume your seats. Please go to your seats. You need some more time to come in the front row Uma Maheswara Rao garu. Please resume your seats. (Repeatedly) I request you to please resume your seats. This is not correct.

మూడు చాలా ఇంపార్టెంట్ డిమాండ్స్ మూవ్ అయి వున్నాయి. ఇంతవరకు టేక్ అప్ చేయలేదు. We have not taken up the discussion yet. My request is at 10.30 a.m., we will close the question hour and go on to Demands or the short discussion. One of the two, we will take it up at 10.30 a.m. sharp. Please resume your seats. Please co-operate with me.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

Come in some different form, we will talk to them. There cannot be statements on five different issues from five different parties. Please resume your seats. In some other form you come to me, we will work out some thing. Please resume your seats.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

మీరు నా మాట వినడం లేదు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి): సార్, మాకు మీరంటే గౌరవం. మాట వింటాం. తేనేటివిరామంలో మేము వచ్చి తమరిని చాంబర్స్‌లో కలుస్తాం. అప్పుడు ఎ.పి.పి.ఎస్.సి.పై చర్చకు అనుమతించండి. చాలా అన్యాయం జరుగుతోంది. చదువుకున్నటువంటి నిరుద్యోగులకు అక్కడ న్యాయం జరగడం లేదు.

(తెలుగుదేశం సభ్యులు వారి స్థానాల్లో కూర్చున్నారు)

MR.SPEAKER: Thank you very much. Please resume your seats. Some other form లో మీరు రండి. We will try to adjust the same in the agenda.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు: టీ బ్రేక్‌లో వచ్చి కలుస్తాం సార్.

MR.SPEAKER: Yes, please come and meet me in tea-break. తుమ్మల నాగేశ్వరరావు గారు మీ ప్రశ్న అడగండి.

ఉ.9.10

# నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

ప్రశ్న నెం.181(1634)(కొనసాగింపు)

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుఃఅధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాలా నిరాశ జనకంగా ఉంది. ఈ రాష్ట్ర ప్రజల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దేటటువంటి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల యొక్క విధానం గురించి గతంలో కూడా అనేక సందర్భాలలో చెప్పాం. ఇపిసి విధానం కేవలం టెక్నికల్‌గా మెకానికల్ వర్క్స్ ఉన్నటువంటి traditional works కాకుండా ఏదైతే electrical works కాని, pumps కాని, procurements గాని ఉంటే ఇపిసి ద్వారా తీసుకొని తద్వారా ఈ రాష్ట్ర రైతాంగానికి సత్వరంగా నీళ్లు ఇచ్చే దానికి అనాటి ప్రభుత్వం ఇపిసి విధానాన్ని ప్రవేశపెట్టింది. దాంట్లో మేము మొట్టమొదటిదిగా దేవాదుల ప్రాజెక్టును ఇపిసి విధానం క్రింద పిలిచాం. మంత్రి గారు చెప్పారు ఇపిసి విధానం యొక్క definition అధ్యక్షా, A new system that is EPC Turnkey System is being followed for fixing the agencies for the completion of the prioritised projects in the time bound manner, to avoid both time and cost overruns happening in the conventional tender system. The system is being implemented for expeditious completion of the projects and to create fixed benefits to the farmers, simultaneously by taking up investigation, design, construction and completion of head works and canal system to the projects. మేము ఆశించాం, గత అయిదు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి ప్రాజెక్టులు మొట్టమొదటిదిగా రూ.46 వేల కోట్లుతో 26 ప్రాజెక్టులు పూర్తి చేసి 2009వ సంవత్సరం కల్లా నీళ్లు ఇస్తామని చెప్పారు. ఆ రోజులలోనే మేము ఇపిసి విధానం traditional works పిలవడం సాధ్యం కాదు, మంచిది కాదు, కెనాల్ క్రింది భాగంలో ఉండేటటువంటి భూగర్భంలో ఉండేటటువంటి రాక్స్ ఉండవచ్చు, ఇంకా ఏమైనా ఉండవచ్చు, దాని వల్ల ప్రభుత్వానికి నష్టం వస్తుంది. ప్రభుత్వం మీద escalation మీద భారం పడుతుంది. Only mechanical works కే ఇపిసి క్రింద పెళ్లండి. లేకపోతే ఇది రాబోయే రోజులలో రాష్ట్ర ప్రభుత్వానికి భారం అవుతోంది. ఈ ప్రాజెక్టులను సరైన సమయంలో పూర్తి చేయకపోతే కాంట్రాక్టర్లకు escalation పేరు మీద కోటానుకోట్ల రూపాయలు చెల్లించవల్సి వస్తోంది. కాబట్టి మీరు దయచేసి పున:పరిశీలించమని అనాటి ప్రభుత్వానికి కూడా చెప్పాం, అప్పుడు కూడా ఇదే మంత్రి గారు ఉన్నారు. అనేక ప్రాజెక్టులను ఈ పద్ధతిలో పిలవటం మూలన ఈ రోజు ప్రభుత్వం నిర్ణయించినటువంటి main condition ఏదైతే time escalation లేదని చెప్పారో దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందా? ఆ యొక్క ఇపిసి విధానానికి కట్టుబడి ఈ ఆరు సంవత్సరాలలో ఏదైనా ఒక ప్రాజెక్టును పూర్తి చేయగలిగిందా? పూర్తి చేస్తే దానిని కూడా చెప్పమని మంత్రివర్యులను కోరుతున్నాము. ఇదే మంత్రి గారు బి ప్రశ్నకు, సి ప్రశ్నకు, డి ప్రశ్నకు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదనేటటువంటి సమాధానం చాలా లోపభూయిష్టంగా, అసత్యాన్ని పలికారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఇపిసి వ్యవస్థ క్రింద చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు మొత్తం 78 అని మంత్రి గారు సమాధానంలో చెప్పారు. ప్రణాళిక బద్ధంగా, ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తే తప్పకుండా ఈ ప్రాజెక్టులు అవసరం. తెలుగు దేశం పార్టీ, తెలుగు దేశం ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టులకు రూపకల్పన కోసం ప్రయత్నం చేసింది. కాని, ఈ విధానం వల్ల నష్టం జరుగుతుందని అనేక సందర్భాలలో చెప్పినప్పటికి కూడా ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టి ఇపిసి విధానాన్ని లోపభూయిష్టంగా తీసుకొని వచ్చింది. దాని వల్ల జరిగినటువంటి అరిష్టానికి, ఈ అనార్థానికి మూల కారణం అయినటువంటి ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః రేవంత్ రెడ్డి గారు మాట్లాడండి.

డా. నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూలు)ః అధ్యక్షా, మంత్రి గారి నుంచి సమాధానం రావాలి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః అధ్యక్షా, ఇది కరెక్టు కాదు.

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. They are also signatories. ఇప్పుడు నేను అన్నింటికీ రూల్స్ ప్రకారం వెళితే చాలా మందికి అవకాశం రాదు. ఇక్కడ పేర్లు ఉన్న వారందరిని పిలవాలి. కాబట్టి దయచేసి కూర్చొండి. Please resume your seats.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిఃఅధ్యక్షా, మంత్రి గారు సమాధానం ఇచ్చేటప్పుడు ప్రశ్నలను పూర్తి స్థాయిలో చూశారో లేదో అనే చిన్న అనుమానం కలుగుతోంది. ఇపిసి క్రింద చేపట్టిన ప్రాజెక్టు పనులను నిబంధనల ప్రకారం నిర్వహించడం లేదనే విషయం ప్రభుత్వానికి తెలుసా అని అడగడం జరిగింది. అయితే మంత్రి గారు సమాధానం ఏమి చెప్పారంటే ఒప్పందాల ప్రకారం ప్రాజెక్టు పనులను నిర్వహించడమవుతున్నది, ఈ పనులు ఎప్పటికప్పుడు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జరుగుతున్నాయని అన్నారు. నేను ఈ సందర్భంగా ఒకటే మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. 2004వ సంవత్సరంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 8 ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం రూ.5,776 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. కాని, ఈ రోజు ఆ ప్రాజెక్టుల విలువ దాదాపుగా రూ. 17,500 కోట్లకు పెరిగింది. ఇపిసి విధానంలో సరైన సమయంలో ఏ ధర అయితే నిర్ణయించారో ఆ ధర లోపల ప్రాజెక్టులు పూర్తి అవుతాయని చెప్పడం జరిగింది. అదేవిధంగా అయిదేళ్లలోపల పూర్తి కావల్సినటువంటి 18 ప్రాజెక్టులను 2004వ సంవత్సరంలో ప్రారంభించినప్పుడు రూ.20,266 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. కాని, ఈ రోజు ఆ ప్రాజెక్టుల విలువ దాదాపుగా రూ. 37,000 కోట్లకు పైగా పెరిగింది. ఇపిసి విధానంలో ధరలు ఎంతైనా పెంచుకోవచ్చు. ధరలు పెంచుకోవచ్చు అనేది ఎక్కడైనా ఇపిసి విధానంలో ఉందా అనేది చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను. అగ్రిమెంట్ టైమ్‌లోగా వివిధ కారణాల వల్ల పూర్తి చేయలేకపోయిన ఇపిసి నిబంధనాల ప్రకారం ఇన్వెస్టుగేషన్ కూడా పూర్తి చేయని ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయి, వాటి వివరాలు చెప్పండి. అదేవిధంగా నీటి పారుదల శాఖకు కాంట్రాక్టర్స్ సబ్‌మిట్ చేసిన కూడా EPC మరియు డిజైన్స్ కూడా అప్రూవల్ కాని ఫైల్స్ ఎన్ని పెండింగులో ఉన్నాయి? రాష్ట్రం మొత్తం దాదాపుగా 78 ప్రాజెక్టులను ఇపిసి విధానంలో ఇచ్చామని చెప్పారు. అయితే ఇచ్చిన ప్రాజెక్టులు అన్నియూ కూడా డిజైన్స్ అనుమతించడానికి సెంట్రల్ డిజైనింగ్ ఆఫీస్ ఒకటే ఉంది. అంటే 78 ప్రాజెక్టులకు అప్రూవల్ ఇవ్వవల్సిన ఆఫీస్ రాష్ట్రంలో ఒకటే ఉంది, అధికారులు లేకపోవడం వలన ఈ రోజు ఈ రాష్ట్రంలో ఇన్ని ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వడం ఆలస్యం అవుతున్నదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? దీనికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? అదేవిధంగా జలయజ్ఞం ఈ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు, రాష్ట్ర ప్రభుత్వంలో దాదాపుగా 30 మంది చీఫ్ ఇంజనీర్‌లు ఉండాలి, అయితే ఈ రోజు 6, 7 మంది మాత్రమే చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారులు ఉన్నారు. మిగతా వారందరిని కూడా క్రింది స్థాయి అధికారులను ఇన్‌ఛార్జీగానో, అడిషినల్‌ఛార్జీగానో ఈ రోజు చీఫ్ ఇంజనీర్‌లుగా నియమించారు. దాని వల్ల ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయి, మంత్రి గారు ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తారో చెప్పాలని నేను మీ ద్వారా అడుగుతున్నాను. అదేవిధంగా ప్రభుత్వం ఇపిసి విధానం క్రింద documents తయారు చేసినప్పుడు పూర్తి స్థాయిలో investigation చేసి బేసిక్ ప్యారా మీటర్స్ సరిగా నిర్ణయించకపోవడం వలన కాంట్రాక్టర్స్ అగ్రిమెంట్ స్థాయిలో ఈ కాంట్రాక్టర్స్ కొన్ని పనులు మాకు సంబంధం లేదు. ఈ పనులు మేము చేయమని తొలగిస్తే, దాని వల్ల .................

మిస్టర్ స్పీకర్: మస్తాన్ రావు గారు మాట్లాడండి.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:అధ్యక్షా, ఒక నిమిషం.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు ఇంత lengthyగా అయితే ఎట్లా రేవంత్ రెడ్డి గారు? Let him answer.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:అధ్యక్షా, దాని వల్ల ప్రభుత్వం మీద చాలా ప్రాజెక్టులలో అదనపు భారం పడింది. కాబట్టి ప్రభుత్వం ఏ రకంగా సమర్థించుకుంటుందని నేను అడుగుతున్నాను. అదేవిధంగా ఇపిసి విధానంలో Electro Mechanical Equipment కు escalation cost ఇవ్వకూడదని నిబంధనలు చాలా స్పష్టంగా చెబుతున్నాయి. కాని, బీమా-2 ప్రాజెక్టుకు సంబంధించి మంత్రి గారి దగ్గరికి ఆ కాంట్రాక్ట్ సంస్థ additional escalation cost ఇవ్వమని వస్తే ఆ ఫైల్‌ను forward చేయడం వల్ల ఈ రోజు ముప్పయి మూడున్నర కోట్ల రూపాయలు ప్రభుత్వం మీద అదనంగా భారం పడే అవకాశం వచ్చింది. బీమా-2 ప్రాజెక్ట్‌లో Electro Mechanical Equipment కు ఏ విధంగా కూడా escalation cost ఇవ్వవల్సిన అవసరం లేదని సిఈఓ గారు చాలా స్పష్టంగా వ్రాయడం జరిగింది. కాని, ఈ ప్రభుత్వం ముప్పయి మూడున్నర కోట్ల రూపాయలు escalation cost ఇవ్వమని చెప్పి ఆర్థిక శాఖకు రెకమెండ్ చేసిన లెటర్లను మంత్రి గారి representation ల ద్వారానే జరిగింది. ఏ విధంగా ప్రభుత్వం ఇలాంటి పనులను చేస్తోంది? ఈ విధానం వల్ల ఇపిసి కు తూట్లు పొడిచినట్లు కాదా? ఈ రోజు జలయజ్ఞం ప్రాజెక్టులో నీళ్లే కాదు, నిధులు కూడా కనబడకుండా పోయినాయి. కాబట్టి మంత్రి గారు దయచేసి పరిశీలించాలని నేను మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ బి. మస్తాన్ రావు:అధ్యక్షా, మా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జలయజ్ఞం క్రింద ఈ రోజు వరకు ఎన్ని పనులు, ఎంత మొత్తానికి ఏ ఏ పద్ధతిలో టెండర్లు పిలువడం జరిగింది? 2. అందులో ఏ ఏ పనులు ఎంత మొత్తానికి పూర్తి చేశారు? 3. అసలు ప్రారంభించిన పనులు ఎన్ని, ఎంత మొత్తానికి? అడ్వాన్స్ పే చేసి ప్రారంభించని పనుల విషయంలో మీరు చేపట్టిన చర్యలు ఏమిటి? తర్వాత సోమశీల ప్రాజెక్టు క్రింద కావలి కెనాల్ ఆధునీకరణ కోసం టెండర్స్ ఎప్పుడు పిలిచారు? ఎప్పటి లోపల పూర్తి చేయాలి? ఎందుకు పూర్తి కాలేదు? ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఎమిటి?

ఉ.9.20

అంతేకాకుండా ల్యాండ్ ఎక్విజిషను కారణంగా ఫారెస్టు క్లియరెన్సు కాని కారణంగా నెల్లూరు జిల్లాలో జలయజ్ఞం కింద ఇంత వరకూ ప్రారంభం కాని పనులు ఎన్ని, పనుల విషయంలో మీరు తీసుకున్న చర్యలు ఏమిటి, వివరించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, జలయజ్ఞం ప్రారంభం అయినాక ప్రారంభించిన ప్రాజెక్టులకు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న ఇపిసి విధానం ద్వారానే చేయాలన్న నిర్ణయం జరిగింది. ఇదే సభలో 2006లో 2

ప్రశ్నలకు, 2007లో 2 ప్రశ్నలకు, 2008లో మరో 2 ప్రశ్నలకు ఈ విధానం మీద చట్ట సభ ద్వారా సమాధానం ఆ నాటి సభ్యులకు చెప్పడం జరిగింది.

ఇదే కాకుండా 47 ప్రాజెక్టుల వద్ద బహిరంగ చర్చలు మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసినపుడు ఈ ఇపిసి విధానం మీద సూచనలు, సలహాలు, సవరణలు వచ్చిన నేపథ్యంలో ఈ విధానాన్ని మెరుగుపరచే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి కృషి చేస్తోంది. దీనికి సోదాహరణపూర్వకంగా కొన్ని వివరాలు ఇస్తాను. కాని గౌరవ సభ్యులు తుమ్మల నాగేశ్వర రావు గారు ఈ విధానం నిరాశాజనకంగా వుందన్నారు. అది ట్రెడిషనల్ వర్క్స్‌కు వద్దని చెబుతున్నారు. మెకానికల్ వర్క్స్‌కి మాత్రమే గాని, ఇరిగేషన్ ప్రాజెక్టులకు వద్దంటున్నారు. ఇక్కడ ఒక మాట అధ్యక్షా. ఇది ఈ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మొదలు పెట్టిన విధానం కాదు. దేశంలో కర్ణాటక రాష్ట్రంలో ఇపిసి విధానం మీద పనులు జరుగుతున్న మాట గుర్తు చేస్తున్నాను. మహరాష్ట్రలో గత 6-7 సంవత్స రాల నుంచి నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో పనులు చేస్తోంది. గుజరాత్‌లో ఇదే విధానం మీద సుజలాం సుఫలాం రూ.6 వేల కోట్లతో ఫేజ్డ్ మేనర్‌తో మొదలు పెట్టారు. మధ్య ప్రదేశ్‌లో ఈ ఇపిసి విధానం ఉంది. ఛత్తీస్ ఘడ్‌లో ఇపిసి విధానం మీద 3 బరాజ్‌లు కన్‌స్ట్రక్షన్ చేపట్టడం జరిగింది. అందులో ఒకటి పూర్తయింది. ఉత్తర ప్రదేశ్‌లో కెనాల్స్ మరియు పంపుల విషయంలో ఈ విధానం కింద పని చేస్తున్నారు. ఇది కొత్తగా చేసింది కాదు. ఇవే కాకుండా దేశవ్యాప్తంగా రిఫైనరీలు, పవర్ ప్లాంట్స్, ఆటమిక్ పవర్ ప్రాజెక్ట్స్, సర్దార్ సరోవర్ డ్యాం కెనాల్స్, సర్దార్ సరోవర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, టోరంట్ పవర్ ప్రాజెక్ట్స్, వింధ్యాచల్ థర్మల్ పవర్ స్టేషన్, మహరాష్ట్ర పవర్ స్టేషన్, నేషనల్ హైవేస్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్, ఏర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వేస్, యుపి పవర్ కార్పొరేషన్, మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్ – ఇలా ఇవన్నీ ఈ ఇపిసి విధానంలోనే టెండర్స్ పిలిచి, పనులు పూర్తి చేస్తున్నాయని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ విధానంలోనే దేశంలోని 14 పెద్ద సంస్థలు పని చేస్తున్నాయి. అందులో 5 రాష్ట్రాలలో ఇప్పటికే తీసుకున్న ప్రాజెక్టుల మీద పని చేస్తున్నాయి. కుందాకులంలో రూ.13,171 కోట్ల ప్రాజెక్ట్స్, వడినార్‌లో రూ.9,563 కోట్ల ప్రాజెక్ట్స్, టాటాస్టీల్ రూ.7,800 కోట్లు, ఎల్ అండ్ టి రూ.1,190 కోట్లు, స్టెర్‌లైట్ ఇండస్ట్రీస్ రూ.4 వేల కోట్ల ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రామ్, టోరెంట్ పవర్ జనరేషన్ సిస్టం రూ.3,096 కోట్లతో ఈ ఇపిసి విధానంలో పని చేస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలే కాకుండా ప్రైవేటు కార్పొరేట్స్ కూడా ఈ విధానంలో పనులు చేస్తున్నాయని సభ దృష్టికి తెస్తున్నాను. అయితే, ఇదేదో ఈ రాష్ట్ర ప్రభుత్వం 2004లో రాగానే మొదలు పెట్టినట్లు అనుకోవడం పొరబాటు. 2003లోనే గత ప్రభుత్వ కాలంలో ఈ విధానాన్ని ఎంపిక చేసుకుని, పులిచింతల, దేవాదుల, పుష్కరం, తాడిపూడి లకు టెండర్లు పిల వడం జరిగింది. అంటే ఇవి మెకానికలనే కాదు. పులిచింతల డ్యాం నిర్మాణం కూడా జరుగుతోంది. టెక్నికల్ వర్క్స్‌కి కూడా వీటిని మనమే, దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికతను దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకున్న విధానం.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు(నగరి) : అవి సరే, రాష్ట్రం గురించి చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇలా మాట్లాడితే నేను గట్టిగా మాట్లాడవలసి వస్తుంది. అసలు ప్రశ్న ఏమిటి అధ్యక్షా. మెకానికల్ వర్క్స్ మాత్రమే చేయాలన్నారు. మీ సూచనలు, సలహాలు ఫరవాలేదు. పరిగణిస్తాము. కాని ఇది మీరు మొదలు పెట్టిన సంగతి గుర్తు చేస్తున్నాను. దానికి అపార్థాలు తీస్తే ఎట్లా? దానికి అనుగు ణంగానే ఈ వ్యవస్థను మెరుగుపరచే విధంగా ఈ ఇపిసి సిస్టంను తీసుకున్నాము.

2006లో 2 ప్రశ్నలు, 2007లో 2 ప్రశ్నలు, 2008లో 2 ప్రశ్నలు, మళ్లీ ఈ రోజు అదే సమస్య వస్తోంది. You have to come to my rescue. If they want any clarification or any answer, I would like to invite all the questioners to come to my place, I will supply all the information. There is nothing to hide. చట్ట సభలో సమయం తక్కువ ఉంటుంది కాబట్టి, చెప్పిందే చెప్పడం, అడిగిందే అడగటం ఏ మేరకు న్యాయం?

ఈ ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ ఏ పరిధిలో ఇస్తారని అడిగేరు. దీనిలో బేసిక్ ప్రైస్ ఏదైతే వుందో, ఒప్పందం ప్రకారం నిర్ణయించుకున్న ప్రకారం ఆ వాల్యూలో తేడా వుండదు. కాని extension of time is given only in the exigencies when the land acquisition is not there, when the clearance has not come in time. ఇటువంటి పరిస్థితులలో మాత్రమే ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ ఇచ్చాము. ఒకవేళ నిర్మాణ సంస్థ లదే బాధ్యత అయితే లిక్విడేటెడ్ డ్యామేజెస్ కూడా as per the agreement we are collecting. We have all the details each project-wise. Nobody need to have any apprehension at all.

రేవంత్ రెడ్డి గారు అగ్రిమెంట్ పీరియడ్, ఇన్వెస్టిగేషన్, ఇన్‌కంప్లీట్ ఉన్న ప్రాజెక్టులు హెచ్‌పీస్ అగ్రిమెంటు పీరియడ్‌లో రానటువంటి వాటి గురించి అడిగేరు.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు : ఫ్లోర్‌లీడర్సు ముందు ఫైల్ పెట్టమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రశ్నలు అడుగుతారు, సమాధానాలు వినకుండా అడ్డు పుల్లలు వేస్తే నేనేమీ అష్టావధానిని కాను.

ఈ స్పెసిఫిక్ ప్రశ్నలకు సమాధానం చెబుతాను. ఇన్వెస్టిగేషన్ ఇన్‌కంప్లీట్ ఉన్నవి, హెచ్‌పీస్ కూడా రానటువంటివి నా దృష్టికి రాలేదు. కాని రానటువంటి విషయాన్ని సబ్జెక్టు టు కరెక్షన్ చెబుతాను. కాని పూర్తి వివరాలు గౌరవ సభ్యులకు తెలియజేస్తాను. అలాగే, సిడివో ఒక్కరే ఉన్నారు. 78 ప్రాజెక్టులకు డిజైన్ చేయాల్సిన అవసరం, మేన్ పవర్ లేదన్నారు, అవును. మన డిజైన్ సంస్థ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పేరెన్నిక గన్న సంస్థ.

ఉ.9.30

దీంట్లో 2004వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు 7వేల డిజైన్స్ అప్రూవ్ కాబడ్డాయి. ఇందులో ఇ.ఇ. ఎస్.ఇ. సి.ఇ. లెవల్స్‌లో, ఆయా పరిధిలో ఉండే డిజైన్స్, ఈ మేరకు సి.ఇ., సి.డి.ఓ వద్దకు రావు. సి.ఇ. సి.డి.ఓ వద్ద మాత్రం ఏడువేల ముఖ్యమైన డిజైన్స్ అనుమతించే విషయాన్ని తెలియజేస్తాను. 'జలయజ్ఞం'లో 30 మంది సి.ఇ.లు ఉండాలి, అందు ఆరేడు మందే ఉన్నారని చెపుతున్నారు. ఇది వాస్తవం కాదు. అందరూ సి.ఇ.లు ఉన్నారు. కాకపోతే, ఒకటి రెండు వేకెన్సీలు ఉంటే ఆ విషయాన్ని కూడా తెలియజేస్తాను. బేసిక్ పేరామీటర్స్ మార్చారని చెప్పారు. బేసిక్ పేరామీటర్స్ మార్పు చేయబడలేదు. ఇది స్పష్టంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇ.పి.సి.లో ఎలక్ట్రో మెకానికల్, బీమ II లో ఎస్‌కలేషన్, నేనేదో వ్రాశానుట! దీని విషయంలో రూ.33 కోట్ల నిమిత్తం ఫైనాన్స్ శాఖకు పంపించానని చెపుతున్నారు. మంత్రుల వద్దకు, ముఖ్యమంత్రి వద్దకు,ప్రజా ప్రతినిధులు కానీ వేరే ఎవరు కానీ, రోజూ వచ్చే ధరఖాస్తులను పరిశీలనకు పంపిస్తాము. అది కూడా

నాకు గుర్తు లేదు. Whether I  have sent it or not, it is not in my knowledge. Whether that representation has come to me or not, it is not in my knowledge.  Even if it has come, it is sent for examination.  అంతమాత్రం చేత ఒప్పందాలకు విరుద్ధంగా పేమెంట్స్ చేయడం గానీ, సిఫర్సులు చేయడం కానీ ఈ ప్రభుత్వం ఎన్నడూ చేయలేదని స్పష్టంగా చెపుతున్నాను.  మస్తాన్‌రావు గారు ఎన్ని పనులు పూర్తి చేశారు, అడ్వాన్స్‌లు ఎంత ఇచ్చారు,  అందులో ప్రారంభం కాని పనులు ఎన్ని ఉన్నాయి, సోమశిల-కావలి కెనాల్ టెండర్స్ పిలిచామని అన్నారు. ఈ డీటేల్స్ అన్నీ నేను వ్రాత పూర్వకంగా ఇస్తాను. ల్యాండ్ అక్విజేషన్ వల్ల ప్రారంభం కాని పనులెన్ని అని అడిగారు. ఈ వివరాలన్నీ రాష్ట్ర వ్యాప్తంగా జలయజ్ఞంలో భాగంగా వచ్చిన ప్రశ్నకు సమాధానంగా తప్పనిసరిగా అందజేస్తాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, మంత్రి గారు ఇ.పి.సి. సిస్టంలో దేశంలో ఉన్న అన్ని ప్రాజెక్టుల పేర్లు చెప్పారు.  అవన్నీ టెక్నికల్‌గా, మెకానికల్‌గా పవర్ ప్రాజెక్టులు ఉన్నాయి. మాకు అభ్యంతరం లేదు. ఇక్కడ ఇ.పి.సి. విధానం, భారతదేశం మొత్తం మీద అమలౌతున్న ఇ.పి.సి. విధానం ఒకటనుకొంటే, మంత్రి గారు, ప్రభుత్వం ఒప్పుకొంటే,  అవి ఇవి ఒకే కండీషన్‌లో జరుగుతున్నాయి, అదే పద్ధతిలో మేము కుడా ఇక్కడ చేస్తున్నామని అంటే  ఏదైనా ఒక కమిటి వేసి ప్రభుత్వం ప్రూవ్ చేయగల్గుతుందా? ప్రభుత్వానికి ఆ నమ్మకం ఉందా?  ఒకసారి తెలుసుకోవాలని చెపుతున్నాను. 2007-08వ సంవత్సరంలో మంత్రి గారు సమాధానం చెపుతూ, ప్రాజెక్టులకు సంబంధించిన డేట్స్‌ని చెప్పారు.  2006లో పూర్తి చేసేవి, 2008లో పూర్తి చేసేవి, 2009లో మేము ఇ.పి.సి. విధానంతో పూర్తి చేస్తామని మంత్రి గారు స్వయంగా ఇచ్చిన సమాధానానికి కట్టుబడలేదు. 2010 సంవత్సరం కూడా వచ్చేసింది. కాబట్టి, 2015వ సంవత్సరానికి కూడా పూర్తి అయ్యే పరిస్థితి లేదు. ఇ.పి.సి. విధానం వల్ల వచ్చిన లాభాలేమిటని మేము అడిగితే,  అడిగిన దాన్నే అడుగుతున్నామని మమ్మల్ని అంటున్నారు.  మంత్రి గారు చెప్పిన దానికి కట్టుబడకుండా, రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో ఏ ఒక్క ప్రాజెక్టుని పూర్తి చేయకుండా ఒక్క ఎకరానికి కుడా నీళ్లు ఇవ్వని పరిస్థితిని మళ్లీ ఈ సభలో గుర్తు చేస్తే, దాన్ని అపరాధంగా, తప్పుగా మేమేదో చాధస్తంగా అడుగుతున్నట్లు మంత్రి గారు సమాధానం చెప్పడం శోచనీయమని తెలియజేస్తున్నాను. సాంకేతిక కమిటి ఒకటి పేరొందిన సంస్థతో కలిసి డీటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసిన తరువాత ఇంటర్నల్              బెంచ్‌మార్క్‌ని నిర్ణయిస్తాము. గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఏదైనా ఒక సంస్థతో ఇంటర్నల్ బెంచ్‌మార్క్‌ని ఏ విధానంతో నిర్ణయించింది.  ఒక్క ప్రాజెక్టు పేరైనా చెప్పమనండి. మేము పిలిచిన ప్రాజెక్టులకు ఏ సంస్థతో చేయించాం, ఇంటర్నల్ బెంచ్ మార్క్ నిర్ణయించడానికి మాకు 18 నెలల సమయం, ఒక వ్యాప్కో సంస్థతో నిర్ణయించి, దాని ప్రకారంగా మేము ఇ.పి.సి. నిర్ణయించాము.  గత ఐదు సంవత్సరాలుగా, ఏ ఒక్క సంస్థతో గానీ, ఏ ఒక్క ప్రాజెక్టుకి గానీ, సమయాన్నైనా ఇచ్చి, 22 రోజులల్లో ఐదు వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు టెండర్స్‌ని పిలిచిన మెమో లు ఆర్డర్స్ ఉన్నాయి. 22 రోజులలోగా ఏదైనా ఐదు వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు, ఏ ఒక్క సంస్థైనా డీటేల్డ్ ఇన్‌వెస్టిగేషనో, ఎస్టిమేషన్స్ తయారు చేయగల్గుతుందా? మీరు ఆలోచించండి.  గత ఐదు సంవత్సరాల్లో అన్నీ 20 రోజుల్లోనే, టెండర్స్ కాల్‌ఫర్ చేసి, టెండర్లు బిడ్స్‌ని  ఫైనలైజ్ చేశారు. 22 రోజుల్లోనే దాదాపు ఏడువేల కోట్ల విలువ కల ప్రాజెక్టులను పిలవగల్గుతుందా?  రెండవది,  దీన్ని ఆధారంగా షార్ట్ లిస్ట్ చేసి, ఫైనాన్షియల్ బిడ్స్ మేము పిలిచాము.  దాన్ని ఏమ్మైనా వీరు ఇ.పి.సి.లో ఫాలో అయ్యారా? మూడవది,  ఎస్కలేషన్ క్లాజ్ లేదు, మేము పిలిచినప్పుడు, మెటీరియల్ లో లేదు, వర్క్స్‌లో లేదు.  దేంట్లో కూడా ఎస్కలేషన్ క్లాజ్ మేం పెట్టలేదు. ఎస్కలేషన్ మళ్లీ మీరు ఎందుకు ప్రొవైడ్ చేశారు. టైమ్ ఎక్స్‌టెన్షన్ లేదు.  మీరు టైమ్ ఎక్స్‌టెన్షన్ ఎందుకు ఇచ్చారు.  దానికి కారణాలేమని అడిగితే, మంత్రి గారు కోపగించుకోవడం, లేక ఇంకో రకంగా సమాధానం చెప్పడం సరికాదు. ఈ

ప్రాజెక్టులకు మీరిచ్చిన డేట్స్ ఫాలో కాకాపోవడానికి కారణమేమిటి? ఇ.పి.సి. విధానం మార్చడానికి కారణమేమిటి? ఒకవేళ మారిస్తే, భారతదేశం మొత్తం మీద జరిగిన ప్రాజెక్టులకు ఇదే ఇ.పి.సి. విధానం పెట్టారని అంటున్నారు. దానికి దీనికి తేడా ఉందని మేము చెప్పదలచుకొన్నాము. దానిని నిర్ధారించే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చూస్తుంటే బాధవేస్తోంది. ఇ.పి.సి. ప్రాజెక్టు క్రింద పనులు నిబంధనల ప్రకారం నిర్వహించడం లేదనే విషయం ప్రభుత్వానికి తెలుసా? అంటే ఒప్పందాల ప్రకారమే నిర్వహించడం జరుగుతోందని అన్నారు. అధ్యక్షా, 2004 జూన్ 3వ తేదీన పొన్నాల లక్ష్మయ్య గారు ఈ సభలో చేసిన స్టేట్‌మెంట్ వివరాలు చెపుతాను. రెండు సంవత్సరాల కాలంలో ఎనిమిది ప్రాజెక్టులు, ఐదు సంవత్సరాల కాలంలో 18 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఈ సభలో చెప్పారు. ఈ రోజు మనం 2010వ సంవత్సరంలో ఉన్నాము. ఈ 26 ప్రాజెక్టుల్లో ఎన్ని మీరు పూర్తి చేశారు? ఉన్న ఎస్టిమేట్స్ కంటే ఎంత పెరిగిందనే విషయాలు చెప్పాలని కోరుతున్నాను. మంత్రిగారు మరో మాట చెపుతున్నారు. వ్యాల్యూస్ పెరగలేదు, అన్నీ నిబంధనల ప్రకారంగానే జరుగుతున్నాయని, ఈ సభలో నేను రెండు, మూడు సంవత్సరాలు సమాధానం చెప్పాను మళ్లీ ఎందుకు అడుగుతున్నారని మంత్రి గారు అన్నారు. మంత్రి గారూ మీరుచెప్పిన సమాధానమే ఇది. మా పులిచింతల ప్రాజెక్టు తీసుకొంటే, 2004వ సంవత్సరంలో టెండర్లు పిలిచారు, దానికి 36 నెలల కాలం పెట్టారు. 2007వ సంవత్సరంలో పూర్తి చేయాలి. కానీ 2008వ సంవత్సరం కూడా అయిపోయింది. ఆ రోజు268 కోట్ల రూపాయలు ప్రాజెక్టు వర్క్స్ కోసం అనుకొంటే, ఈ రోజు అది రూ.390 కోట్లకు పెరిగింది. దీని కోసం 4.8.2009న రూ.390 కోట్లకు రివైజ్డ్ సాంక్షన్ ఇచ్చారు. ప్రాజెక్టులు అనుకొన్న ప్రకారం జరుగుతుందని ఈ సభలో మీరు చెపుతున్నారు. మీరు సభని ఎందుకు తప్పుద్రోవ పట్టిస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. ఈనాడు ముఖ్యమంత్రి, ఆనాడు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న రోశయ్య గారు ఈ సభలో బడ్జెట్ ప్రసంగం చేస్తూ, ఇరిగేషన్ వ్యవస్థ ఏ విధంగా ఉందో చెప్పారు. గోదావరి నుండి 160 టి.ఎమ్.సి.ల నీటిని మళ్లించి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు12.2 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించడానికి ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుకి 17875 కోట్ల రూపాయల అంచనా వ్యయం ఔతుందని ఈ సభలో చెప్పారు. టెండర్లు పిలిచినప్పుడు దాదాపు రూ.38,500 కోట్లకు పెరిగింది. ఇదేమి మాయాజాలమో మాకు అర్థం కావడం లేదు. ఈ విధంగా పెంచడం ఇ.పి.సి. మాయాజాలం కాక మరేమిటని అడుగుతున్నాను.

MR.SPEAKER : Please conclude. Please keep it in mind.

శ్రీ దూళిపాళ్ల నరేంద్రకుమార్ : అధ్యక్షా, 2006-07వ సంవత్సరానికి సంబంధించిన CAG Report ఇది. దీంట్లో చాలా స్పష్టంగా చెప్పారు. మూడు ప్రాజెక్టులేవైతే ఉన్నాయో, వివరణాత్మకంగా డి.పి.ఆర్. రిపోర్టు కోసం 2002-05 మధ్య రూ.7కోట్ల76లక్షలు ఖర్చు చేసి, ఒక ఏజన్సీకి, డీటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కోసం మనం ఇచ్చాము. దేవాదుల, శ్రీపాదసాగర్, దుమ్ముగూడెం, వీటిని ఒక డీటేల్డ్ రిపోర్ట్ కోసం కన్సల్‌టెన్సీకి ఇచ్చామో, వారు తయారుచేసిన అంచనాల ప్రకారం కాకుండా, వేరే ఐ.బి.ఎమ్.ల అంచనాల ప్రకారం టెండర్స్ పిలిచారని స్పష్టంగా 'కాగ్' రిపోర్టులో చెప్పారు.

MR. SPEAKER : C&AG Report is scrutinized by Public Accounts Committee and then it comes back to this House.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ : మంత్రి గారు ఈ సభకి ఒక వివరణ ఇవ్వాల్సి ఉంది. ఆ రోజు స్వర్గీయ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఈ సభలో చెప్పారు. 'రెగ్యులర్ కాంట్రాక్ట్ సిస్టమ్‌లో వంద రూపాయల పనులకు ఆరు రెట్లు అధికంగా పే చేస్తారు. ఎస్టిమేట్స్ ఒకే రకంగా ఉంటాయి, అగ్రిమెంట్స్ వేరే రకంగా ఉంటాయి. అగ్రిమెంట్ వంద రూపాయలకు ఎంటరైతే రివైజ్డ్ ఎస్టిమేట్స్....

MR. SPEAKER : Narendra garu, please conclude, this is Question Hour.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ :ఈ సభలో ఆనాటి ముఖ్యమంత్రి గారు చెప్పన స్టేట్‌మెంట్. రూ. 400కోట్లు, 600 కోట్లు ఏవిధంగా పెరిగిపోయాయో మనందరికి తెలుసు. ఇ.పి.సి. సిస్టమ్ అనేది ఒక కొత్త విధానం. దీంట్లో ఎస్కలేషన్స్ క్లాజెస్ ఉండవు. Within the time frame లో ఖచ్చితంగా ఆ ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత ఆ కాంట్రాక్టర్లది, కాబట్టి ప్రభుత్వంపై భారం ఉండదు' అని చెప్పారు. ఈనాడు వేల కోట్లాది రూపాయలు ఎట్లా పెరిగాయో మంత్రి గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

ఉ.9.40

SRI DANAM NAGENDER(MINISTER FOR HEALTH): Sir, Point of Order. I want to draw your attention. Sir, you are kind enough. You are giving number of opportunities to the Opposition Members keeping in view the importance of the issues. Earlier…

MR. SPEAKER: I have been giving to all Members.

SRI DANAM NAGENDER: Fortunately or unfortunately, the rules are very clear. No discussion shall be permitted during the time of questions under Rule 38 in respect of the question or answer given in the question. Unfortunately ప్రతి రోజూ, ప్రతి ఇష్యూలో, ప్రతి క్వశ్చన్‌నీ వాళ్లంతా డిబేట్ కింద కన్వర్ట్ చేస్తున్నారు. Other Members are losing their opportunities. New Members are there and their questions are also there. Their constituency people are awaiting.

MR. SPEAKER: Thank you. I request the Hon'ble Members to ask question direct.

శ్రీ పయ్యావుల కేశవ్ : థాంక్యూ సార్. మంత్రి గారు మాట్లాడుతూ బేసిక్ గా, స్ట్రైట్‌గా ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి , అంచనాలలో పెరుగుదల లేకుండా వుండటానికి ఇపిసి విధానాన్ని ఎంచుకున్నామని చెప్పారు. ఇదే శాసన సభలో వారు చెప్పినటువంటి స్టేట్‌మెంట్ సార్. ఇందులో వారు డెఫినెషన్ చెప్పిన తర్వాత వారు చెప్పింది ఏమిటంటే, Rates are frozen. The time is frozen. This is the basic and fundamental principle we have adopted which is the best practice in the world. These are the words of the then Irrigation Minister. ప్రస్తుతం కూడా వారే వున్నారు సార్. సో ఇపిసి విధానం ద్వారా చేపట్టిన ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయబడినవా, ఈచ్ ప్రాజెక్ట్ వైజ్ వివరాలను టేబుల్ చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఏ ప్రాజెక్టుకు ఇపిసి విధానంలో ఎప్పుడు డెడ్ లైన్ పెట్టారు? ఇప్పుడు అవి ఏ స్టేజ్‌లో వున్నాయి? ప్రభుత్వం పైన అదనపు ఆర్థిక భారం పడకుండా నిరోధించేందుకే చేశామని చెప్పారు. ఇంతవరకూ ప్రాజెక్టుల అంచనాల మొత్తం ఎంత? పెరిగిన మొత్తం ఎంత ? వాటిని టేబుల్ చేయమని మంత్రి గారిని అడుగుతున్నామండీ.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు తుమ్మల నాగేశ్వర రావు గారు, మిత్రులు మరికొన్ని అనుబంధ ప్రశ్నలు వేశారు. నేను వారు అడగడాన్ని ఏదో ఎగతాళి చేసినట్లుగా, లేదూ అడగడానికి కోపం వచ్చినట్లుగా అన్నారు. అదేం లేదు. నేను ఒకటే చెప్పాను. గతంలో దీని మీద చర్చ వచ్చింది. నాకు మీరు సమయం యిస్తే , నేను అన్నిటికీ సమాధానం చెబుతానని చెప్పాను తప్ప వేరే అభిప్రాయం లేదని మొదటగా తెలియజేస్తున్నాను.

ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైం ఎప్పుడిస్తున్నారు, ఎందుకిస్తున్నారు, దీని వల్ల మీరు ఫిక్స్‌డ్ టైం లో చేస్తున్నారు కదా అనే మాట వచ్చిన దానికి, ముఖ్యంగా అనుమతులు, భూ సేకరణ అనే రెండు అంశాల ద్వారా వచ్చిన ప్రాబ్లెమ్స్‌తో కొన్ని ఎక్స్‌టెన్షన్స్ యివ్వాల్సిన పరిస్థితులు వచ్చాయి తప్ప వేరే వుద్దేశ్యం కాదు. రెండవది ఐబిఎమ్ ఏ రకంగా పూర్తి చేస్తున్నారు అంటే, ఇందులో ఈ విధానం మీద చాలా స్పష్టంగా వుంది. దీని మీద కమిటీలు వేశాము. ఫస్ట్ జీవో 2003 సంవత్సరంలో , ఈ ఇపిసి విధానం,టెండర్ను ప్రక్రియకు కావలసిన అన్ని విధానాల మీద యివ్వడం జరిగింది. ఆ తర్వాత జీవో ఎమ్మెస్ నెం . 121,తేది.15.10.2004 వీటికి హైపవర్ కమిటీ, కమిటీ ఆఫ్ సెక్రటరీలను నియమించే పద్ధతిలో ఇపిసి విధానాన్ని చేపట్టాం. అదే విధంగా గవర్నమెంటు మెమో 51681 జీవోడీ /2004 , ఇది అక్టోబర్, 8, 2004 on review of qualifications' criteria in EPC system అండర్ ఇపిసి సిస్టమ్‌కి యిచ్చాము. అదే విధంగా జీవోఎమ్మెస్ నెం . 46 , ఇది 16 వతేదీ మార్చి, 2006 కాన్సిస్టిట్యూషన్ ఆఫ్ కమిటీ ఫర్ దీనిని ఇపిసి విధానంలో ఒకటి వేశాము. అదే విధంగా 2006 లో మే 8 వ తేదీన మెమో నెంబర్ 12907 రిఫార్మ్స్ / 2006 అని యిచ్చాము. This is constitution of committee for fixing IBM value. అదే విధంగా 23-2-2006 లో guidelines were issued for EPC. లాస్ట్‌కి 2007 లో జీవోఎమ్మెస్ నెం. 204,13-9-2007, constitution of State level standing committee and advisory committee ఏర్పాటు చేసి ఈ విధానాన్ని మెరుగుపరచడానికి చేసిన ప్రక్రియలు 2004 సంవత్సరం నుంచి 2006 వరకూ చేస్తూ, ఫ్యూడల్ సిస్టమ్స్‌ను కూడా సవరణ తీసుకు వచ్చే విధంగా చేశాం . ఇవన్నీ యిందులో వున్నాయి. మీకు కావాలంటే మళ్లీ ఒకసారి కూర్చుని చెబుతాను. మీకు పంపిస్తాను.

అదే విధంగా మీరు అడిగిన ప్రశ్నలో ఎస్కలేషన్ లేదు గదా,మీరు ఎస్కలేషన్ యిస్తున్నార ని మాట్లాడారు. గతంలో అంటే 2004 సంవత్సరంకంటే ముందు వచ్చిన ప్రాజెక్టులలో డిస్ప్యూట్ అడ్జ్యుడికేషన్ బోర్డు ఏదైనా డిస్ప్యూట్ కాంట్రాక్టింగ్ ఏజెన్సీస్‌కి , ప్రభుత్వానికి మధ్య వచ్చినప్పుడు ఈ డిఎబి ఏర్పాటు చేయాలనే నిబంధన ఒప్పందాలలో వుండటం వల్ల, ఆ డిఎబిల వల్ల 5 అంశాలకు ఎస్కలేషన్ యిచ్చే పరిస్థితులు వున్నాయి. అందులో ముఖ్యంగా పులిచింతల,దేవాదులకు రెండు ప్రాజెక్టులకూ డిఎబి అంతకు ముందు యిచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్యాకేజీన్నింటిలో కూడా ఈ డిఎబి వివాదం లేకుండా, వివాదాలకు అవకాశం యివ్వకుండా, price escalation confine to fuel, steel and cement. ఈ మూడు అంశాలకు మాత్రమే యిచ్చే విధంగా , గతంలో ఇపిసి విధానంలో వున్న ప్రాజెక్టులన్నిటికీ కూడా పెరిగిన లేక తగ్గిన ధరలకు అనుగుణంగా 5 శాతానికి లోబడి, ఆ పైన పెరిగిన దానికి అవకాశం కల్పించే విధంగా ఒప్పందాలూ ,లేదా టెండర్ ప్రక్రియా వుంటాయి. ఇది కొత్తగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ కాదు. గతంలో డిఎబి వుంటే అది 5 అంశాలకు వర్తించే విధంగా వచ్చింది. దాని వల్ల పులిచింతల ప్రాజెక్టు విషయంలో న్యాయపరమైన

చిక్కులు రావడం కూడా ఆలస్యం కావడానికి కారణమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పుడు అటువంటిది లేకుండా చేశాం .

మరి నరేంద్ర కుమార్ గారు పులిచింతల ప్రాజెక్టు విషయంలో అదేదో రూ. 268 కోట్ల పెంచామనే మాటన్నారు. ఇది బేసిక్ వాల్యూలో పెంచలేదనే విషయాన్ని చాలా స్పష్టంగా తెలియజేస్తూ, ఇందులో ఒరిజినల్ అగ్రిమెంట్ వాల్యూ రూ. 268.87 కోట్లు, ఏదైనా డిఎబి యిచ్చిన సూచనల మేరకు లేదా పరిష్కార మార్గాల మేరకు డబ్బు ఎక్కువగా పే చేయవలసి వస్తే , ఒప్పందాలకు డిఎబి సూచనల మేరకు, రిపోర్టు మేరకే యివ్వడం జరుగుతుంది తప్ప ప్రాజెక్టు కాస్ట్‌లో ఇంక్రేజ్ చేయడం జరగలేదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. మరొక విషయం యిక్కడ ఒక డబుల్ లైన్ బ్రిడ్జి , స్టిల్లింగ్ బేసిన్ 50 మీటర్సు నుంచి 67 మీటర్లకు అవసరమున్న దృష్ట్యా అదనపు వర్కు, దీనికి యివ్వడం మూలంగా దాదాపు రూ. 46 కోట్లు అదనంగా యివ్వడం జరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అంతే తప్ప బేసిక్ వాల్యూ రూ. 268.87 కోట్లలో మార్పు చేయడం జరగలేదు, పెంచడం జరగలేదు. దీనికి ఎస్కలేషన్ కావాలంటే,ఎస్కలేషన్ లేదంటే డిఎబి వల్ల వచ్చిన రిపోర్టుకు అదనంగా యిచ్చే పరిస్థితులే తప్ప , బేసిక్ వాల్యూలో ఫిక్స్‌డ్ ప్రైస్‌లో తేడా లేదని తెలియజేస్తున్నాను.

అదే విధంగా మిత్రులు Keshav said that rates are frozen and time is frozen. They still stand. Not only this Government but this system will stand by that. అదే విధంగా ఇపిసిలో కంప్లీట్ చేసినవి మిగతా విషయాలూ అడిగారు. మేం వ్రాత పూర్వకంగా తప్పకుండా వారికి పంపించడం జరుగుతుంది. Right now I do not have information. I will certainly submit.

SRI PAYYAVULA KESHAV: Before this Session you submit.

డా. నాగం జనార్దన రెడ్డి : అధ్యక్షా, నేను మంత్రి గారికి ఇపిసి విధానంలో కొన్ని వయలేషన్సు వున్నాయి సార్. వాటిని గురించి స్పష్టంగా అడుగుతున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్ (గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అండీ.

డా. నాగం జనార్దన రెడ్డి : అధ్యక్షా, క్వశ్చనవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డరు వుంటుందా? వారు మంత్రాసార్?

SRI VATTI VASANTH KUMAR: Mr. Speaker, Sir, I want to draw you attention to Practices and Procedures of Parliament by Kaul & Shakdhar with respect to questions. A question must not raise matters of policy too large to be dealt with within the limits of an answer to a question. Matters of policy, which can, more appropriately, be discussed during the discussion on the budget or raised by means of a resolution or motion cannot form subject-matter of questions. I am bringing to your notice that if at all they have something to question about the policy of EPC they are at liberty to discuss it during the course of the budget speech. This cannot be discussed at length in the form of a question.

MR. SPEAKER: Thank you.

ఉ.9.50

డా.నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, నేను మంత్రిగారిని స్పష్టంగా కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వాటికి సమాధానం కూడా స్పష్టంగా చెప్పాలని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈపీసీ విధానంలో సబ్ కాంట్రాక్టర్లకు ఎలిజిబిలిటీ ఫిక్స్ చేశారు. దాని ప్రకారం అగ్రిమెంట్‌లో కండిషన్స్ పెట్టారు. కానీ ఆ అగ్రిమెంట్ కండిషన్స్ అన్నింటినీ వయలేట్ చేసి ఇన్‌ఎలిజిబిలిటీ సబ్ కాంట్రాక్టర్లకు, సబ్ సబ్ కాంట్రాక్టర్లకు, పీస్ రేట్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించిన విషయ వాస్తవమా? వాస్తవమైతే దానిమీద ఏమి చర్యలు తీసుకున్నారు? ఏది ఏమైనా ఈపీసీలో స్కోప్ ఆఫ్ వర్క్ ఉంటుంది. అందుకు కొన్ని బేసిక్ పారామీటర్లు ఫిక్స్ చేయడం జరిగింది. ఆ బేసిక్ పారామీటర్లను ఉల్లంఘించి చెల్లింపులు చేయడంవలన మొత్తం ప్రభుత్వానికి, ప్రభుత్వ ఖజానాకు చిల్లులు పడే విధంగా ఉంటున్నాయి. ఈ విధంగా ప్రభుత్వానికి నష్టం జరుగుతున్నదనే విషయం మీ దృష్టికి వచ్చిందా?

MR.SPEAKER: Please conclude.

DR.NAGAM JANARDHAN REDDY: Sir, I am only putting questions. నేను వేరే అడగడంలేదు, మాట్లాడడం లేదు. I am putting questions.

MR.SPEAKER: As the Minister has said Demands are already moved. Second demand is irrigation. దానిలో మీరు ఎలాబరేట్‌గా తీసుకోండి.

డా.నాగం జనార్ధనరెడ్డిః అవి రావు సార్.

మిస్టర్ స్పీకర్ః ఎందుకు రావు? మీరు తీసుకోవడంలేదు. You have ot another 13 days to go. We can take up Demands.

Dr. NAGAM JANARDHAN REDDY: It is part of question only.

MR. SPEAKER: You cannot go on like this.

డా.నాగం జనార్ధనరెడ్డి : అది మా చేతుల్లో లేదు. నేను అడుగుతున్న ప్రశ్న ప్రస్తుత ప్రశ్నలో భాగమే సార్. ఈపీసీలో అడిషనాలిటీగా స్కోప్ ఆఫ్ వర్క్‌లన్నీ అందుకు తయారుచేసిన అంచనాలలోనే అనగా మిసిలేనియస్ వర్క్‌లన్నీ ఆయా కాంట్రాక్టర్లు తప్పకుండా పూర్తి చేయాల్సిందే. అటువంటిది అడిషనాలిటీ పేరు మీద వందల కోట్ల రూపాయలు మీరు అధికంగా చెల్లిస్తున్నారు. అందుకు ఈపీసీ విధానంలో ఏమైనా ప్రొవిజన్ ఉందా?

మిస్టర్ స్పీకర్ః రేవంత్‌రెడ్డిగారూ,....

డా.నాగం జనార్ధనరెడ్డిః సార్, ఒక్క నిమిషం ఇవ్వండి. నాకు ఒక్క నిమిషం కూడా ఇవ్వలేదు. మూడు ప్రశ్నలు అడగవలసినవి ఉన్నాయి. ఒక్క నిమిషంలో పూర్తి చేస్తాను.

MR.SPEAKER: I am seeing the time.

డా.నాగం జనార్ధనరెడ్డిః సార్, ఒక్క నిమిషంలో పూర్తి చేస్తాను. రికవరీ ఆఫ్ మెటీరియల్ కాస్ట్‌లో కాలువల తవ్వకంలో రాయి వస్తుందని కాంట్రాక్టర్లు వందల కోట్ల రూపాయలు క్లెయిమ్ చేయడంతో ప్రభుత్వం నష్టపోయిన విషయం వాస్తవమా, కాదా? నేను చెప్పబోయే విషయాన్ని సభ్యులందరూ వినాలి. క్లాసిఫికేషన్ ఆఫ్ సాయిల్స్‌లో కాలువలు తవ్వుతున్నప్పుడు గట్టి రాయి ఉందని, దానిని తవ్వడానికి క్యూబిక్ మీటరుకు 17 రూపాయల నుంచి 20 రూపాయలవరకు నిర్ణయించి, మొత్తం 135 కోట్ల రూపాయలు చెల్లించారు. దీనివలన ప్రభుత్వానికి నష్టం జరుగుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఐబిఎంకు ఇపుడు రేట్లు ఫిక్స్ చేశారు. గతంలో లైన్ ఎస్టిమేట్స్‌లో డిపిఆర్ లేకుండా ఇవ్వడంవలన వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం నష్టపోయింది. ఇటీవలనే మోడల్ రూల్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఇపుడే మంత్రిగారు చెప్పారు. మోడల్ రూల్స్‌ను సవరిస్తూ 2009 జూన్‌లో జీఓ జారీ చేశారు. అంతకు ముందువరకు చేసినవన్నీ కూడా తప్పు అవునో, కాదో చెప్పాల్సిన అవసరముంది. నేను అడిగిన ప్రశ్నలకు స్పష్టంగా చెప్పాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.SPEAKER: Two questions only. Revanth Reddy garu, which you have already asked.

శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డిః అధ్యక్షా, మేం అడిగే ప్రశ్నలకు మంత్రిగారు పూర్తి స్థాయిలో సమాధానం ఇవ్వలేకపోతున్నారు. మేం అడిగే ప్రశ్నలకు వారికి అర్థం కావడంలేదో, మేం వారికి అర్థం అయ్యేటట్లు అడగలేకపోతున్నామో నాకు అర్థం కావడం లేదు. నేను ఒకటే అడుగుతున్నాను. ఏ పనికైనా ప్రభుత్వం కాంట్రాక్టర్లతో ఒప్పందం కుదుర్చుకొన్న తరువాత పది శాతం మొత్తాన్ని మొబిలైజేషన్ అడ్వాన్సుగా చెల్లిస్తుంది. 2005లో ప్రారంభించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గానీ, నెట్టెంపాడు ప్రాజెక్టు గానీ మహబూబ్‌నగర్ జిల్లాలోని మిగతా ప్రాజెక్టులన్నీ 2007వ సంవత్సరంలో దాదాపు పూర్తి చేయాలి. మొబిలైజ్ అడ్వాన్స్ తీసుకున్నా కానీ ఈరోజువరకు కూడా ఇన్వెస్టిగేషన్స్ అండ్ డిజైన్స్‌ను ఆయా ప్రాజెక్టులకు సంబంధిత కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయలేదు. అంటే ప్రాజెక్టును పూర్తి చేయవలసిన సమయాన్ని మూడు సార్లు పొడిగించినా కూడా ఇంతవరకు ఇన్వెస్టిగేషన్ కూడా పూర్తి చేయలేదంటే ప్రభుత్వం ఎంత అసమర్థతతో వ్యవహరిస్తున్నదో, అందుకు ప్రభుత్వం ఎందుకు అనుమతిస్తుందో చెప్పాల్సిన అవసరముంది. రెండోది, సీఈలు లేరని నేను అనడం లేదు. మొత్తం 30 మంది సీఈ స్థాయి ఇంజనీర్లు ఉండవలసి ఉండగా కేవలం ఆరేడు మంది సీఈలు మాత్రమే ఉన్నారు. 22 మంది........

MR.SPEAKER: You have already asked it. He will clarify it. I will ask him to clarify that.

శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డిః అధ్యక్షా, 22, 23 మంది డీఈలకు అడిషనల్ సీఈలుగా ఛార్జ్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ః అవును, ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నారు అంటున్నారు, అంతే కదా.

శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డిః అధ్యక్షా, ఎందుకు ఆ విధంగా చేశారు? మంత్రిగారు మాట్లాడుతూ ఈపీసీలో ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ ఎక్విప్‌మెంట్ కాస్ట్ గురించి తెలియదన్నారు.

(అంతరాయం)

సీఈ గారు ఇరిగేషన్ సెక్రటరీగారికి రాసిన లెటర్ చదివి వినిపిస్తాను. EPC Agency representation No.1166/OVR/155 dt.31.8.2009 addressed to the Hon'ble Minister. అందులో సీఈగారు ఏమి రాశారంటే regarding payment of price variation on electro-mechanical equipment. There is no provision for payment for escalation for cement, steel and electro-mechanical equipment. కానీ ప్రభుత్వం ఏమి రికమెండ్ చేసిందంటే, agency for payment of escalation for electro-mechanical equipment appears to be reasonable in view of the escalation in respect of similar projects being.................

MR.SPEAKER: That is enough Revanth Reddy garu. Satyananda Rao garu.

శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డిః(మైక్ లేకుండా) రూ.33.5 కోట్ల రూపాయలు ఇవ్వాలని ప్రయత్నం చేసింది. మంత్రిగారు ఆ లెటర్ తెప్పించుకొని చూస్తే ఎంత నష్టం వస్తుందో తెలుస్తుంది.

శ్రీ బండారు సత్యానందరావు(కొత్తపేట)ః అధ్యక్షా, ఈపీసీ విధానంలో చేపట్టిన ప్రాజెక్టుల విలువ ఎంత? ప్రాజెక్టులకు ఎస్టిమేషన్స్ ఇచ్చిన తరువాత ఎస్కలేషన్ కావడంవలన వేరియేషన్ వచ్చిన మొత్తాన్ని ప్రాజెక్ట్ వారీగా చెప్పాలని కోరుతున్నాను. రెండోది, మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చిన తరువాత కాంట్రాక్టర్లు పని చేయలేదు. అటువంటివారిపైన ఏమి చర్యలు తీసుకున్నారు? అటువంటి కాంట్రాక్టర్లను మీరు బ్లాక్ లిస్ట్‌లో పెట్టారా? నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్ల నుండి రికవరీ ఏమైనా చేశారా? అటువంటి ప్రయత్నం ఏమైనా చేశారా? కాంట్రాక్టర్లు సకాలంలో పూర్తి చేయకపోతే ప్రభుత్వం తక్షణం స్పందించవలసిన బాధ్యత ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు అంచనాలు పెరిగాయని అందరికీ తెలిసిందే. దానిమీద సంబంధిత కాంట్రాక్టరుపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఈ విషయాలకు మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.సాంబశివరావు(కొత్తగూడెం)ః అధ్యక్షా, ఈపీసీ విధానం ప్రవేశపెట్టడంలో ప్రధాన ఉద్దేశం ప్రాథమిక అంచనాలకు మించి ఎస్కలేషన్ ఛార్జీలను అనుమతించడం. నిర్ణీత కాలంలో ఆయా ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలి. ప్రతి ప్రాజెక్ట్ కూడా నిర్ణయించిన సమయం కంటె మించడంతో బాటు ప్రాథమిక అంచనాలు కూడా మించుతున్నాయి. అందువలన 2004వ సంవత్సరంలో ప్రారంభించి రెండు సంవత్సరాలలో పూర్తి చేయవలసిన ప్రాజెక్టులు గానీ, 2004 లో ప్రారంభించి 2009లోపు పూర్తి చేయవలసిన ప్రాజెక్టులు కానీ వాటిలో ఏ ఒక్కటి కూడా ఇంతవరకు సకాలంలో పూర్తి కాలేదు. దీనికి సంబంధించి ప్రాథమిక అంచనాలకు, ఇపుడున్న ఎస్కలేషన్ ఛార్జీల ప్రకారం గత అంచనాల కంటె సవరించిన అంచనాలవలన ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరుగుతుంది. రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు 2004వ సంవత్సరం అంచనాల ప్రకారం 61 వేల కోట్ల రూపాయలు అవసరమైతే, ఈనాడు సుమారుగా అదనంగా 64 వేల కోట్ల రూపాయలు ఎస్కలేషన్ ఛార్జీలవలన పెరిగిన వాస్తవమేనా? ఆ విధంగా చూస్తే ఒక్కొక్క ప్రాజెక్టు అంచనాలలో తేడాలు చూస్తే, హంద్రీ-నీవా ప్రాజెక్టు అంచనాల కంటె అదనంగా 3880 కోట్ల రూపాయలు, ఎస్సారెస్పీ వరద కాల్వలకు 1168 కోట్ల రూపాయలు, వెలుగొండ ప్రాజెక్టుకు 3300 కోట్ల రూపాయలు అదనంగా పెంచడం జరిగింది. (మైక్ కట్)

మిస్టర్ స్పీకర్ః అవన్నీ డిమాండ్స్‌లో మాట్లాడండి.

శ్రీ కె.సాంబశివరావుః అధ్యక్షా, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు ప్రాథమిక అంచనాల ప్రకారం 17770 కోట్ల రూపాయల నుంచి 40000 కోట్ల రూపాయలకు, దుమ్ముగూడెం టెయిల్ పాండ్ ప్రాజెక్టు అంచనా వ్యయం 8930 కోట్ల రూపాయల నుండి 20000 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ విధంగా ప్రతి ప్రాజెక్టు వ్యయాన్ని అంచనాలకు మించి పెంచడం జరిగింది. వీటన్నింటి గురించి సవివరంగా స్టేట్మెంట్ ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.00

డా.డి.ఎల్.రవీంద్రా రెడ్డి(మైదుకూరు)ః అధ్యక్షా, ఇప్పటి ప్రధాన ప్రతిపక్షం గతంలో పాలక పక్షంగా ఉన్నప్పుడు ఇపిసి టర్న్‌కీ సిస్టంను అమలులోకి తెచ్చారన్న దానిలో వివాదం లేదు. అయితే మంత్రి గారి సమాధానంలో అప్పటి ప్రభుత్వం కాని, ఇప్పటి ప్రభుత్వం కాని ప్రాజెక్టుల ప్రయోజనాలు త్వరగా పొందడానికి ఇపిసి టర్న్‌కీ విధానంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్వహించాలనే నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పుడు మంత్రి గారిచ్చిన సమాధానంలో 2003 నుంచి ఇపిసి టర్న్‌కీ పద్ధతిలో చేపట్టిన 78 ప్రాజెక్టులలో ఎన్ని పూర్తయ్యాయి? ఎన్ని వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందింది? ఏ సిస్టంలో అయినా తప్పులుంటాయి. ఆ తప్పులను తెలుసుకొని పాలకపక్షాలు ఈ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఇపిసి విధానాన్ని పునః సమీక్షించుకొని ఏదైనా ఆల్టర్నేట్ విధానాన్ని చేపట్టే అవకాశముందా? నేను ఇపిసి సిస్టం గురించి ఇదే సభలో మూడు సార్లు ప్రశ్నలు వేశాను. మంత్రి గారు కూడా ఇప్పుడే చెప్పారు. తెలుగు గంగ ప్రాజెక్టు క్రింద నీరెప్పుడిస్తారని నేను మంత్రి గారిని అడిగినప్పుడు ఈ ఖరీఫ్‌కే ఇస్తామని మంత్రి గారు ప్రతిసారి చెప్పినా ఇప్పటివరకు తెలుగుగంగ ప్రాజెక్టుకు నీరు రాలేదు. అందుకనే పాలక,ప్రతిపక్షాలు ఒకరి మీద ఒకరు బ్లేమ్ చేసుకోకుండా ఫెయిల్ అయిన ఈ సిస్టం గురించి వాస్తవాలు గ్రహించాలని నా అభిప్రాయం. పాలకపక్షం ఈ విధానాన్నే కంటిన్యూ చేస్తారా లేకపోతే గత అనుభవాలను పరిగణనలోకి తీసుకొని వేరే విధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తారా?

గాలేరు నగరి ప్రాజెక్టు నిర్మాణం పనులను 2004లో గ్యామన్ ఇండియా కంపెనీకి ఇవ్వడం జరిగింది. ఇంతవరకు ఆ పనులు పూర్తి కాలేదు. ప్రత్యేకించి కమలాపురం నియోజకవర్గంలో 40 శాతం పనులు కూడా పూర్తి చేయకపోయినా వాళ్లకి ఎక్స్‌కవేషన్ కాదు సార్..... ఎక్స్‌ట్రా ఐటెమ్స్ క్రింద ఆరు కోట్ల రూపాయలిచ్చారు.దయచేసి దానికి సంబంధించిన సమాచారం మంత్రి గారు తెప్పించుకొని దానిని పునఃసమీక్షించాలని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి(అంబర్‌పేట)ః అధ్యక్షా, ఈ రోజున ఇపిసి విధానమే కాదు. ఎస్టిమేషన్, ఎగ్జిక్యూషన్, ఆడిటింగ్ ఈ మూడింటి మీద చట్టసభలకు అజమాయిషీ ఉంది. కాబట్టి నేను మంత్రి గారిని కోరేది ఈ 78 ప్రాజెక్టులకు సంబంధించి అగ్రిమెంటు చేసుకున్నప్పుడు ఎంత ఎస్టిమేషన్ వేశారు? ఇప్పటికి కాస్ట్ ఎంత ఎక్స్‌కలేట్ అయ్యింది? అనుకున్న షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యాయా లేదా? ఈ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో జరుగుతున్న పొరపాట్లకు కానీ, జాప్యానికి కానీ కారణాలేమిటి? ఈ బడ్జెట్‌లో రూ. 15 వేల కోట్లు కేటాయించారు. రూ 15 వేల కోట్లు బకాయిలకే సరిపోతాయి. మరి మిగతా వాటికి ఏవిధంగా ఖర్చు పెడతారు? ఈ వివరాలన్నీ సభ ముందుంచాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ)ః అధ్యక్షా, ఇప్పుడు జలయజ్ఞం కార్యక్రమం పై రూ. 50 వేల కోట్లు ఖర్చు పెట్టారు. 78 ప్రాజెక్టులను ఇపిసి పద్ధతిలో చేపట్టడం జరిగింది. ఒప్పందం చేసుకున్న కాలపరిమితి లోపలే పూర్తి చెయ్యాలన్న ఉద్దేశంతోనే ఇపిసి విధానాన్ని తీసుకొచ్చారు. కాని ఈ విధానాన్ని చూస్తే ఇచ్చుకోవటం, పుచ్చుకోవటం, ఖజానా ఖర్చు కావటం తప్ప వాస్తవంగా ఒక్క ప్రాజెక్టు కూడా కాలపరిమితిలో పూర్తి కాలేదు సార్.... 30,40 శాతం ప్రజా ధనం దుర్వినియోగమయ్యిందని అధికార పార్టీవాళ్లే గగ్గోలు పెడుతున్నారు. దీనిపై కాస్త ఎక్సర్‌సైజ్ చేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన అవసరమున్నది.

ఇపిసి విధానం వల్ల ఉపయోగం లేకుండా పోతున్నది. ఖజానాలో సగం డబ్బు దీనికే పోతున్నది. కాబట్టి అందరం కలిసి దీనిపై ఆలోచన చేసి సరియైన విధానంలో ప్రాజెక్టుల నిర్మాణం జరిగే విధంగా శ్రద్ధ తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

శ్రీ సోమారపు సత్యనారాయణ(రామగుండం)ః సార్, ప్రభుత్వంలో ప్రాజెక్ట్స్ డెవలప్ చేయడానికి సరిపడే సిస్టమ్స్ ఇంకా డెవలప్ కాలేదండీ. ఏదైనా ప్రాజెక్ట్ డెవలప్ చేయాలంటే ఎస్టాబ్లిష్ అయిన ప్రాక్టీస్ ఏమిటంటే ఇపిసి సిస్టంలో చేయటం. ఎక్కడెక్కడ ప్రాజెక్ట్స్ డెవలప్ చేయాలో అక్కడ ఇపిసి సిస్టం ద్వారా కాంపిటీటివ్ బిడ్డింగ్స్ మీద టెండర్స్ ఇవ్వాల్సిన అవసరమున్నది. గవర్నమెంటు అట్లాగే ఇచ్చింది కూడా. ఇపిసి సిస్టంలో ఒకసారి కాంట్రాక్టర్‌కు అవార్డ్ చేసిన తరువాత ఎస్కలేషన్ క్లాజ్ కూడా ఆ సిస్టంలో కంపల్సరీగా ఉంటుంది. ఎస్కలేషన్ ఇవ్వకుంటే అది లీగల్ ప్రాబ్లం అవుతుంది. కాని ఎవరైతే ఎస్కలేషన్‌కు రెకమెండ్ చేస్తారో ఆ ఆఫీసర్స్‌కు జుడీషియరీ డెసిషన్ ఉంటుంది. ఎక్కడ ఎస్కలేషన్ ఇవ్వాలి, ఎక్కడ ఇవ్వవద్దు, అది వాళ్ల ఫాల్టా, గవర్నమెంటు ఫాల్టా అన్నది మనం కొంచెం స్ట్రిక్ట్‌గా అబ్జర్వ్ చేసి తగిన నిర్ణయం తీసుకుంటే ఎటువంటి పొరపాటు జరగదండీ ...

ఇపిసి సిస్టంలో కొంచెం అన్యాయాలు జరుగుతున్నాయన్న అనుమానాలున్నాయి. కాని ప్రభుత్వపరంగా ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ వింగ్స్‌ను మనం ఏర్పాటు చేసుకోవలసిన అవసరమున్నది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి లోకల్ ఇంజనీర్లు చేసే స్థితిలో ఉండరు కాబట్టి ఇంజనీరింగ్ సెక్షన్స్‌లో గవర్నమెంటు ప్రాజెక్టు డెవలప్‌మెంటు వింగ్స్‌ను తయారుచేసుకుంటే ఫ్యూచర్‌లో ఎటువంటి పొరపాట్లు జరిగే ఆస్కారం లేదు. అందుకనే ఈ సారి ఎస్కలేషన్ క్లాజ్ క్రింద నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు జుడీషియల్‌గా గవర్నమెంటు తగిన నిర్ణయం తీసుకోవాలని నేను ఆశిస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగం జనార్ధన రెడ్డి గారు ఐదారు ప్రశ్నలడిగారు. ఇపిసిలో సబ్ కాంట్రాక్ట్ ఎలిజిబిలిటి గురించి అడిగారు. 50 శాతం మేరకు సబ్ కాంట్రాక్ట్‌కిచ్చుకునే అవకాశముందని వారికి తెలుసు. తరువాత స్కోప్ ఆఫ్ వర్క్, బేసిక్ పెరామీటర్స్‌లో వయొలేషన్ మీ దృష్టికి వచ్చిందా అని అడిగారు. బేసిక్ పెరామీటర్స్‌లో వయొలేషన్ అనేది ఈ సిస్టంలో ఉన్న ఒప్పందాల మేరకు ప్రభుత్వం ఎప్పుడూ ఒప్పుకోదన్న విషయాన్ని వారి దృష్టికి తీసుకొస్తున్నాను.

(వయొలేషన్స్ ఉన్నాయని డాక్టర్ నాగం జనార్ధన రెడ్డి ఈ సందర్భంగా అన్నారు)

స్పెసిఫిక్‌గా నా దృష్టికి తీసుకురండి దానిపై చర్య తీసుకుంటాము .... ఇది డిబేట్ కాదు ..... నన్ను సమాధానం చెప్పనివ్వండి ..... ప్లీజ్ ..... నేను కేటగేరికల్‌గా, బాధ్యతాయుతమైన జవాబు చెబుతున్నాను.

(మంత్రి గారు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారంటూ డాక్టర్ నాగం జనార్ధన రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.)

తరువాత అడిషనాలిటీ పేరు మీద ఇచ్చారన్నారు. అడిషనాలిటీకి, ఒరిజినల్ ఒప్పందానికీ సంబంధం లేదు. అవసరమైన చోట అత్యవసరంగా చేయాల్సివస్తే...... లేకపోతే ఆ ప్రాంతంలోనే ఈ పని అదనంగా కావలసివున్న చోట నిర్మాణ సంస్థలను దృష్టిలో పెట్టుకొని.... ఆ పని చేయగలుగుతారన్న అభిప్రాయం ఉంటే తప్ప అటువంటి వారికి ఇచ్చే అవకాశం లేదు. క్లాసిఫికేషన్స్ ఆఫ్ సాయిల్స్ గురించి అడిగారు. ఏదియేమైనా ఒప్పందంలో ఉన్న మొత్తాన్ని బట్టే ఇస్తారు కాని క్లాసిఫికేషన్స్ ఆఫ్ పేమెంట్ షెడ్యూల్స్ అనేవి షెడ్యూల్స్ టెండర్ ఒప్పందంలో ఏ రకంగా ఉంటే ఆ రకంగా చెల్లిస్తారన్న విషయం వారి దృష్టికి తీసుకొస్తున్నాను. కానీ క్లాసిఫికేషన్స్‌లో ఏదో పెరిగింది కాబట్టి కాస్ట్ పెరుగుతుందన్న విషయంలో అనుమానాలు అవసరం లేదు. అయితే ఐబిఎమ్ గురించి నేను ఇంతకుముందే చెప్పాను. ఐబిఎమ్ విషయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాము. ప్రభుత్వాలు మారితే యంత్రాంగం మారదు. వ్యవస్థ మారదు. ప్రభుత్వాల ఆశల మేరకు, నిర్దిష్ట లక్ష్యాల మేరకు నిరంతరం దీనిని కొనసాగించాల్సిన అవసరముంటుంది. ఈ విషయంలో నూటికి నూరుపాళ్లూ రైటని ఎవరూ చెప్పలేరు. కానిఅదే వ్యవస్థలో, అదే యంత్రాంగంతో మెరుగైన పనిని సాధించడానికి చేసే ప్రక్రియలో మేం ఈ విధానం మీద ఇంత పెద్ద కసరత్తు చేశాము. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలోని అన్ని రంగాలకు చెందిన వారిని ఇందులో భాగస్వాములుగా చేసి సలహాలు తీసుకొని, వాటిని క్రోడీకరించి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా మిత్రుడు, గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డి గారు మొబిలైజేషన్ అడ్వాన్సుల గురించి ప్రస్తావించారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ రెండు కేటగిరీల క్రింద ఇవ్వడం జరిగింది. ఐదు శాతం మొబిలైజేషన్, ఐదు శాతం మిషనరీ. చాలా మటుకు కొన్ని కంపెనీలు మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకోలేదు. మొబిలైజేషన్ అడ్వాన్స్ ఏదో ఉదారంగా, ఉచితంగా ఇచ్చినట్లుగా ఎవరూ అనుకోనవసరం లేదు. బ్యాంకు గ్యారంటీలతో, 8 శాతం పైచిలుకు వడ్డీ వసూలుతో పాటు నిర్దిష్ట ఒప్పందాల మేరకు రికవరీ చేపడుతున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. సిఇలు ఐదారు మంది మాత్రమే ఉన్నారు. వారంతా డిఇఇ స్థాయి వారేనన్నారు. ఇది వాస్తవం. గత కొన్ని సంవత్సరాలుగా ఇంజనీర్ల ప్రమోషన్ల విషయం అనేక కోర్టులలో, చివరికి సుప్రీం కోర్టులో కూడా వివాదాలున్న నేపథ్యంలో వాళ్లకు సాధారణంగా వచ్చే ప్రమోషన్లు కూడా ఇప్పటి వరకు ఇవ్వలేకపోతున్న సందర్భంలో ఇన్‌ఛార్జ్ అరేంజ్‌మెంట్స్ క్రిందనే ప్రమోషన్స్ ఇస్తున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని వాటిని రెగ్యులర్‌ప్రమోషన్స్ క్రిందనే పరిగణించాల్సిన అవసరమున్నది తప్ప మరొకటి కాదు.

ఉ.10.10

ఇది ప్రాక్టికల్‌గా రెగ్యులర్ ప్రమోషన్స్ క్రిందే పరిగణించవలసిన అవసరం వుంది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇన్‌ఛార్జ్‌లను కాగితం మీదే రెగ్యులర్ చేసే పరిస్థితి తప్ప మరొకటి కాదు. ఏదో సి.ఇ.గారు లెటర్

నెంబర్ 1166/31.8.09 రాశారని, అందులో ఎలక్ట్రోమెకానికల్‌కు ప్రొవిజను లేదని అన్నారు. సిఇ. గారు రాసింది ప్రభుత్వ అనేక స్థాయిల్లో పరిశీలన జరుగుతోంది. ఏదైనా నియమ నిబంధనల మేరకే చేసే అవకాశాలుంటాయి తప్ప ధారాదత్తం చేసే పని ఉండదనే మాట చెబుతున్నాను. సత్యానందరావుగారు మాట్లాడుతూ మొత్తం విలువెంత అని అడిగారు. I have all the information, I can give him in writing. అదే విధంగా mobilization advances గురించి అడిగారు. ఎవరైతే తప్పుడు సమాచారంతో వచ్చారో వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి చర్యలు తీసుకుంటాం . రికవరీ విషయం ఇప్పుడే చెప్పాను. నిర్మాణ సంస్థల వైఫల్యం వల్ల పనులు ఆలస్యమైతే, ఒప్పందంలో భాగంగా liquidated damages ను వసూలు చేయడం జరుగుతోంది. వీటి పూర్తి వివరాలను నేను ఇవ్వగలుగుతాను. సాంబశివరావుగారు, ఎస్కలేషన్ గురించి అడిగారు. ఎస్కలేషన్ ప్రొవిజను ఈ మూడింటికే వుంది, మిగతా లేబర్ గానీ, మెటీరియల్స్ గానీ లేదనే విషయాన్ని చెబుతున్నాను. డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డిగారు కొన్ని విషయాలు అడిగారు. ఇప్పటికి 12 ప్రాజెక్టులు పూర్తి చేయడమేగాకుండా 19 ప్రాజెక్టుల క్రింద పాక్షికంగా నీటిని విడుదల చేసిన దృష్టాంతాలున్నాయి. మొత్తం ఈ 31 ప్రాజెక్టుల క్రింద 17.64 లక్షల ఎకరాల ఆయకట్టును ఏర్పాటు చేసిన విషయాన్ని తెలియజేస్తున్నాను. తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద ఇప్పటి వరకు 3.63 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన మాట వాస్తవమే అయినా రవీందర్‌రెడ్డిగారి ప్రాంతంలో అనేక కారణాల వల్ల నీళ్లు ఇవ్వలేని పరిస్థితి వుంది. ఆ సమస్యలను పరిష్కరించే దిశలో ప్రభుత్వం కృషి చేస్తోంది. కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ – ఇపిసి క్రింద ఇచ్చిన పనుల విలువ, ప్రాజెక్టులను పూర్తి చేయడంలో జరుగుతున్న డిలే కు కారణాలు తదితర వాటి మీద ఒక నోట్‌ను ఇవ్వమని అడిగారు. తప్పకుండా ప్రభుత్వం నుంచి నోట్ ఇస్తాం . జూలకంటి రంగారెడ్డిగారు, సోమారం సత్యనారాయణగారు మాట్లాడుతూ మంచి సూచనలు చేశారు. ప్రాజెక్టు డెవలప్‌మెంటు వింగ్‌ను ఏర్పాటు చేయాలని సోమారం సత్యనారాయణగారు, కాలపరిమితి లోపల పనులు చేయించాలని రంగారెడ్డిగారు సూచించారు. మేము నిరంతరమూ ఈ ప్రక్రియను సంస్కరించే విధంగా చేస్తున్నాం . ఈ రాష్ట్రం జలయజ్ఞం ద్వారా త్వరితగతిన ఫలితాలు పొందాలనే సదుద్దేశ్యంతో నిర్ణయించిన లక్ష్యాలు ఇవి. మేము చేస్తున్న ఈ విధానం సమర్థించుకుంటున్నామని కాదు గానీ దేశం యావత్తు 82 శాతం సాధారంగా ప్రాజెక్టులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఒప్పందాల మేరకు కాలన్ని పొడిగించుకుంటూ పనులు పూర్తి చేయిస్తున్న నేపథ్యంలో we are trying our best and we are at it. We will be completing the projects Sir.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, సభలో ముఖ్యమంత్రిగారుంటే వారికి ఒక సజెషన్ ఇవ్వాలని అనుకున్నాను. గవర్నమెంటు, ముఖ్యమంత్రిగారు ఈ విషయం మీద దృష్టి సారించాలి. ఇపిసి కాన్సెప్ట్ చూస్తే – all over the world ఎక్కడ చూసినా మొత్తంగా rates are frozen, time is frozen. Time bound programme పెట్టుకుని, వాళ్లే రిస్క్ తీసుకుని ఆ పని సకాలంలో పూర్తి చేస్తేనే అది ఇపిసి. అలాగాకుండా టైమ్ ఎక్స్‌టెండ్ చేసుకుంటూ పోతే అది ఇపిసి కాదు. అప్పుడు దాన్ని మనం traditional or conventional method అని పిలవవచ్చు. ఈరోజు ఇక్కడ జరిగింది అదే. ప్రభుత్వం, మంత్రి, ప్రజలు అర్థం చేసుకోవలసిందేమంటే – ఇపిసి స్పిరిట్‌ను పూర్తిగా దెబ్బతీసే విధంగా మీరు టెండర్లు పిలిచారు. ఒక ఉదాహరణ చెబుతాను, దేవాదుల విషయం తీసుకోండి. నేను ఒక ఉదాహరణ చెప్పిన తర్వాత మీరు 78 ప్రాజెక్టులను ఎనలైజ్ చేయవచ్చు . తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్టు ఫేజు-1కు సంబంధించి రూ. 844 కోట్లకు టెండర్లు పిలిచాం . 18 నెలల్లో పూర్తి చేయమన్నాం . దాని కంటె ముందు

18 నెలల టైము తీసుకుని ఆప్కాస్‌కు ఇచ్చి ఎస్టిమేషన్స్ తయారుచేయమన్నాం . బెంచ్‌మార్క్ తయారు చేశాం, ఈ రెండు అప్పజెప్పిన తర్వాత ఈ ప్రభుత్వం వచ్చింది. ఆ ప్రాజెక్టుకు రెండు సార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు, మళ్లీ మూడవసారి ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. మీరు డబ్బులు పూర్తిగా ఇచ్చి 18 మాసాలలో పూర్తి చేసి వుంటే 6.50 లక్షల ఎకరాలకు ఫేజు–1లో నీళ్లు వచ్చేవి. దానికి మీరు పూర్తిగా డబ్బులు ఇవ్వలేదు. ఫేజు–2 తీసుకున్నారు, ఫేజు–3 తీసుకున్నారు. రూ. 6వేల కోట్లయ్యే ప్రాజెక్టుకు ఇప్పుడు రూ. 12వేల కోట్లయింది. అంటే ఆరోజు రూ. 850కోట్లు ఖర్చు పెట్టవలసివుంటే మీరు రూ. 3వేల కోట్లు ఖర్చు పెట్టారు. ప్రాజెక్టు కాస్ట్ రూ. 6వేల కోట్ల నుంచి రూ. 12వేల కోట్లయింది. ప్రాజెక్టుకు సంబంధించి రూ. 844 కోట్లయితే ఈరోజు మీరు దగ్గర దగ్గర రూ. 1100కోట్లు పే చేశారు. ఫలితాలు మాత్రం రాలేదు. ఇపిసి ను మీరు కరెక్టుగా ఇంప్లిమెంటు చేసి వుంటే.....

(ఈ దశలో ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడడానికి ప్రయత్నించారు. )

ముందు ఏమి చెప్పారంటే, రెండేళ్లలో 8 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, ఐదేళ్లలో 18 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, మొత్తం ఈ 26 ప్రాజెక్టులకు రూ. 46వేల కోట్లు అవుతుందని 2004 లో చెప్పారు. ఇప్పుడు రూ. 50వేల కోట్లు పెట్టారు. ఆ రూ. 50వేల కోట్లు పెట్టి 26 ప్రాజెక్టులను పూర్తి చేసి వుంటే ఒక 30, 40 లక్షల ఎకరాలను నీళ్లు వచ్చేవి, ఫలితాలు వచ్చేవి. Spirit of EPC dilute గాకుండా టైమ్ ఏదైతే వుందో ఆ టైమును ఇష్ట ప్రకారం చేశారు కాబట్టి ఇన్ని సమస్యలు వచ్చాయి. ఈరోజు ఒక లక్ష ఎనభై వేల కోట్ల రూపాయలు అవుతాయని మీరు అనుకుంటున్నారు. ఎంతవుతుందో దేవుడికే తెలియాలి. మొత్తం కంప్లీట్ చేయడానికి రూ.3లక్షల కోట్లు కావాలని అంటున్నారు. చిన్నచిన్న కాంట్రాక్టర్స్ ఎవరైతే వున్నారో వాళ్లు మొత్తం మెటీరియల్ అమ్మేస్తున్నారు . రూ.7వేల కోట్ల బకాయిలు మీరు వాళ్లకు పే చేయాలి. ఆ రూ. 7వేల కోట్లు ప్రభుత్వం నుంచి బకాయి ఉండడం వల్ల చిన్న కాంట్రాక్టర్లు ఇంటికి పోయే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే వాళ్లు అప్పులు తెచ్చి మిషన్లు కొన్నారు, కానీ ఆ మిషన్లకు పని లేదు. ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి. మొన్న గవర్నర్స్ అడ్రస్ మీద మాట్లాడినపుడు కూడా నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీరు కావాలనే ఎక్కువకు పిలిచారు. ఒక ఉదాహరణ చెబుతాను. చేవెళ్ల–ప్రాణహిత ప్రాజెక్టుకు సంబంధించి 28 ప్యాకేజీలకు మీరు అగ్రిమెంటు చేసుకున్నారు. రూ. 734కోట్లు ఖర్చు పెట్టారు, ఇప్పుడు ఏమంటున్నారు, దాన్ని స్టాప్ చేస్తామంటున్నారు. అన్ని ప్రాజెక్టులలో ఈమాదిరిగానే వుంది. ఈ ప్రభుత్వానికి దూరదృష్టి లేదు. మూడు సంవత్సరాలలో పూర్తి చేయవలసిన దానికి ఒక సంవత్సరం లోపల టెండర్లు పిలవండి. 30 ఏళ్లలో పూర్తి చేసేదానికి మూడేళ్లలో పిలిచే పరిస్థితి వచ్చింది. మీరు ప్రారంభించిన ప్రాజెక్టులు 30 ఏళ్లయినా పూర్తి అయ్యే పరిస్థితి లేదు. మీరు ఇప్పుడు రూ.15వేలు ఖర్చు పెడుతున్నారు, ఆ ప్రకారం ఒక లక్ష ఎనభై వేల కోట్లు ఖర్చు చేయడానికి ఎన్నేళ్లు పడుతుందో చెప్పండి. మొత్తం పన్నెండేళ్లు అవుతుంది. ఎస్కలేషన్ ఏమవుతుంది? ఇప్పటికైనా సరే రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మొత్తం రెవ్యూ చేసి, ప్రయారిటైజ్ చేసి తగిన యాక్షన్ తీసుకోండి. ఆవిధంగా చేయకపోవడం వల్ల ఇరిగేషన్ ప్రాజెక్టులు నేడు non-performing assets గా తయారయ్యాయి. ఇవి ప్రభుత్వానికి, ప్రజలకు గుదిబండగా తయారయ్యాయి. దానికి ప్రభుత్వానిదే బాధ్యత . సరే, మేము ఎన్ని ఆరోపణలు చేయాలో అన్ని చేస్తున్నాం, ఐదేళ్ల నుంచి ఫైట్ చేస్తున్నాం, ఇష్యూ అది కాదు. మీరు ఎప్పటికప్పుడు ఏదో ఒకటి చెప్పి తప్పించుకోవాలని చూస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మీరు ఒక హౌస్ కమిటీని వేయండి, లేదా ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేసి, ప్రయారిటైజ్ చేసి, ఈ ప్రాజెక్టులు non-performing assets కాకుండా చూసి, రేపు వర్షాలు పడితే నీళ్లు వస్తే ప్రజలకు ప్రయోజనకరంగా వుండేలా చేస్తారా?

ముఖ్యమంత్రిగారిని అడుగుదామనుకున్నాను, కానీ ఆయన లేరు . కాబట్టి ఆవిధంగా చేస్తారా, అని ప్రభుత్వాన్ని మీద్వారా డిమాండ్ చేస్తున్నాను.

డాక్టర్ జె. గీత(సమాచారశాఖమంత్రి) : సార్, నిజంగా మీద ఉదార స్వభావానికి మేమందరమూ ఏమి అనాలో తెలియడం లేదు. రోజూ క్వశ్చన్ అవర్ డిబేట్ క్రింద మారిపోతోంది. Even today, there may be some change ఉంటుందని అనుకున్నాం . 10.30 గంటలకు క్వశ్చన్ అవర్ ముగిస్తామన్నారు. ఫస్ట్ క్వశ్చన్ మీద ఇంతమందితో మాట్లాడించిన తర్వాత మళ్లీ అపోజిషన్ లీడర్‌ను మాట్లాడించారంటే it is getting into a debate. ఆ ప్రొసిజర్‌ను ఫాలో కావాలని రోజూ మేమూ అనుకుంటున్నాం, మీరూ అనుకుంటున్నారు, కానీ అది ఇక్కడ జరగడం లేదు.

ఉ.10.20

SRI MALLU BHATTI VIKRAMARKA (MADHIRA): With all due respect to the Chair and suggestion made by the Floor Leader, ఈ క్వశ్చన్ అవర్ గురించి తప్పనిసరిగా అందరికీ అప్పీల్ చేయదలచుకున్నాను. తమరు ఒక రూలింగ్ ఇవ్వవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. క్వశ్చన్ అవర్ గురించి నేను ఎవరిని విమర్శించడం లేదు. I just want to quote Kaul and Shakdher. The Ruling says:

> "A Member on the question listed in his name gets a chance to ask two supplementary questions. After the Minister has replied to his questions, thereafter the second member, if any, whose name appears in the question gets a chance to ask one supplementary question only. Apart from this, except one supplementary question, no discussion".

శ్రీ జి కిషన్ రెడ్డి: స్పీకర్‌గారికి తెలియదా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: గౌరవ సభ్యులందరి గురించి మాట్లాడుతున్నాను. ఎవరినీ విమర్శించాలని కాదు. క్వశ్చన్ అవర్ సాఫీగా సాగాలని, అందరి సభ్యులకు అవకాశాలు వచ్చే విధంగా సభను నడుపుకోవాలనే ఆలోచనతో చెబుతున్నాను.

MR.SPEAKER: Thank you for the suggestion. I would like to get to the notice of the House that . మొన్న స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో న్యూజిలాండ్ Parliament Speaker was telling me that question allowed for a Member is 30 seconds. The Member should ask the question in 30 Seconds. The time for the Minister to answer the question is 30 seconds. మనం అది పెట్టుకుంటే బాగుంటుంది. 3 Minutes for question, 3 minutes to answer. That procedure is allowed in Parliament of Newzeland. We will try to follow that.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ ప్రతిపక్ష నాయకులు కొన్ని అంశాలు ప్రస్తావించారు. వారు ప్రస్తావించిన అంశాలు సవరించవలసిన అంశం ఉందని తెలియచేస్తున్నాను. దేవాదులకు సంబంధించి రూ.844కోట్లతో ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి మేము మొదలు పెట్టాము, దీన్ని ఫేజ్ వైజ్‌గా చేసి, దీనికి సుమారు రూ.11వేల కోట్లని అన్నారు. ఇది వాస్తవం కాదు. మొదట 2003లో మీరు ప్రతిపాదించినది ఫేజ్-1, అందులో లక్షా ఇరవై మూడు వేల ఎకరాలకు 5.5టిఎమ్‌సిల కంటే తక్కువ నీళ్లతో మాత్రమే అనుకున్నారు. ఒక టిఎమ్‌సికి 23,800 ఎకరాలు వచ్చేట్టుగా ఆరోజు చేశారు. ఇది ఆరున్నర లక్షలకు కానేకాదని తెలియ చేస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.15వేల కోట్లు పెట్టారు, బిల్సు బాగా ఉన్నాయని అన్నారు. ప్రాణహిత, చేవెళ్ల రూ.734కోట్లు ఖర్చు పెట్టారు, దానిని ఆపు చేస్తున్నారని అన్నారు. అది వాస్తవం కాదు. ప్రభుత్వం అటువంటి ప్రకటన చేయలేదు. ప్రజలకు తప్పుడు సమాచారం పోతుంది. వారు సూచించిన విధంగా త్వరగా పూర్తి చేసి ప్రాజెక్టు పూర్తి చేయాలనే సలహాను మేము స్వీకరించాము. ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నాము. సబ్జక్ట్ టు కరక్షన్ 37 ప్రాజెక్టుస కేవలం రూ.3,500 కోట్లతో పూర్తి అయ్యేవి ఉన్నాయి. అటువంటి వాటిని ముందుగా పూర్తి చేయడానికి ప్రభుత్వపరంగా ప్రాతిపదిక ఏర్పరచబోతున్నాము. మీ ముందుకు వచ్చి వివరాలన్నీ తెలియచేస్తాము. సంవత్సరం వారీగా ఏ విధంగా ప్రాజెక్టు పూర్తి చేశామన్న దానికి మాకు కూడా భేషజాలు లేవు. కాని ప్రాజెక్టు పూర్తి చేయాలనే తలంపుతో సంస్కరించి, సమీక్షించి మార్పులు తీసుకువచ్చి అవసరమైన చోట మార్పులు చేస్తున్నాము. జలయజ్ఞం కార్యక్రమంలో మసిపూసి మారేడు కాయ చేసే ఉద్దేశ్యం మాకు లేదు. రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడానికి మెట్ట ప్రాంతాలకు, సాగునీటి, త్రాగునీటి అవసరాలు తీర్చడానికి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా చేస్తున్నాము. ఇంకా ఎక్కువ డీటెయిల్సులోకి వెళితే వివాదాలు మొదలు అవుతాయి. ఎవరేమి చేశారనే దాని గురించి కాదు. I don't want to get into those disputes .ప్రజలకు తప్పుగా జరుగుతుందనే మెసేజ్ వెళుతుంది. నిత్యం సంస్కరణలు చేసే ప్రక్రియలో భాగంగా జలయజ్ఞాన్ని ముందుకు తీసుకువెళుతున్నాము. 12 ప్రాజెక్టు పూర్తి చేశాము. 19 ప్రాజెక్టు పాక్షికంగా పూర్తి అయ్యాయి. ఇంత త్వరగా నీళ్లు విడుదల చేసిన చరిత్ర ఎక్కడా లేదు. మీ కోరిక, మా కోరిక ఎవరు ఎప్పుడు ఏమి చేసినా వారికి త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకుని ఈ కార్యక్రమాలు పూర్తి చేస్తున్నాము.

డా.కె.రోశయ్య(ముఖ్యమంత్రి): అధ్యక్షా, మామూలుగా ఫస్ట్ క్వశ్చన్ చాలా ఇంపార్టెంట్. దానికి అభ్యంతరం లేదు. కాని గంటన్నర అయింది. ఇలాంటి క్వశ్చన్స్, ఆన్సర్స్ తేలేవి కావు. మరల రేపు డిమాండ్సు మీద కూడా చర్చ చేయాలి.

MR.SPEAKER: Demands already moved Sir.

డా.కె.రోశయ్య: డిమాండ్సు మీద చర్చ వచ్చినప్పుడు చర్చలో పార్టిసిపేట్ చేసి ఇంకా వివరాలు తీసుకోవచ్చు. ఇరిగేషన్ ప్రాజెక్టు మొట్టమొదటి నుండి మన దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో చూసినా అనుకున్న పీరియడ్‌లో పూర్తి చేయాలనుకున్నా ఆ ప్రాజెక్టు పూర్తి కావు. అంచనా వేసుకొని మనం చేయాలి. కాని మధ్యలో అనేక కారణాల వల్ల డిలేస్ జరుగుతునే ఉంటాయి. ఎంత చిత్తశుద్ధితో చేసినా ప్రాజెక్టు డిలే జరుగుతాయి. తెలుగుగంగ ద్వారా మద్రాసుకు నీరు ఇవ్వాలని, ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేయాలని అనుకున్నాము. దానిలో చాలా మంది భాగస్వాములున్నారు. స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు, కాంగ్రెసు ప్రభుత్వాలు, ముఖ్యమంత్రిగా చంద్రబాబుగారు ఉన్నారు. ఆల్ దీజ్ పీరియడ్స్ అనుకున్న ప్రకారం టైమ్‌లో

ఇవ్వలేకపోయాము. దీనిని తప్పు పట్టడం లేదు. ప్రాక్టికల్‌గా డిఫికల్టీస్ ఉంటాయి. ఇపిసి విధానంలో కాని, మరొక సిస్టమ్‌లో కాని జలయజ్ఞం అనే పేరుతో చాలా అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలు తీవ్రంగా వచ్చినప్పుడు రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా 42 ప్రాజెక్ట్సును టేకప్ చేయడం జరిగింది. వాటికి సంబంధించి ఓపెన్ డిస్కషన్ పెట్టి అన్ని పార్టీలలోని ఎక్స్‌పర్ట్స్‌తో డిస్కషన్ కూడా పెట్టారు. అయితే తేలిందా? ఇంకా సాగుతూనే ఉంది.

(శ్రీ డి. నరేంద్ర కుమార్ నుండి అంతరాయం )

డా.కె.రోశయ్యః కొంచెం ఈ పద్ధతి మార్చుకుంటే బాగుంటుంది.

MR.SPEAKER: You should not comment, you ought to be restrained on the Leader of the House.

డా.కె.రోశయ్యః ఈ పూటతో, ఈ క్వశ్చన్ అవర్‌తో కాదు. ఎన్నో సందర్భాలలో రావచ్చు. క్వశ్చన్ అవర్‌ను క్వశ్చన్ అవర్‌గా జరుపుకుందాము. క్వశ్చన్ అవర్‌ను ఉ.గం . 9.00ల నుండి గం .10.00 లేకపోతే గం .10.30 మాగ్జిమమ్ ఉ.11.00 గంటల వరకు ముగించుకోకపోతే డిమాండ్సుకు న్యాయం చేయలేము. డిమాండ్సు చర్చ లేకుండా గిలిటన్ చేయవలసి వస్తుంది. మిగతా ఫిక్స్‌డ్ ఎజెండా కూడా పక్కన పెట్టవలసి వస్తుంది. నేను అందరికీ మనవి చేసేదే ఏమిటంటే. Let us adhere to the programme fixed up by the respective parties and Speaker ultimately.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః హౌస్ కమిటీ అడిగారు చెప్పండి.

డా.కె.రోశయ్యః హౌస్ కమిటీ వస్తే, స్పెసిఫిక్‌గా వచ్చినప్పుడు దాని మీద స్పెసిఫిక్ చర్చలో జవాబు చెబుతారు. అవసరమైతే నేను ఇంటర్‌వీన్ అయి చెబుతాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః ఇంటర్‌వీన్ అయి చెప్పారు. ఒక ప్రాజెక్ట్ పూర్తి చేయడం గురించి, తెలుగుగంగ ప్రాజెక్టు గురించి ఎగ్జాంపుల్ చెప్పారు. అదే విధంగా అన్ని ప్రాజెక్ట్స్ అంతే.

ఉ 10.30

2008-09లో ఒకసారి అదే మాదిరిగా పొన్నాల లక్ష్మయ్య గారు 15 డిశెంబరు, 2004లో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. పొన్నాల లక్ష్మయ్య గారు చెప్పింది మీద్వారా సియంకి అండీ.

MR. SPEAKER ; Yes, small suggestion please.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు ః స్మాల్ అంటే మన రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి సియం గారు రెస్పాండ్ కాకపోతే నేను కూర్చుండేవాడిని. ఎందుకంటే చాలా అవకాశాలు వున్నాయి, ఫైట్ చేస్తూ వుండేవాళ్లం. వారు రెస్పాండ్ అయ్యారు కాబట్టి చెప్పవలసి వచ్చింది. “Rates are frozen, time is frozen for expeditious completion of the work. This is a basic fundamental principle of EPC” 2008-09లో మీరే పెట్టి A new system that is EPC Turnkey System is being followed for

fixing the agencies for the completion of the prioritised projects in the time bound manner, to avoid both time and cost overruns as happening in the conventional tender system.

ఇది ఒక ప్రాజెక్టు తీసుకొని డబ్బులు లేకుండా 10 ఏళ్లు, 5 ఏళ్లలో కంప్లీట్ చెయ్యడం ఒక యాంగిల్. మీకు ఒక ఎగ్జాంపుల్ చెప్పేదేమంటే వారొక మాట చెప్పారు. దేవాదుల ఫేజ్-1 1,65,035 ఎకరాల చొప్పున ఒప్పుకుంటాను 840 కోట్ల రూపాయలకు ఫేజ్-1 టెండరు పిలిచాము 18 నెలల్లో పూర్తి చెయ్యాలని. టెండరు స్టేట్‌మెంట్ EPC ప్రకారం పొయ్యారు. 18 మాసాలు వెళ్లిపోయి ఇప్పటికి 6 సంవత్సరాలు పూర్తయింది. అది 840 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేసి 18 నెలల్లో గానీ కంప్లీట్ చేసి వుంటే 1,50, 035 ఎకరాలకు నీళ్లు వచ్చేవి. ఫేజ్-2, ఫేజ్-3 పిలిచారంటే మీరు టెండర్లు అన్నీ పిలవకుండా పోయారు. మీరు పిలవకుండా పోయారు కాబట్టి ఈ ప్రాబ్లం వచ్చింది. దాని కోసం నేను ఏమన్నానంటే ఫైనాన్స్ మినిష్టరుగా మీకన్నీ తెలుసు. ఏ ఉద్దేశ్యంతో .......

MR. SPEAKER : Prioritiseకు పోవడం లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఆ డీటైల్స్‌కు పోవడం లేదు. ఈరోజు మీరు కూడా మాట్లాడుతున్నారు. ఇవన్నీ కూడా జరిగాయి, దీనిని ప్రయారిటైజ్ చేయాలని. ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని మేము చెప్పాలని అనేవి అన్నీ బయట చెబుతున్నాము. మళ్లీ మాట్లాడడం అనేది అది వేరే విషయం. నేను మిమ్ములను అడిగేది ఒక టైం బౌండ్ మీ దగ్గర ఎన్ని డబ్బులు వున్నాయి? ఈ సంవత్సరం 15 వేల కోట్లు పెట్టారు.

MR. SPEAKER :We will talk of that in the demands.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : 15 వేల కోట్ల రూపాయలలో 7 వేల కోట్ల రూపాయలు తీసుకొని ఇంకా 6 వేల కోట్ల రూపాయలు మిగిలిపోతాయి. ఏ విధంగా కంప్లీట్ చేస్తారు? ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని అది మీరు ప్రజలకు చెప్పవలసిన అవసరం వుంది. అప్పుడే సాధ్యమవుతుంది. ఆ విషయాన్ని I want to submit.

డా.కె. రోశయ్య : అధ్యక్షా, నేను ఈ 5,6 మాసాలలో కూడా అంటే ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఫైనాన్స్ మినిష్టరుగా ఓవరాల్‌గా చూడడం వేరు. ఇరిగేషన్‌కు సంబంధించినంత వరకూ నాకు పెద్దగా అవగాహన లేదు. లేదని చెప్పడానికి కూడా నాకు పెద్దగా నామోషీ కూడా లేదు. కానీ నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత నేను కూడా జాగ్రత్తగా చూస్తున్నాను. ఇన్ని ప్రాజెక్టులు పెట్టుకున్నాము మన దగ్గర వున్న డబ్బులు ఏమిటి, ఈ డబ్బుతో ఎన్ని ఏళ్లలో పూర్తిచెయ్యగలుగుతాము, పూర్తి చేద్దామనేటటువంటి పీరియడ్‌లో పూర్తి అవుతాయా, లేదా అని మన దగ్గర వున్న పెట్టుబడులు ఒకటికి నాలుగు సార్లు రివ్యూ పెట్టుకొని, నేను ఇక్కడ కూడా అన్నాను ఒక సందర్భంలో స్పష్టంగా అన్నిటికీ అక్కడ 10 కోట్లు, ఇక్కడ 10 కోట్లు పెడితే ఏదీ పూర్తికాదు. వెంటనే మనకు ఆయకట్టు డెవలప్ అయ్యే దానికి, నీరు అందే దానికి, భూమి సాగులోనికి వచ్చే దానికి అవకాశం వున్నటువంటి వాటిని ప్రయారిటీలో లిస్ట్ అవుట్ చేసి, వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి దానర్థం మిగిలిన ప్రాజెక్టులను వెనక్కు పెట్టడం కాదు. Over a period మనం నెక్స్ట్ ఇయర్‌కి ఏమి చెయ్యగలుగుతాము, 2 ఇయర్స్‌లో ఏమి చెయ్యగలుగుతాము అని ప్రాక్టికల్‌గా

ఆలోచించాలని we have already started the exercise. We are at it and with the cooperation of all the parties I hope we will go forward.

MR.SPEAKER: QUESTION NO.1661. Minister incharge of Power

## గుంటూరు శివారు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో సమస్యలు

ప్రశ్న నెం.182(1661)

SRI SHAIK MASTAN VALI (GUNTUR EAST)- Will the Chief Minister be pleased to State:

a. Whether it has been brought to the notice of the Government that people in outskirt areas in RTC colony, Isroilpeta, Sarada Colony, Bongaralabeedu in Guntur are facing severe problems due to defects in uninterrupted power supply and low voltage.
b. if so, the steps being taken in this regard; and
c. the stage at which the construction of sub-station at RTC Colony stands at present ?.

**ON BEHALF OF CHIEF MINISTER, MINISTER FOR ENERGY (SRI PONNALA LAKSHMAIAH):**

a. Yes Sir,
b. To improve the voltage levels, construction of 1 No. 33/11 KV Sub-station and installation of three nos' additional Distribution transformers are in progress.
c. Technical feasibility of the proposed sub-station is under study.

శ్రీ షేక్ మస్తాన్‌వలి : గౌరవనీయ స్పీకరు గారికి నమస్కారం. గుంటూరు నగరంలోని తూర్పు నియోజక వర్గంలో వున్న మురికివాడలు ఏవైతే వున్నాయో ఆర్‌టిసి కాలనీ, ఇజ్రాయిల్‌పేట, బొంగరాలబీడు, శారదా కాలనీ అనేటటువంటి వెనుకబడిన ప్రాంతాలలో వున్నటువంటి ఏరియాలలో విద్యుత్ నిరంతరం అంతరాయం జరుగుతున్న పరిస్థితులలో గౌరవ మంత్రి గారి దృష్టికి అవును అని చెప్పడం, ఆ ప్రాబ్లం సాల్వ్ అవుతుందని అనుకునేటటువంటి పరిస్థితి లేదు. గుంటూరు నగరం రమారమి 2 లక్షల వినియోగదారులు వున్న పెద్ద నగరం. 75 వేల వినియోగదారులు యస్‌సి, యస్‌టి, మైనారిటీ వర్గాలకు సంబంధించినటువంటి పరిస్థితి. ఇవాళ గుంటూరు నగరంలో మరీ ముఖ్యంగా యస్‌సి, యస్‌టి, బిసి, మైనారిటీ, వెనుకబడిన ప్రాంతాలలో వెనుకబడిన వర్గాలు ఏవైతే వున్నాయో వాళ్ల వాడుకలో వున్న గుడిసెలలో కూడా వాళ్లకు విద్యుత్ అంతరాయం కానివ్వండి, మీటర్ల వల్ల ఇబ్బందుల వల్ల కానివ్వండి కొన్ని బిల్లులు పెండింగ్‌లో వుండి, ఆ బిల్లులు కూడా మాఫీ చెయ్యవలసిన అవసరం వుందని గౌరవ మంత్రివర్యులకు మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుత్ పథకం ద్వారా ఈ రోజు పేదరికంతో బిలో పావర్టీ లైన్ వున్న వారికి 125 రూపాయల మినిమం రేటుతో అనేక సర్వీసులు వున్న పరిస్థితులలో ఈ నెల 31 దాకా ఇందిరమ్మ పథకం ద్వారా కానివ్వండి, అనేక పథకాల ద్వారా ఇవాళ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి గౌరవనీయులు రోశయ్య గారి నాయకత్వంలో గానీ, అట్లాగే కేంద్ర ప్రభుత్వంలో నడుస్తున్న పథకాల ద్వారా గానీ, అనేక పథకాల ద్వారా ఈ పథకం మార్చి 31తో ముగుస్తుందని, దానికి ఎక్స్‌టెన్షన్ చేయవలసిన అవసరం వుందని గౌరవ మంత్రివర్యులకు మీద్వారా దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా గుంటూరు నగరానికి సంబంధించి 6 సబ్ స్టేషన్‌లు

నడుస్తున్నాయి. ఇంకొక 6 సబ్ స్టేషన్‌లు వుండవలసిన అవసరం వుంది. ముఖ్యంగా గుంటూరులోని ఆటో నగర్ వ్యాపారకూడలికి సంబంధించినటువంటి ప్రాంతము. ఈ ప్రాంతములో ముఖ్యంగా ఆటోమొబైల్స్ సంబంధించినటువంటి వ్యాపార రంగానికి 2500 నుండి 3 వేల మంది వినియోగదారులు వున్నటువంటి పరిస్థితులలో అక్కడి నుండి సపరేట్‌గా సెక్షన్ ఆఫీసు చాలా దూరం అవడం వల్ల వారికి దగ్గరగా సెక్షన్ ఆఫీసు ఏర్పాటు చేస్తే వారు త్వరితగతిన వారి సమస్యలు పరిష్కరించుకోడానికి అవకాశం వుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మరొక సబ్‌మిషన్ ఏమంటే ఇవాళ గుంటూరు నగరంలో ఒక సబ్ స్టేషన్ వుంది. గుంటూరు నుండి తాడికొండ అనే ప్రాంతములో అది రమారమి 17 కిలో మీటర్ల దూరంలో వుంది. ఆ సబ్ స్టేషన్ నుండి గుంటూరు నగరానికి విద్యుత్ సరఫరా జరుగుతున్నటువంటి ఈ పరిస్థితులలో గుంటూరు నగరానికి దగ్గరగా వున్నటువంటి గోరంట్లలో 220/KV 132 సబ్ స్టేషన్‌ను అక్కడ ఏర్పాటు చేసుకొని గుంటూరు నగరానికి 3 కిలో మీటర్ల దూరంలో వుంటే విద్యుత్ సరఫరా వెంటనే జరుగుతుంది. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా వుంటుందని చెప్పి ఇంకొక 33/11 ఒక సబ్ స్టేషన్ వుంటే గుంటూరు నగరానికి జనసాంద్రతలో వున్నటువంటి వాళ్లకు ఇటువంటి అంతరాయం లేకుండా వుంటుందని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ పథకం గురించి మార్చి 31 నాటికి ఈ స్కీం పూర్తయిపోతుందని ఇక్కడ దృష్టికి తీసుకువచ్చారు. ఇది వాస్తవమే. అందుకే ఆగస్ట్ 2010 వరకు ఎక్స్‌టెన్షన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినది. దానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకూ రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ పథకంలో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం ముందున్న విషయాన్ని దాదాపు ఈ కనెక్షన్‌లు కూడా చాలా పెద్దయెత్తున విడుదల చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా 6 సబ్ స్టేషన్‌లు వున్నాయి, అడిషనల్‌గా 6 సబ్ స్టేషన్‌లు కావాలని అంటున్నారు. ఈ విషయం అధికారులతో చర్చించి అవసరమైతే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామనే మాటతోబాటు ఈ సబ్ స్టేషన్ 220/130 KVA సబ్ స్టేషన్ దాదాపు 22 కిలో మీటర్ల దూరంలో వుంది. అది 2,3 కిలో మీటర్ల దూరంలో వుంటే విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని అన్నారు. ఆ అంశాన్ని పరిశీలించి, ఆ దిశలో కృషి చేస్తాము. ఇక 4ది 33/11 KVA సబ్ స్టేషన్ ఒకటి ఈ ప్రాంతములో కావాలన్న దానికి నిన్ననే అక్కడ కలెక్టరు గారు, కమీషనర్‌తో మాట్లాడి గుంటూరు పట్టణంలోని ఖాళీ స్థలాలు ఏవైతే వున్నాయో, అందులో అవసరమైన చోట స్థలం ఇవ్వమని కోరిన విషయం కూడా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. సబ్ స్టేషన్ త్వరలో పూర్తిచేస్తాము. ఇప్పుడు జరుగుతున్న సబ్ స్టేషన్ నిర్మాణం ఈనెల చివరిలోగా స్టార్ట్ చేస్తామనే విషయం తెలియజేస్తున్నాను.

ఉ.10.40

శ్రీ షేక్ మస్తాన్ వలీ : అధ్యక్షా, ఈ సబ్‌స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్స్‌లను పెట్టాలంటే స్థలం అవసరం. ఈ ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్‌స్టేషన్స్ ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రాంతాలలో పెడితే వారు ఇంకా ఇబ్బంది పడతారు. ప్రభుత్వానికి సంబంధించిన కార్పొరేషన్ స్థలాలు, రెవెన్యూ స్థలాలు చాలా ఉన్నాయి. ఈ సంస్థలు స్థలం ఇచ్చే విషయంలో కొన్ని లోపాల వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతుందన్న విషయం గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రభుత్వ

స్థలాలలోనే ఎక్కువ భాగం ఇటువంటివి ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. వీటికి ప్రభుత్వ స్థలాలు ఇచ్చేటప్పుడు అక్కడున్నటువంటి ప్రజల అనుమతి తీసుకుంటే బాగుంటుంది. ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో దీని మీద పెద్ద అవగాహన ఉండదు. ట్రాన్స్‌ఫార్మర్స్ పట్టుకొని కరెంట్ షాక్‌తో ప్రజలు మరణించిన సందర్భాలు చాలా ఉన్నాయి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవసభ్యుల ఆవేదన అర్థమయ్యింది. స్థలాలు ఉన్నప్పటికీ డిపార్ట్‌మెంట్ల సమన్వయం కొరత వల్ల, లేమి వల్ల, ఆలస్యం వల్ల ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం గత ఏడు మాసాల నుండి జరుగుతుందని అన్నారు. ఈ ప్రశ్న చూడగానే నిన్న సాయంకాలం జిల్లాకలెక్టర్, మున్సిపల్ కమీషనర్ గార్లతో మాట్లాడాము. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీతో, అధికారులతో, మంత్రి గారితో మాట్లాడి ఈ స్థలం కేటాయింపులకు పూర్తి అనుమతినిస్తూ ఆ పనులను వెంటనే చేపట్టే విధంగా ఈ శాఖను ఆదేశించడం అయ్యింది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు : అధ్యక్షా రాష్ట్రంలో లో ఓల్టేజ్ సమస్య ఉంది. ట్రాన్స్‌ఫార్మర్స్, మీటర్స్, స్టార్టర్స్ కాలిపోతున్నాయి. చిత్తూరు జిల్లాలో కూడా ఈ సమస్య ఉంది. హెచ్.పి.డి.ఎస్ కూడా నెమ్మదిగా వస్తుంది. దానికి ఎంత నిధులు కేటాయిస్తున్నారు? లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ సమాచారం ప్రస్తుతం నా దగ్గర లేదు. ఒక అరగంట లోపల వారికి సమాచారాన్ని అందజేస్తాను.

MR. SPEAKER: Question No. 2061

**SRI D. SRIDHAR BABU: Sir, taking your suggestion into account, the spirit of the New Zealand Constitution or Parliament what you have been saying, I will finish my answer in thirty seconds.**

**విజయవాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ సెక్షను**

ప్రశ్న నెం. 183 (2061)

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ సెంట్రల్ – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ విజయవాడలోని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బి.ఏతో ఉర్దూ సెక్షన్‌ను ప్రవేశ పెట్టే ఆవశ్యకత ప్రభుత్వ దృష్టికి వచ్చిందా,

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం చేపట్టాలని ప్రతిపాదించిన చర్యలేమిటి?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు):**

అ. అవునండీ.

ఆ. ఈ ప్రతిపాదనను పరిశీలించడం జరుగుతున్నది.

శ్రీ మల్లాది విష్ణు : సార్, మంత్రి గారు నా క్వశ్చన్‌తో ఈ విధంగా ప్రారంభించడం చాలా దురదృష్టకరం. ఆయన ముప్పై సెకెండ్లలో పాజిటీవ్ ఆన్సర్ చెబితే ఏ విధమైన ఇబ్బంది లేదు. విజయవాడ నగరంలో ముస్లిమ్ పాపులేషన్ చాలా ఎక్కువగా ఉంది. ఉర్దూ చదివే విద్యార్థులు కూడా ఎక్కువగా ఉన్నారు. ఇంటర్మీడియేట్ అయిన తరువాత డిగ్రీ కోర్సును ఏర్పాటు చేయాలనే వాదన ఎప్పటినుండో ఉంది. ప్రస్తుతం డిగ్రీ అక్కడ చదువుకోడానికి అవకాశం లేదు కాబట్టి అక్కడ నుండి ముస్లిం మైనారిటీ విద్యార్థులు హైదరాబాదుకు రావలసి వస్తుంది. అక్కడ బిల్డింగ్స్ కూడా ఉన్నాయి కాబట్టి 2010-2011 సంవత్సరంలో బి.ఏ డిగ్రీ కోర్సును ప్రవేశపెడితే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు(మైలవరం) : అధ్యక్షా, ఎప్పటి నుండి ఉర్దూ క్లాసులు స్టార్ట్ చేస్తారో చెప్పాలని మంత్రి గారిని అడుగుతున్నాను. ఎస్.ఆర్.ఆర్ కళాశాల చాలా చారిత్రాత్మక కళాశాల. స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు అక్కడే చదువుకున్నారు. పేద పిల్లలు చదువుకుంటున్న గవర్నమెంట్ జూనియర్ కళాశాలలకు సంబంధించి బిల్డింగ్స్ కొరత ఉంది. బిల్డింగ్ నిర్మాణాల కోసం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, వాటికి ఈ బడ్జెట్‌లో ఎంత ప్రొవైడ్ చేస్తున్నారు, ఉర్దూ క్లాసులు ఏ కాలేజీలలో స్టార్ట్ చేస్తారు అనే విషయాలు చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, SRR and CVR Government Junior College విజయవాడకి చాలా ప్రెస్టీజియస్ ఇన్‌స్టిట్యూషన్. నేను అక్కడకి ఒకసారి వెళ్లడం జరిగింది. గౌరవసభ్యులు మల్లాది విష్ణు గారు, దేవినేని ఉమామహేశ్వర రావు గార్లు చెప్పిన విధంగానే ఉర్దూ మీడియం సెక్షన్స్ కావాలని "అంజుమనీ తరీఖీ ఇవా ఫలాహ్ ఈ ఉర్దూ, విజయవాడ వారి దగ్గర నుండి 2008 వ సంవత్సరంలో అభ్యర్థన రావడం జరిగింది. ఆ రోజు వెంటనే ప్రభుత్వం, ఫీజిబిలిటీ రిపోర్ట్ ను వెంటనే పంపించాలని వారిని కోరడం జరిగింది. ఇంటర్మీడియేట్ కాలేజీలు ఏమున్నాయనే ప్రధాన పేరామీటర్స్ అయిన ఫీడింగ్స్ ఉన్నాయి. ఆ ఫీడింగ్ కాలేజీల పరంగా కనీసం నలభై మంది స్టూడెంట్స్ డిగ్రీ కాలేజీలలో ప్రవేశం పొందినప్పుడు ఈ ఉర్దూ మీడియంకి ఆసక్తి చూపెడుతున్న వారుండాలని, ఫీజిబిలిటీ రిపోర్ట్‌ను కోరడం జరిగింది. మొన్న అంటే మార్చి 8వ తేదీన ప్రభుత్వం SRR and CV Govenment Junior College Principal మా కమీషనరేట్‌కి ఫీజిబిలిటీ రిపోర్ట్‌ని పంపించడం జరిగింది. ఉర్దూ మీడియంకి సంబంధించిన సెక్షన్‌ని వచ్చే సంవత్సరం నుండి ప్రారంభించవచ్చని వారు కమీషనరేట్‌కి నివేదికను పంపించడం జరిగింది. దీనిని తప్పకుండా

ప్రభుత్వం పరిశీలిస్తుంది. మా financial constraints ని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌ని చూసుకొని కళాశాలకు సంబంధించిన ఈ అంశాన్ని పరిశీలనకు తీసుకొని తగు విధమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లాది విష్ణు: అధ్యక్షా, ఆల్‌రెడీ ఉన్నటువంటి బిల్డింగ్‌లో ఈ సెక్షన్స్‌ని పెట్టడానికి అవకాశం ఉంది. అక్కడ ఫిలాసఫి పోస్ట్ ఉంది. దానిని ఉర్దూ కింద కన్‌వర్ట్ చేయవచ్చు. ప్రభుత్వం మీద ఎటువంటి భారం ఉండదు కాబట్టి మంత్రి గారు చర్యలు తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్ : హి విల్ ఎగ్జామిన్ ఇట్ అని చెప్పారు.

## రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు

ప్రశ్న నెం. 184( 1856)

సర్వశ్రీ పి. వెంకట రత్నయ్య (సూళ్లూరుపేట), పల్లె రఘునాథ రెడ్డి(పుట్టపర్తి), టి. ప్రభాకర్ రావు(నందిగామ), సిహెచ్. విజయ రమణారావు(పెద్దపల్లి), ఎం.చంద్రశేఖర్(జడ్చర్ల), కె. నారాయణ రెడ్డి (మార్కాపురం)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలో తరచుగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలకు కారణమైన ప్రదేశాలను ప్రభుత్వం గుర్తించినదా;

ఆ గుర్తించిన ప్రదేశాలు జియోమెట్రికల్ దిద్దుబాటు కోసం ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి;

ఇ. గత మూడు సంవత్సరాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎంత, సంభవించిన మరణాలు ఎన్ని?

**హోం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబిత):**

అ. అవునండీ.

ఆ. 4887 ప్రమాదాలకు కారణమయ్యే ప్రదేశాలను గుర్తించడమయింది. 2476 ప్రదేశాలలో జియోమెట్రికల్ దిద్దుబాట్లను చేపట్టి, పూర్తి చేయడమయింది. 413

ప్రదేశాలలో దిద్దుబాట్లు పురోగతిలో ఉన్నాయి. మిగతా ప్రదేశాలలో జియోమెట్రికల్ దిద్దుబాటులను దశల వారీగా చేపట్టడమవుతుంది

ఇ. గత మూడు సంవత్సరాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య, సంభవించిన మరణాలు ఈ విధంగా ఉన్నాయి,

| వరుస సంఖ్య | సంవత్సరం | కేసుల సంఖ్య | మరణించిన వ్యక్తుల సంఖ్య |
|---|---|---|---|
| 1. | 2007 | 45160 | 13787 |
| 2. | 2008 | 46389 | 14529 |
| 3. | 2009 | 44164 | 14792 |
| | మొత్తం | 135713 | 43108 |

డా. పి. వెంకట రత్నయ్య: అధ్యక్షా, మంత్రి గారు జియోమెట్రికల్ ప్రమాదాల గురించి చెప్పారు. ప్రమాదాలకు గురైన ఆ ప్రజలను గుర్తించారా, గుర్తిస్తే వాటిని ఎప్పటి నుండి కలెక్ట్ చేయాలని అనుకుంటున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను. 2005 సంవత్సరం నుండి తీసుకుంటే, ప్రతి సంవత్సరం పదకొండు వేల నుండి పధ్నాలుగు వేల పైచిలుకు ప్రమాదాలు జరిగాయి. మనం మనుషుల ప్రాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ రోజు రాష్ట్రంలో దాదాపు 15 వేల కి.మీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.

ఉ.10.50

ప్రమాదాలు అత్యధికంగా జరిగి మనుష్యులు ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌వారి రోడ్ల ప్రపోజల్స్ ప్రభుత్వపరంగా క్లియర్‌చేసి ప్రమాదాలను తగ్గించటానికి కృషిచేయకపోగా ఈనాడు బడ్జెట్‌లో చూసినట్లయితే ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌కి నిధుల కోత పడుతుంది త ప్ప నిధులు ఎక్కువగా మంజూరు చేయటంలేదు. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ లోపాలవలననే ఈనాడు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయి. డ్రైవర్ లైసెన్స్‌లను ఈనాడు సక్రమంగా చూస్తున్నారా? ఈనాడు ఫారిన్ కంట్రీస్‌లో ప్రమాదాలు చాలా తక్కువగా జరుగుతున్నాయి. మన దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. దానికి కారణం ఒకటి రోడ్లు బాగుండకపోవటం, రెండు రోడ్లు బ్రహ్మాండంగా ఉండటం. రోడ్లు బాగుండనిచోట, గుంటలు మొదలైనవి ఉన్నచోట రోడ్లు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. కొన్నిచోట్ల రోడ్లు బ్రహ్మాండంగా ఉన్నాయి. కాని ప్రమాదాలు కూడా అత్యధికంగా జరుగుతున్నాయి. దానికి కారణాలు ఆలోచించాలి. ఫారిన్

కంట్రీస్‌లో చూసినట్లయితే మీటరింగ్ సిస్టమ్ ఉంటుంది. ఒక వెహికిల్ ఏదైనా అత్యధిక స్పీడ్‌తో వెళుతుంటే ఆ మీటర్‌ద్వారా చూసి వెంటనే ఆ వెహికిల్‌ను ఆపేస్తారు. పనిష్‌మెంట్‌గాని, పెనాల్టీగాని ఇంపోజ్ చేస్తారు. మన దేశంలో ఎక్కడా కూడా ఈరోజువరకు మీటర్స్ అనేవి లేవు. మనం కొన్ని రోడ్లు బ్రహ్మాండంగా డెవలప్ చేశాము. వాటిపై అధికంగా స్పీడ్‌పోవటంవలన ఈనాడు అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్: రత్నయ్యగారూ, క్వశ్చన్స్ అడగండి. మినిస్టర్ ఏమి చేయాలనుకుంటున్నారో అది అడగండి.

డా. పి. వెంకట రత్నయ్య: జియోమెట్రికల్ సిస్టమ్‌కు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని అమలుచేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? ఒక చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. నెల్లూరు జిల్లాలో బూథనంవద్ద ఒక చిన్న టోలుగేటు ఉన్నది. అక్కడ ఒక కర్వ్ ఉన్నది. ఆ కర్వ్‌లో ప్రతి వారానికి రెండు, మూడు ప్రమాదాలు జరుగుతున్నాయి. వారానికి ఇద్దరు, ముగ్గురు ప్రాణాలు కోల్పోతున్నారు. అదేవిధంగా డి.వి.సత్యంలో ఒకేచోట నాలుగు సెంటర్స్ ఉన్నాయి. ఆ సెంటర్‌లో ప్రతిసారి ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా కృష్ణపట్నంకు బైపాస్ రోడ్డువేశారు. అటువైపుకు ఎటువంటి సూచనలు, సిగ్నలింగ్ లేకపోవటంవలన ఇక్కడ అత్యధికంగా యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయి. కనుక వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని జియోమెట్రికల్ సిస్టమ్‌ను ఎప్పటిలోగా ఏర్పాటుచేస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. మస్తాన్‌రావు: మా నెల్లూరు జిల్లాలోని కావలి నియోజకవర్గంలో గౌరవరం అనే ఊరు నేషనల్ హైవ్-1 మీద ఉన్నది. అక్కడ ఒన్ వే మాత్రమే ఉన్నది. ఎన్.హెచ్.-ఎ1 ఫోర్ లైన్ అయినప్పటికీ గౌరవరంనుండి సింగిల్ లేన్ మాత్రమే పోవటంవలన ఈరోజువరకు అక్కడ 121 యాక్సిడెంట్స్ జరిగి 29 మంది మరణించటం కూడా ఆ ఒక్క ప్రాంతంలోనే జరిగింది. ఎన్.హెచ్. అథారిటీస్, ఆర్.టి.ఓ., కలెక్టర్‌లతో నేను మాట్లాడినప్పుడు ఈరోజువరకు అక్కడ ప్రక్కనే నివాసం ఉన్నటువంటివారికి కాంపెన్‌సేషన్ పే చేయని కారణంగా వారు అడ్డంవేసినందువలన హైవేపైన వెళ్లే వాహనాలు రాత్రిపూట యాక్సిడెంట్స్‌కు గురికావటం జరుగుతోంది. మద్రాసునుండి విశాఖపట్నంవరకు కేవలం ఒకే ఒక్కచోట ఒన్ వే మాదిరిగా పెట్టి ఉన్నారు. ఇమ్మీడియెట్‌గా చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడమని మనవిచేస్తున్నాను.

SRI T. PRABHAKARA RAO: I want to pose a question regarding the issue pertaining to my Constituency. My Constituency stands on NH-9. The vehicles are plying in between Vijayawada and Hyderabad and some vehicles are coming from Kanchikacherla to Vijayawada. The place where the accidents are occurring at Paritala stands on NH-9. Number of accidents are occurring there. The Government has to form a

ring road. Lest, the number of accidents will be increasing day by day. Sir, I request the Government to construct a ring road at Paritala near the Hanuman Statue.

శ్రీ సిహెచ్. విజయ రమణారావు: రాజీవ్ రహదారిపేరుతో హైదరాబాద్‌నుండి రామగుండంవరకు రోడ్డు ఉన్నది. 1993-94 నుండి ఇప్పటివరకు వందలాదిమంది చనిపోవటం, చాలా సందర్భాలలో యాక్సిడెంట్స్ అవ్వటం జరుగుతున్నది. చాలాదూరం రోడ్లు మంచిగా ఉండి అక్కడక్కడ టర్నింగ్‌లు ఉంటున్నాయి. ఆ టర్నింగ్‌లవద్ద వెహికిల్స్ యాక్సిడెంట్ అవ్వటం, అదేవిధంగా పశువులు, గొర్రెలు కూడా యాక్సిడెంట్‌లో చనిపోవటం జరుగుతున్నది. మొన్నకూడా 150 గొర్రెలవరకు భూబత్‌పూర్‌లో చనిపోవటం జరిగింది. అటువంటి యాక్సిడెంట్ ప్లేసెస్ ఏవైనా ఇప్పటివరకు మీరు గుర్తించగలిగారా? ఒకే స్పాట్‌లో మూడుసార్లు, నాలుగుసార్లు యాక్సిడెంట్స్ అయిన సందర్భాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: ఏ స్పాట్‌లో యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి?

శ్రీ సిహెచ్. విజయ రమణారావు: పెద్దపల్లి నియోజకవర్గం. కరీంనగర్‌నుండి రామగుండంవరకు నాలుగైదు స్పాట్‌లలో ప్రతిసారి యాక్సిడెంట్స్ జరిగి చనిపోవటం జరుగుతున్నది. సుల్తానాబాద్ మండలం భూబత్‌పూర్‌వద్ద టర్నింగ్‌వద్ద సమ్మక్క జాతర సమయంలోగాని, అంతకుముందుగాని, మొన్నగాని, మూడుసార్లు యాక్సిడెంట్స్ జరిగాయి. అదేవిధంగా కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని ముక్తుంపూర్‌వద్దకూడా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి.

MR. SPEAKER: Thank you, కిషన్‌రెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ప్రతి సంవత్సరం రూ.600 కోట్లనుండి రూ.800 కోట్లవరకు ఫైన్ రూపంలో వసూలు చేస్తోంది. ఆ డబ్బుతో యాక్సిడెంట్స్ అయినవారికి సహాయం చేస్తే బాగుంటుంది. దీనిగురించి ఆలోచన చేయాలి. నేషనల్ హైవేస్ ప్రక్కన ఉన్న దాబాలలో బెల్టు షాపుల పేరుమీద మద్యం విక్రయిస్తున్నారు. ఆ విక్రయాలను ఖచ్చితంగా బ్యాన్ చేయాలి. నేషనల్ హైవేస్‌పైన పెద్దయెత్తున వైన్ షాప్‌లు, బార్లు ఉన్నాయి. అవి నేషనల్ హైవేస్ మీద లేకుండా చేసినట్లయితే, డ్రైవర్స్‌కు మద్యం అందుబాటులో లేకుండా చేసినట్లయితే డ్రైవర్స్‌కు మనం కొద్దో, గొప్పో మేలుచేసినవారము అవుతాము. నేషనల్ హైవేస్‌పైన దాబాలలోగాని, మరోచోటగాని మద్యం అందుబాటులో లేకుండా చేయాలని కోరుతున్నాను. సుమారు 69,000 కిలోమీటర్ల రోడ్లు ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. వాటి మరమ్మత్తులు లేవు. వాటి మరమ్మత్తులకు కనీసం రూ.1,000 కోట్లు కావాలనేది అంచనా. అవి రిలీజ్ చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొణిదల చిరంజీవి(తిరుపతి): అధ్యక్షా, ఈ రోడ్డు ప్రమాదాలగురించి మాట్లాడవలసి వస్తే నిజంగా మనది కర్మ భూమి కాబట్టి ప్రజలు కూడా ఏమనుకుంటున్నారంటే మనకు ఆయుష్షు తీరిపోయింది, మన ఖర్మ, ఏమిచేస్తాములే అని ఊరుకుంటున్నారు తప్ప ఇందులో ప్రభుత్వంయొక్క తప్పు ఉంది, ప్రభుత్వం తలచుకుంటే వీటిని నివారించవచ్చు అన్న భావం వారిలో కలుగక వారు ఆవిధంగా ఎడ్జస్ట్ అయిపోతున్నారు. బహుశా ప్రభుత్వం కూడా ఆవిధంగా అనుకుంటుందేమో, వారి ఖర్మ, పోతున్నారు, ఏమి చేస్తామని అనుకుంటుందేమో. అలాంటి వేదాంత ధోరణి ఈరోజు మనకు కన్పిస్తుంది. సంవత్సరానికి 14,000 నుండి 15,000 మంది రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సంఖ్య సంవత్సరం, సంవత్సరానికి తగ్గిపోవలసినదిపోయి సంవత్సరం, సంవత్సరం వందల సంఖ్యలో పెరుగుతుంటే ఇది నిజంగా ప్రభుత్వానికే అవమానం. దీనికి కారణాలు ఏమిటి, ఎందుకిలా జరుగుతున్నాయి అనేదానిపై ఎప్పుడైనా సమీక్షించుకున్నారా? వీటిని నివారించటానికి మీరు ఏయే మార్గాలను యోచిస్తున్నారు? గౌరవసభ్యులు కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా దాబాలలో మద్యం విక్రయించటం అనేది అనాథరైజ్డ్ కాదు. ఆథరైజ్డ్‌గా ప్రభుత్వ లైసెన్స్‌లు ఇచ్చి హైవేలలో మద్యం షాపులను ప్రోత్సహించటం అన్నది ట్రక్ డ్రైవర్స్ బలహీనతలను ప్రభుత్వం సొమ్ము చేసుకుంటున్నట్లుగా ఉన్నది. హైవేలపై మద్యం షాపులకు పర్మిషన్స్ ఇవ్వటం అనేది ప్రభుత్వంచేసే తప్పిదమని నేను భావిస్తున్నాను. ఆర్.టి.ఎ. కూడా ఎంత అవకతవకలుగా ఉందంటే హెవీ ట్రక్ డ్రైవర్స్‌కు లైసెన్స్ ఉందా, లేదా; అన్ని రకాలుగా వారు అర్హులా, కాదా అనే విషయాలపై ఎలా టెస్ట్ చేస్తున్నారు; వారి సామర్ధ్యం విషయంలో, అర్హతల విషయంలో పటిష్టంగా ఉంటున్నారా; అదేవిధంగా యాక్సిడెంట్స్ జరిగిన వెనువెంటనే ప్రాణాలు కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ఆలోచించాలి. సమయానికి బ్లడ్ అందని పరిస్థితి ఉంటుంది. ఎక్కువగా హెడ్ ఇన్‌జ్యూరీస్ జరుగుతున్నాయి. హెడ్ ఇన్‌జ్యూరీస్ జరిగినప్పుడు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు లేక ప్రైవేట్ హాస్పటల్‌కు వెళితే మెడికో లీగల్ కేసుక్రిందకు వస్తుందని చాలా తాత్సారం చేస్తున్నారు.

ఉ.11.00

శ్రీ ఆరెపల్లి మోహన్ (మాచకొండూరు) : అధ్యక్షా, యాక్సిడెంట్లు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం 108 ద్వారా హాస్పిటల్‌కి చేర్చడం జరుగుతుంది, సంతోషమే. కానీ యాక్సిడెంట్లు జరిగి చనిపోయినప్పుడు ఇన్సూరెన్సు కవరేజ్ కావడం లేదు. రెండు వెహికల్స్ కొట్టుకున్నప్పుడు ఈ వెహికల్‌కీ ఇన్సూరెన్సు ఉండదు, ఆ వెహికల్‌కు ఇన్సూరెన్సు ఉండదు. కానీ చనిపోయిన వ్యక్తి కుటుంబ యజమాని అయినప్పుడు ప్రభుత్వం ఆదుకొనే ఆలోచన చేయమని నేను ఈ సందర్భంగా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.ఎస్.శైలజానాథ్(శింగనమల): అధ్యక్షా, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి సంఖ్యను చూసినప్పుడు చాలా భయమేస్తుంది. ఈ మధ్య జరిగిన దేశాల మధ్య యుద్ధాల్లో కూడా ఇంత మంది

చనిపోలేదు. కానీ నాకు ప్రధాన కారణంగా మెజారిటీ ఇన్సిడెంట్లలో ఆటో రిక్షాలు కనపడుతున్నాయి. నేను మంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను, కాలం చెల్లిన ఆటోలు, శిక్షణ లేని డ్రైవర్లు, ఓవర్ కెపాసిటీ అంటే 20, 25 మంది కూడా ఆటోల్లో ఇరుక్కుని వెళ్లే పరిస్థితి చూస్తున్నాం. ఇవి కారణమని మీరు గమనించారా? అంతే కాకుండా అన్ ఎవాయిడబుల్ పరిస్థితుల్లో యాక్సిడెంట్లు జరిగినప్పుడు ఆ ఆటో రిక్షా డ్రైవర్ల మీద, ఓనర్ల మీదే కాకుండా ఆ ఏరియాలో ఆపరేట్ చేసే అధికారుల బాధ్యతారాహిత్యాన్ని పరిగణనలోకి తీసుకొని అధికారులను కూడా బాధ్యులను చేసే అవకాశం ఉందా? అంతే కాకుండా ఎన్నిసార్లు చెప్పినా ఉదాహరణకు ఆటో రిక్షాలు హైవేల మీద పోకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనను ఉల్లంఘిస్తున్నారు. ఓవర్ స్పీడ్‌తో వెళుతూ కనీసం బ్రేక్ కూడా వేయరు. జీపుల్ని కూడా క్రాస్ చేసి వెళుతుంటారు. కనుక ఆ స్పీడ్ లిమిట్‌ను ఆటో రిక్షాల పైన ఇంపోజ్ చేసే అవకాశం ఉందా? మంత్రి గారిని తెలుప వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దేవినేని సుధీర్ రెడ్డి : సార్, రాష్ట్రంలో దాదాపు అన్ని రోడ్లు కూడా బాగుపడ్డాయి, రోడ్లు వైడెన్ అయ్యాయి, యాక్సిడెంట్లు కూడా తక్కువ జరుగుతున్నాయి. కానీ NH-9 మీద జరుగుతున్నన్ని యాక్సిడెంట్లు ఈ రాష్ట్రంలో వేరే హైవే మీద ఎక్కడా కూడా జరగడం లేదు. గత 15 రోజుల క్రితం NH-9 మీద ప్రశ్న వచ్చింది. కానీ సభలో గొడవ వల్ల ఆ ప్రశ్న రాకుండా పోయింది. మొన్ననే నల్గొండ దగ్గర యాక్సిడెంట్ అయితే ఆటోలో ఉన్న 9 మంది మహిళలు స్పాట్ డెడ్ అయ్యారు. అలాగే మా నియోజక వర్గంలో దిల్‌సుఖ్ నగర్, ఎల్‌బి నగర్ ప్రాంతమంతా NH-9 మీదనే ఉంది. అక్కడ డివైడర్ల మీద సరియైన రేడియమ్ స్టిక్కర్లు లేకపోవడం వలన, సైన్ బోర్డులు లేకపోవడం వలన రాత్రిపూట 12 గంటల తరువాత వచ్చే వాహనాలు చాలా స్పీడ్‌గా రావడం వలన యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. అలాగే రామకృష్ణాపురం వద్ద అంటే ఎల్‌బి నగర్ దగ్గర ఏదైతే రైతు బజార్ ఉందో దాని ఎదురుగా ఒక ప్లేసు ఉంది. అంటే 8 లేన్ రోడ్డు కోసం వదిలిన ప్లేసులో వారం రోజుల క్రితం అకస్మాత్తుగా రాత్రికి రాత్రే ఒక లారీ కాటా ఏర్పడింది. అది ఎవరి పర్మిషన్ తీసుకొని పెట్టారో తెలియదు. దాని వలన చాలా యాక్సిడెంట్లు అయ్యే అవకాశం ఉంది. దాని మీద చట్టపరమైన చర్యలు తీసుకొని దాన్ని మూయించే ఏర్పాటు చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి): సార్, గత మూడేళ్లలో యాక్సిడెంట్ల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. చనిపోయే వాళ్ల సంఖ్య పెరుగుతున్నది. వాస్తవంగా ఇది R & B, Health, Home ముగ్గురు మంత్రులకి సంబంధించినది. కానీ హోం మంత్రి గారిని ఆన్సర్ చేయమన్నారు. మేడమ్ గారి దృష్టికి నేను తీసుకు వచ్చేదేమంటే ట్రామా కేర్ సెంటర్లుండాలి. యాక్సిడెంట్ అయితే వెంటనే ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి ప్రత్యేకించి హైవేల మీద ట్రామా కేర్‌లు పెట్టండి. మహబూబ్ నగర్ జిల్లాలో మీటింగు జరిగినప్పుడు ముఖ్యమంత్రి గారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకు రావడం జరిగింది. రోడ్లు డెవలప్ చేస్తే సర్వీసు రోడ్లు లేకపోవడం..... మొన్న సిఎం గారి దృష్టికి కూడా మీటింగులో తీసుకు వెళ్లాము. యాక్సిడెంట్లు నిత్యకృత్యమయ్యాయి. దీనికి కారణం సైన్ బోర్డులు ఉండక పోవడం, విలేజెస్ అప్రోచ్ సరిగా చేయకపోవడం, ఆ తీసుకున్న ఏజెన్సీలు మధ్యలోనే పనులు వదిలి పెట్టడం ఇది ఒకటి, రెండవది ట్రామా కేర్ సెంటర్లను నెలకొల్పడం, మూడవది సిగ్నల్స్‌ను సరిగా నిర్వహించలేక పోవడం, ఇసుక లారీలను హైవేల మీద అనుమతించడం కూడా ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. పాత వెహికల్స్ కూడా ఇరెగ్యులర్‌గా హైవేల మీదకు రావడం ప్రమాదాలకు సంకేతం. ఒకప్పుడు బాంబే-పూనా కూడా ఇట్లానే ఉండేది. ఒక్కసారి స్టడీ చేయమని నేను కోరుతున్నాను. ముంబాయి-పూనా మధ్య రోడ్లు ఇంప్రూవ్ అయిన తరువాత యాక్సిడెంట్లు పెరిగితే సైంటిఫిక్ మెథడ్ వాళ్లు అడాప్ట్ చేశారు. నేను ఈ స్టాండింగ్ కమిటీలో పని చేశాను.

MR.SPEAKER : You give your valuable suggestions to the Minister…… You send it in writing………. All other Members who have got a problem in their Constituencies please send it to the Minister.

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, అడిగిన శాసన సభ్యులందరూ రోడ్లను గురించి అడగటం జరిగింది. ఇది నిజంగా ఆర్ అండ్ బి మినిస్టర్ గారికి ఇవ్వవలసిన ప్రశ్న ఒకటైతే, ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారికి సంబంధించింది కూడా ఇందులో అడగటం జరిగింది. రోడ్లకి సంబంధించి దాదాపుగా 1 లక్షా 96 వేల 191 కిలోమీటర్లు ఉన్నాయి. R & B కావచ్చు, నేషనల్ హైవేస్ కావచ్చు, పంచాయతీ రాజ్ రోడ్లు కావచ్చు. ఈ రోడ్లన్నింటి మీద యాక్సిడెంట్లు జరుగుతూ, ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందంటే నిజంగా బాధవేస్తుంది. దీనికి సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు మొదలు పెట్టింది. గాయపడిన వారిలో నాలుగో స్థానంలో, చనిపోయిన వారిలో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందంటే బాధ వేసింది. వీటికి సంబంధించి ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా R & B కి సంబంధించి ఈ ప్లేసెస్ కూడా ఐడెంటిఫై చేసి ముందే చెప్పడం జరిగింది. మొదటి దశ, రెండవ దశ పనులు మొదలు పెట్టడం జరిగింది. మొదటి దశలో 1011 రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్లేసెస్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. రూ.52 కోట్లతో వాటికి నివారణా చర్యలు కూడా చేపట్టడం జరిగింది. రెండవ దశలో 1188 రోడ్లు కూడా ఐడెంటిఫై చేయడం జరిగింది. వాటిని కూడా రూ.146 కోట్లతో నివారణా చర్యలు చేపట్టడం జరిగింది. మొత్తం రూ.438 కోట్లతో 2889 ప్లేసెస్‌ను ఐడెంటిఫై చేసి 2476 చోట్ల పూర్తి చేయడం జరిగింది. ఇంకా 413 పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా రోడ్లు ఒక్కటే కాదు, రోడ్డు యాక్సిడెంట్ జరుగకుండా చాలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనందరికీ తెలిసిన విషయమే. బస్సులు ఎక్కడంటే అక్కడ ఆపేయడం, లారీలు ఎక్కడంటే అక్కడ ఆపేయడం వలన కూడా బాగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి కాబట్టి కొన్ని చర్యలు చేపట్టడం జరిగింది. బస్సులు, లారీలు నిలపడానికి ట్రక్ టెర్మినల్స్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఈ మధ్యనే నిర్ణయం తీసుకొని అక్కడక్కడ ప్లేసెస్ కొన్ని ఐడెంటిఫై చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. పట్టణాల్లో గానీ, నగరాల్లో గానీ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయడం, సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ఒకటి. తరువాత పాఠశాల రోడ్డు కూడలి వద్ద జీబ్రా లైన్ల మీద నుండి దాటేలా మైకు ద్వారా ప్రచారం చేస్తున్నాము. గూడ్సు వాహనాల్లో ప్రయాణీకులను తరలించకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అతి వేగంతో ప్రయాణం చేస్తున్న వాళ్ల మీద కూడా చర్య తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వారిని గుర్తించేందుకు కూడా పోలీసులకు బ్రీత్ ఎనలైజర్స్‌ను అందుబాటులో ఉంచడం జరిగింది. ప్రమాదాలకు కారణమవుతున్న అతి వేగాన్ని నిరోధించేందుకు నిఘా కెమెరాలు, స్పీడ్ రాడార్ గన్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఓవర్ స్పీడ్, ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలను గుర్తించేందుకు వేగాన్ని పసిగట్టే యంత్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతకు ముందు చెప్పినట్లుగా ఆటో రిక్షాలను జాతీయ రహదారి మీద ప్రయాణించ నీయకుండా పోలీసులకు రవాణా శాఖాధికారులు కూడా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించటం జరిగింది. సరుకు రవాణా చేసే భారీ వాహనాలతో పాటు రోడ్డు డివైడర్ల పైన కూడా రిఫ్లెక్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. తరచూ ప్రమాదాలకు కారణమవుతున్న డ్రైవర్లను కూడా గుర్తించి వారి లైసెన్సు కూడా రద్దు చేయడం జరుగుతుంది. ప్రమాదాలకు హేతువవుతున్న వంపు మార్గాలలో ప్రధాన కూడళ్ల వద్ద కూడా ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ మార్కింగ్, రేడియమ్ పెయింట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. సెల్‌ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారి మీద కూడా కేసులను బుక్ చేయడం జరుగుతుంది. సరుకు రవాణా చేసే వాహనాల్లో ప్రయాణీకులను తీసుకు

వెళ్లకుండా ఓవర్‌లోడ్ ను నివారించేందుకు వాహనాల తనిఖీలను కూడా ముమ్మరం చేయడం జరుగుతుంది. అయితే ఇవి అన్ని డిపార్టుమెంట్లకు సంబంధించిన అధికారులు కలిసి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఇటు R & B గానీ, పంచాయతీరాజ్ గానీ, నేషనల్ హైవేస్ గానీ, ఎక్సైజ్ గానీ, పోలీస్ డిపార్టుమెంటు గానీ, ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంటు గానీ అందరూ కలిపి ఆ జిల్లాలో ఎక్కడెక్కడ వంపులు ఉన్నాయి, ఎక్కడెక్కడ సెట్ చేయాలనేది ఎక్కడ కారణమవుతున్నదనేది పోలీస్ శాఖ చెప్పడం అక్కడ సెట్ చేయడానికి అవకాశం ఉన్న అధికారులందరూ చర్య తీసుకోవలసిన అవసరం ఉంది కాబట్టి ఒక కమిటీ వేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లాల్లో, పట్టణాల్లో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలకు వైస్ ఛైర్మన్‌గా సంబంధిత ఎస్పీ లేదా డీసీపీలు వ్యవహరిస్తారు. ఈ కమిటీ రవాణా శాఖ, ఎపిఎస్ ఆర్టీసీ, రోడ్లు మరియు భవనాల శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులతో తరచూ సమావేశాలను ఏర్పాటు చేయడం ఇంజనీరింగ్ డిపార్టుమెంట్లతో డిఫెక్ట్స్ ఏమన్నా ఉంటే వాటిని సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఆ విధంగా జిల్లాల్లో ఎక్కడన్నా గౌరవ శాసన సభ్యులు చెప్పిన స్పాట్స్ ఏవైతే ఉన్నాయో అవి వెంటనే కలెక్టర్ నోటీస్‌కు తీసుకు వెళ్లినా కూడా వాటిని రెక్టిఫై చేసి ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఏర్పడుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.11.10

## సాలూరు నియోజకవర్గంలో ఆర్ & బి అతిథి గృహం

ప్రశ్న నెం.185(1520)

శ్రీ పీడిక రాజన్న దొర (సాలూరు) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విజయనగరం జిల్లా, సాలూరు నియోజక వర్గంలో ఆర్ & బి గెస్ట్‌హౌస్‌ని నిర్మించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి ) :**

అ ) లేదండీ

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ పీడిక రాజన్న దొరః అధ్యక్షా, రాష్ట్రంలో విజయనగరం బాగా వెనుకబడిన జిల్లా. దాంట్లో మా సాలూరు నియోజకవర్గం గిరిజన ప్రాంతానికి సంబంధించినది. అంతే కాకుండా, సాలూరు మూడు రాష్ట్రాలకు ముఖద్వారం. మంత్రులు, అధికారులు విఐపిలు మధ్య ప్రదేశ్ వెళ్లడానికి సాలూరు మీదుగా వెళుతుంటారు. అటువంటి చోట కనీసం ఆర్ & బి గెస్ట్ హౌస్ లేకపోతే అక్కడికి వచ్చిన అధికారులు అంటే ముఖ్యమంత్రి గాని, మంత్రులు గాని ఎవరైనా అక్కడ అరగంట సేపు ఉండి సమీక్షా సమావేశాలు నిర్వహించాలన్నా చాలా ఇబ్బందికరంగా ఉన్నది. మా జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కూడా చాలా పురాతనమైన భవనం, ఒకటి రెండు రూములు తప్ప పూర్తిగా శిథిలావస్థలో ఉన్నది. కాబట్టి, ప్రాధాన్యతాంశాలను మరియు గిరిజనేతరులను దృష్టిలో పెట్టుకుని నేషనల్ హైవేకు దగ్గరగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ను ఎంతకాలంలో నిర్మిస్తారో మంత్రిగారు చెప్పాలి, అంతే కాకుండా విజయనగర్ జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ను రెనవేట్ చేస్తారా లేదంటే క్రొత్తగా భవనం నిర్మిస్తారా అనేది గౌరవ మంత్రిగారు తమరి ద్వారా తెలియజేయాలని కోరుతున్నారు.

శ్రీమతి పి. రాజేశ్వరీ దేవిః అధ్యక్షా, గన్నవరం నియోజక వర్గంలో నాలుగు మండలాలున్నాయి. నాలుగు మండలాలకు కలిపి గన్నవరం హెడ్‌క్వార్టర్‌లోనే ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ ఉన్నది. అది పూర్తిగా శిథిలావస్థలో ఉన్నది. నియోజక వర్గంలోని అధికారులు, నాయకులు ఎవరు అక్కడికి వచ్చినా పది నిమిషాలు కూర్చోవడానికి గాని విశ్రాంతి తీసుకోవడానికి గాని ఒక గెస్ట్‌హౌస్ లేదు. అందువల్ల నా నియోజక వర్గంలో కూడా ఒక గెస్ట్ హౌస్‌ను కట్టించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దు కృష్ణను నాయుడు(మైకు లేకుండా): అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER: It is about Srikakulam District.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, విజయనగరం జిల్లా సాలూరు నియోజక వర్గంలో ఉన్న గెస్ట్ హౌస్ ఆర్ అండ్ బి కి సంబంధించింది కాదు. ఈ గెస్ట్ హౌస్ మెయింటెనెన్స్‌ను కాకినాడ ఆర్ అండ్ బి, NH డివిజన్ వారు నిర్వహిస్తున్నారు. ఇది 182.65 Sq. Metres plinth area కలిగి 70.72 ఎకరాలలో ఉన్నది. ఇది శిథిలావస్థలో ఉన్న మాట వాస్తవం. నేషనల్ హైవేలకు సంబంధించిన సుమారు 45 గెస్ట్ హౌస్‌ల మెయింటెనెన్స్‌ను ఆర్ అండ్ బి శాఖకు అప్పగించడానికి ఆర్ అండ్ బి నిబంధనల ప్రకారం ఓనర్‌షిప్ కోసం ప్రతిపాదనలను కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ వారికి పంపించడం జరిగింది. వారి నుండి సమాధానం రావలసి ఉన్నది. వారి నుండి ఆర్ అండ్ బి శాఖకు ఓనర్‌షిప్ లభిస్తే మొత్తం 45 గెస్ట్‌హౌస్‌ల మెయింటెనెన్స్, రీ కన్‌స్ట్రక్షన్స్, రెనోవేషన్స్ చేపట్టడం జరుగుతుంది. NHC లకు సంబంధించిన 45 గెస్ట్‌హౌస్‌ల మెయింటెనెన్స్, రెనోవేషన్స్, రిపేర్స్ చేయడానికి రూ.10 కోట్లు అవసరమవుతాయని అంచనా వేయడం జరిగింది. రాష్ట్రంలో ఆర్ అండ్ బి కి సంబంధించిన గెస్ట్‌హౌస్‌లు 318 ఉన్నాయి. వీటికి కావలసిన నీరు, విద్యుత్తు సంవత్సరానికి రూ.65 లక్షలు ఖర్చు చేస్తున్నాము. ఆర్ అండ్ బికి సంబంధించిన 318 గెస్ట్‌హౌస్‌ల సర్వీసులను కేర్ టేకర్ వంటి నిర్వహణకు రూ.10 కోట్లు అవసరమవుతాయని అంచనా వేయడం జరిగింది.

సభ్యులు రాజేశ్వరీ గారు అడిగిన గన్నవరంలో ఆర్ అండ్ బికి సంబంధించిన గెస్ట్‌హౌస్ నిర్మాణానికి సంబంధించిన రిక్వెస్ట్‌ను కూడా పరిశీలించడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 29 కొత్త గెస్ట్‌హౌస్‌లను నిర్మిస్తున్నాము. దాంట్లో మొత్తం నాలుగు గెస్ట్‌హౌస్‌లను పూర్తి చేశాము, మిగిలిన 25 గెస్ట్‌హౌస్‌లు పురోగతిలో ఉన్నాయి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడుః అధ్యక్షా, చిత్తూరు హెడ్‌క్వార్టర్స్‌లో పురాతనమైన గెస్ట్‌హౌస్ ఉన్నది. అది సరిపోవడం లేదు. అదే గెస్ట్‌హౌస్ ప్రక్కన ఇంకొకటి నిర్మాణం చేస్తున్నారు కాని దానికి డబ్బులు సరిపోక మధ్యలోనే నిర్మాణం ఆపివేశారు. నగిరి తిరుపతి మరియు చెన్నై మధ్యలో నేషనల్ హైవే మీద ఉన్నది. నగిరి కాన్‌స్టిట్యూయెన్సీ హెడ్‌క్వార్టరు మరియు మునిసిపాలిటి అయినా కూడా చిన్న గెస్ట్‌హౌస్ కూడా లేదు. అందువల్ల నగిరిలో కూడా గెస్ట్‌హౌస్ కోసం ప్రతిపాదన ఏమైనా ఉన్నదా అని మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని కన్‌సిడర్ చేయండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలించి వీలున్నంత వరకు చర్యలు చేపట్టడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ జి. వీరశివారెడ్డి(కమలాపురం)ః అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కువ నియోజకవర్గాలలో ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లు లేవు. ప్రతి నియోజక వర్గంలో ఒక గెస్ట్‌హౌస్‌ను కట్టించే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉన్నదా, ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ లేని నియోజక వర్గాలకు ప్రాధాన్యతనిచ్చి గెస్ట్‌హౌస్‌లు కట్టించే విధంగా ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతున్నదా అనే విషయాలను తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జె. జగన్నాయుడు(పలాస)ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో పలాస అనే నియోజక వర్గం కొత్తగా ఏర్పడింది. అక్కడ ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ ఉన్నది కాని పూర్తి శిథిలావస్థలో ఉన్నది. పలాస అనేది శ్రీకాకుళం జిల్లాకే మెయిన్ సెంటర్. అక్కడికి అనేక మంది ముఖ్యమైన విఐపిలు వచ్చిపోతుంటారు. అందువల్ల శిథిలావస్థలో ఉన్న గెస్ట్‌హౌస్‌ను మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తీసుకరావాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః అధ్యక్షా, ఇప్పటి వరకు ప్రతి నియోజకవర్గంలో ఒక గెస్ట్‌హౌస్ కట్టాలనే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏమీ లేదు. అటువంటి ప్రతిపాదన వచ్చినప్పుడు అవసరమైనచోట గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం చేపడతాము.

మిస్టర్ స్పీకర్ః సభ్యులు అడిగిన వాటి గురించి ఎగ్జామిన్ చేయండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః సరే సార్.

ప్రశ్న నెం.186(1363)
ప్రశ్న నెం.187(1925)

MR.SPEAKER:Question No. 1861(363) postponed at the request of the Member.

Question No. 187(1925) postponed at the request of the Member.

Question No.187(1999) Minister for Information and Tourism.

## అనంతగిరి సందర్శకులకు సౌకర్యాలు

ప్రశ్న నెం . 188 (1999)

శ్రీ పి. మహేంధర్ రెడ్డి (తాండూరు) – గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ ) రాష్ట్రంలో క్రొత్తగా ఏర్పాటు చేస్తున్న పర్యాటక కేంద్రాలు ఎన్ని ;
ఆ) అనంతగిరి పర్యాటక కేంద్రం పనులను ఎప్పటిలోగా పూర్తిచేయడమవుతుంది;
ఇ) సందర్శకులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఏమిటి ?

**సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి (శ్రీమతి జె. గీత ):**

అ ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ 31 క్రొత్త పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది.
ఆ ) 2010, మే చివరి నాటికి పనులు పూర్తవుతాయి.

ఇ ) సందర్శకులకు ఈ క్రింద తెలియజేసిన పర్యాటక సౌకర్యాలను సమకూర్చడమవుతున్నది.

- ఎంట్రిప్లాజా
- పర్యాటక వసతులు
- రెస్టారెంటు
- 36 గదుల వసతి
- పరిపాలన బ్లాకు
- రంగ స్థలం
- ఆయుర్వేదం, యోగా కేంద్రం
- కాన్ఫరెన్స్ హాల్, విందు హాలు
- ఈత కొలను, వ్యాయామశాల
- సాహసకృత్య కేంద్రం (Adventure activity centres)
- వ్యూ టవర్లు
- ప్రకృతి దృశ్యం (land scaping)

శ్రీ పి. మహేందర్ రెడ్డిః అధ్యక్షా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రాష్ట్రంలో 31 పర్యాటక కేంద్రాలు వచ్చాయని మంత్రిగారు చెబుతున్నారు. దానికి డబ్బు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత ఖర్చు పెట్టింది, ఎక్కడెక్కడ ఖర్చు పెట్టిందనేది మంత్రిగారు తమరి ద్వారా చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా హైదరాబాదు నగరానికి అరవై కిలో మీటర్ల దూరంలో అనంతగిరి ఉన్నది. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు అప్పట్లో రూ.30 కోట్లతో అనంతగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాని ఇప్పటి వరకు అక్కడ ఒక గెస్ట్‌హౌస్ మాత్రమే నిర్మించడం జరిగింది. ఇంకా కొన్ని విషయాలను మంత్రిగారు చదివి వినిపించారు. వాటిని ప్రభుత్వం ద్వారా మెయింటెయిన్ చేస్తారా లేదంటే ప్రైవేటుగా చేస్తారా అనేది చెప్పాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అనంతగిరిని పర్యాటక కేంద్రంగా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇప్పటి వరకు ఎంత డబ్బు ఖర్చు చేశారు, ఇంకా ఎంత ఖర్చు చేయబోతున్నారనేది చెప్పాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

MR.SPEAKER: Minister Garu only about Ananthagiri.

ఉ.11.20

డా.జె.గీత: సార్, ఆయనకు అవసరమైతే రాష్ట్రంలోని వివిధ ప్రముఖ ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టినటువంటి 31 పర్యాటక శాఖ చేపట్టినటువంటి ప్రాజెక్టుల గురించిన వివరాలను సభలో చదివి వినిపించమంటే వినిపిస్తాను. పూర్తి వివరాలు నా దగ్గర వున్నాయి లేదా వారికి పంపించమంటే కూడా నేను పంపేందుకు సిద్ధంగా వున్నాను.

మిస్టర్ స్పీకర్: వివరాలు పంపించండి.

డా.జె.గీత: అక్కడి నుంచి వారు వద్దంటున్నారు సార్.

అనంతగిరి విషయంలో నిజంగానే దివంగత ముఖ్యమంత్రి గారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి చలువే. వారు చేపట్టినటువంటి పాదయాత్రలో ఆ ప్రదేశాన్ని చూసి, ఆ ప్రదేశాన్ని గుర్తించి, ఎంతో అందమైనటువంటి ప్రదేశమది అని గుర్తించి అభివృద్ధి చేసేందుకు ఎంతగానో కృషి చేశారనడంలో ఎటువంటి సందేహం లేదు. గత చరిత్ర మనకు బాగా గుర్తు సార్. నిజాం కాలంలో కూడా నిజాం రాజులు ఆ ప్రదేశాన్ని సందర్శించేవారు. అక్కడ ఒక పురాతనమైనటువంటి అనంతపద్మనాభస్వామి వారి దేవాలయాన్ని పూర్వం వారే నిర్మించారు. పూర్వం నుంచి ఇప్పటికి అక్కడే వున్న ఒక టి.బి. సెంటర్ అందుబాటులో వుంది. చాలా మందికి అక్కడకు వెళ్లితే ఆరోగ్యం కుదుటపడుతుందనేటటువంటి, మెరుగుపడుతుందనేటటువంటి ఉద్దేశంతో ఆ ప్రాంతాన్ని ఎంపికచేసుకోవడం జరిగింది.

అక్కడ భూమిని రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి మా శాఖకు హ్యాండ్ ఓవర్ చేయడం జరిగింది. టోటల్‌గా 213 ఎకరాల భూమి మా శాఖ ఆధీనంలో వుంది. ఇందులో ప్రభుత్వం మూడు ప్రాజెక్టులను నిర్మించాలని

అనుకొంది. మొదటిది - టూరిస్ట్ ఫెసిలిటీస్, రెండవది - ఎకొ అడ్వంచర్ సెంటర్, అలాగే ఇప్పుడు నిర్మించిన టువంటి ఎకొ జంగల్ సెంటర్. There are three components to this whole project.

మొదటిది, ఎకొ అండ్ అడ్వంచర్ రిసార్ట్ సెంటర్ నిర్మాణానికి ఆరు కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నాం. దీని విస్తీర్ణం మూడు ఎకరాలు. మూడు ఎకరాలను మా శాఖ తీసుకుని ఈ ప్రాజెక్టును నిర్మించడం జరుగుతోంది. ఇక్కడ ఒక పాత ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ వుండేది. దాన్ని మా శాఖకు హ్యాండ్ ఓవర్ చేసిన తరువాత మేము దాన్ని కూల్చేసి, అక్కడే దీన్ని నిర్మించడం జరుగుతోంది. వాటికి సంబంధించిన పూర్తి వివరాలు నా వద్ద అందుబాటులో వున్నాయి. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ఏ విధంగా ప్రభుత్వం ద్వారా జరుగుతున్నాయనేటటువంటి వివరాలు కూడా నా వద్ద వున్నాయని, వాటిని గౌరవ సభ్యులకు పంపడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు, శ్రీ మహేందర్‌రెడ్డి గారికి ఇంకొక సంతోషకరమైన విషయమేమిటంటే, చేపట్టినటువంటి ఆ ప్రాజెక్టును ఈ సంవత్సరం మే మాసంలో పూర్తిచేసి, ఆ ప్రాజెక్టును గౌరవనీయులైన డా.కె.రోశయ్య గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించబోతున్నాం. వారి జిల్లాకు సంబంధించిన కార్యక్రమం కాబట్టి, ఆ కార్యక్రమానికి జిల్లా మంత్రిగారితోపాటు గౌరవ సభ్యుడు, శ్రీ మహేందర్ రెడ్డి గారిని కూడా ఆహ్వానించడం జరుగుతుందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

అలాగే, శ్రీ అనంతపద్మనాభస్వామి వారి దేవాలయం, This is the second component Sir. ఈ సెకండ్ కాంపోనెంట్ అయినటువంటి శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.51.00 లక్షలు ఖర్చుచేస్తుందీ ప్రభుత్వం. అభివృద్ధి పనులు దాదాపుగా పూర్తయినాయి. త్వరలోనే ఈ దేవాలయాన్ని కూడా మే మాసంలోనే ప్రారంభోత్సవం చేయబోతున్నాం, అతిత్వరలోనే సందర్శకులకు అందుబాటులోకి తీసుకురాబోతున్నాం.

మూడవ కాంపోనెంట్ ఏమిటంటే, ఎకొ జంగల్ క్యాంప్ - ఇది రెండొందల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వుంది. అక్కడ అద్భుతమైనటువంటి, preserving the trees, చెట్లను నరికివేయకుండా, ఒక మంచి ప్రపోజల్స్‌తో నిర్మాణం చేపట్టి, అది ఆరు కోట్ల రూపాయల ప్రాజెక్టు. అందులో ఐదు కోట్ల రూపాయలు భారత ప్రభుత్వం, మరొక కోటి రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరించేటటువంటి ప్రాజెక్టు. ఒక మంచి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రపోజల్‌ను కేంద్ర ప్రభుత్వ అనుమతి కొరకు ఇప్పటికే పంపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి సెంట్రల్ గవర్నమెంట్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ Government of India, under the Department of Culture ద్వారా ఇస్తారు. త్వరలోనే వస్తుందనే చాలా గట్టి నమ్మకం ప్రభుత్వానికి వుంది. These are the details of projects.

## గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా

ప్రశ్న నెం: 189 (1686)

శ్రీ జూలకంటి రంగారెడ్డి – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో త్రాగునీటి కొరత గురించి ప్రభుత్వానికి తెలుసా; అయితే ప్రజల ఇబ్బందులను నివారించడానికి ఏవేని ఏర్పాట్లు చేయడమయిందా;

ఆ) ఇందు నిమిత్తం ఏవేని ప్రత్యేక కేటాయింపును చేయడమయిందా?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సమాధానం (శ్రీ పినిపే విశ్వరూపు):**

అ) అవునండి.

ఆ) త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి 114 జనావాసాలలో త్రాగునీటిని రవాణా చేయడమవు తున్నది, 120 జనావాసాలలో ప్రయివేటు వ్యవసాయ వనరులను అద్దెకు తీసుకోవడమయింది.

* * *

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, దాదాపుగా రాష్ట్రం మొత్తంలో వున్న మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించడమనేది జరిగింది. ఇప్పటికే వేసవి కాలం ప్రారంభమైన విషయం మనకందరికి తెలుసు. విపరీతంగా ఎండలు మొదలయ్యాయి. ఇప్పటికే భూగర్భజలాలు అడుగంటిపోయాయి.

ఇప్పుడు రాష్ట్రంలో మంచినీళ్ల బొర్లు ఎన్ని వున్నాయి, వాటిలో ఎన్ని పనిచేస్తున్నాయి, ఎన్ని బొర్లు పనిచేయడం లేదు, వాటి వివరాలకు సంబంధించి ప్రభుత్వం వద్ద ఏమైన సమాచారం వుందా, లేదా అని నేను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అదేవిధంగా ఈరోజు ప్రభుత్వం కొన్ని ప్రాజెక్టులను మంజూరు చేసింది.

ఒక నల్లగొండ జిల్లాలోనే ప్రభుత్వం 20 ప్రాజెక్టులను మంజూరు చేసింది. రూ.207.70 కోట్ల నిధులను ఆ ప్రాజెక్టులకు కేటాయించి, రూ.108.70 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మొత్తం 396 గ్రామాలను కవర్ చేశారు, ఇంకొ 600 గ్రామాల్లో ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ అయినటువంటి గ్రామాలున్నాయి. రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలో ఈ ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్, ఫ్లోరిన్ శాతం ఎక్కువగా అయినటువంటి గ్రామాలున్నాయి. దానికి తగిన ప్రాధాన్యతనిచ్చి పనులను పూర్తిచేస్తామని ప్రభుత్వం గతంలో చెప్పింది. ఇప్పటికి సగం గ్రామాల ప్రజలకైనా త్రాగునీరు అందించడంలేదు. ప్రభుత్వం ద్వారా మంజూరైనటువంటి ప్రాజెక్టులకు నిధులను విడుదల చేయలేదు. కాబట్టి, మంజూరైన కొన్ని ప్రాజెక్టుల్లో పనులు నడవడం లేదు. మంజూరైన ప్రాజెక్టుల్లో కొన్ని ఇంతవరకు ప్రారంభం కాలేదు. ఎక్కడి ప్రాజెక్టులు అక్కడనే నిలిచిపోయాయి. మా జిల్లా అయిన నల్లగొండ జిల్లాకు సంబంధించి, ఇప్పటికి త్రాగునీటి సమస్యవల్లనే, ఫ్లోరిన్ వాటర్‌ను ప్రజలు త్రాగడం వల్ల వాళ్లకు నడుములు పడిపోతున్నాయి, మోకాళ్లు వంకర తిరుగుతున్నాయి, తరువాత ప్రజలు వికలాంగులుగా తయారవుతున్నారు. భయంకరమైనటువంటి పరిస్థితి జిల్లాలో వుంది. రాబోయే ఈ రెండు, మూడు మాసాల కాలంలో మరింత మంచినీటి ఎద్దడనేది రాష్ట్రం మొత్తంలో మరీ ముఖ్యంగా వెనుకబడినటువంటి ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. రాష్ట్రంలో మంచినీటి ఎద్దడిని నివారించడానికి, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏ రకంగా ఆలోచిస్తోంది నిర్దిష్టంగా, ఏ రకమైనటువంటి చర్యలు చేపట్టి ఈ సమస్యను పరిష్కరిస్తోందో తెలియజేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ వి.యం. అబ్రహాము(అలంపూరు): అధ్యక్షా, మీద్వారా గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారిని నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఈ మధ్యే సంభవించినటువంటి వరదలకు గురైనటువంటి ప్రాంతం మా అలంపూర్ నియోజకవర్గం. అదేవిధంగా కరువుకు గురై, చాలా వెనుకబడినటువంటి ప్రాంతం మాది. అక్కడ

రూరల్ వాటర్ సప్లై చేయడానికి ఎంత మంది అసిస్టెంట్ ఇంజనీర్లు వున్నారు, తరువాత రూరల్ వాటర్ సప్లై సక్రమంగా జరుగుతోందా? మొన్నటి వరదలల్లో వున్నటువంటి వాటిలో చాలా బొర్లు నీటి ప్రవాహానికి కొట్టుకొనిపోయినాయి. వాటిని రెస్టోర్ చేయడానికి కావల్సిన అసిస్టెంట్ ఇంజనీర్లే అక్కడ అందుబాటులో లేకపోతే ప్రజలకు త్రాగు నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందనే విషయానికి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను.

తరువాత ఇంకో విషయం నా నియోజకవర్గంలోని ఐజ మండలం చాలా పెద్దది. అక్కడ వాటర్ సప్లై లేదు. వేసవికాలం మొదలైన కారణంగా బొర్లు అన్ని అడుగంటిపోయినాయి. అక్కడ అధికారులు సర్ఫేస్ వాటర్ అంటే నీటిని ట్యాంకుల ద్వారా సప్లై చేస్తున్నారు. అది కూడా సక్రమంగా లేదు. దయచేసి అలంపూర్ నియోజకవర్గానికి అసిస్టెంట్ ఇంజనీర్లను పంపవలసివుంది. అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గంలో రూరల్ వాటర్ సప్లై చేయడం ద్వారా గ్రామాల్లోని త్రాగునీటిసమస్యను పరిష్కరించాల్సిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య(సత్తుపల్లి): అధ్యక్షా, ప్రభుత్వం స్లాట్ పద్ధతి ద్వారా కొన్ని స్కీమ్స్‌ను మంజూరు చేసింది. ఆ యొక్క స్లాట్ పద్ధతిన మంజూరు చేసినటువంటి పనులకు వెంటనే నిధులను విడుదలచేసి, మంచి నీటి కొరత వున్న గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సి వుంది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో, ఖమ్మం పట్టణానికి ఆనుకుని వున్న ఖమ్మం అర్బన్ మండలంగానీ, ఏజెన్సీ మండలాల్లో గత ఇరవై రోజుల నుంచే మంచినీటి సమస్య వున్న కారణాన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. కాబట్టి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో వున్నటువంటి చెరువులు,కుంటల్లో నీటిని నింపేందు కోసం ప్రభుత్వం ఇప్పటి నుంచే తగు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో మొదటిసారిగా వర్షాలు లేక తీవ్రమైన నీటి కొరత వుంది. అందుకనే, దానికి సంబంధించి ఏజెన్సీ ఏరియాల్లో కూడా ఇప్పుడు కొన్ని చోట్ల బొర్లు వేయడానికి అవకాశం లేకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ ఏజెన్సీ ఏరియాల్లో కనీసం ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరఫరా చేయడానికి కూడా మంచినీరు అక్కడ లభ్యం అయ్యే పరిస్థితి లేదు. అందుకే, ప్రత్యేకంగా గ్రామీణ మంచినీటి సరఫరా క్రింద జిల్లాల వారీగా రివ్యూ చేసి, ఎక్కడైతే మంచినీటి కొరత వుందో అక్కడ ఆ కొరతను తీర్చేటట్టుగా చర్యలు తీసుకోవాలి అదేవిధంగా వున్న వనరులను ఉపయోగించుకునేందుకు నాగార్జునసాగర్ డ్యామ్ ద్వారా నీటిని ఆ చుట్టుప్రక్కల వున్న చెరువులు,కుంటలను నీటితో నింపే విధంగా ఒక కార్యా చరణ ప్రణాళికను ప్రభుత్వం రూపొందించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అన్నా రాంబాబు(గిద్దలూరు): అధ్యక్షా, ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం అలాగే పశ్చిమ ప్రకాశం జిల్లా అప్ ల్యాండ్ ఏరియాలో ఎలాంటి జీవనదులు గానీ, కాలువలు గానీ లేవు. అక్కడ ప్రజలు త్రాగునీటికి కేవలం వర్షాధారంపై ఆధారపడాల్సినటువంటి పరిస్థితి. ~~ఈనాటి~~ వర్షాభావం వల్ల, భూమిలో నీరు ఇంకిపోవడం మరియు వున్న బొర్లల్లో కూడా నీరు ఇంకిపోతున్నటువంటి పరిస్థితి వల్ల బొర్లలో నీరు రావడం లేదు. బొర్లను రీడ్రిల్లింగ్ చేసుకోమని ప్రభుత్వాధికారులు చెబుతున్నారు. లేకుంటే ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా నీటిని అందిస్తామని ప్రభుత్వాధికారులు ప్రజలకు చెబుతున్నారు. ట్రాన్స్‌పోర్టేషన్‌కేమో విద్యుత్‌కోత, పవర్ సమస్య వుంది. రీడ్రిల్లింగ్ చేసుకోవడానికేమో వచ్చేటటువంటి బోర్ ఓనర్స్ లేరు. కాబట్టి, అక్కడ ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేసేందుకు, ఆ సమస్యను తీర్చేందుకై మాకు క్రొత్త బొర్లు వేసుకునేందుకు సాంక్షన్స్ ఇచ్చి, ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి త్రాగునీటి సమస్య లేకుండా చూడాల్సిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గొల్ల బాబురావు(పాయకరావుపేట): అధ్యక్షా, మా పాయకరావుపేట నియోజకవర్గం నిజంగా చెప్పాలంటే డ్రింకింగ్ వాటర్ ఆల్‌మోస్ట్ 120 గ్రామాల్లో చాలా విపరీతంగా వుంది. ఈమధ్యకాలంలో వరల్డ్ ఎయిడెడ్ ప్రాజెక్టు వచ్చిందని చెబుతున్నారు. ఈ యొక్క వరల్డ్ ఎయిడెడ్ ప్రాజెక్టులో కొంత కంట్రిబ్యూషన్ కట్టాలని కూడా చెబుతున్నారు. మా నియోజకవర్గ ప్రజలు పేదవారు. కాబట్టి దాని నుంచి, త్రాగునీటి కొరకు మా నియోజకవర్గానికి సంబంధించి సడలింపు ఇవ్వవలసిందిగా మీద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రాజేశ్వర్ రెడ్డి(మహబూబ్‌నగర్): అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా 250 కిలోమీటర్లు నదీపరివాహక ప్రాంతమైనప్పటికి, మైదాన ప్రాంతం కాబట్టి ప్రజలు త్రాగునీటికి పూర్తిగా బోర్లపైన ఆధారపడాల్సినటువంటి పరిస్థితి వుంటుది. ఎండకాలంలో ప్రజాప్రతినిధులు గ్రామాలకు వెళ్లాలంటే కూడా, త్రాగునీటి సమస్యవల్ల వెళ్లేందుకు కష్టమైన పరిస్థితి వుంది. ఈమధ్యనే వచ్చిన వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని భూమిలో కొంత నీరు వుంది. కాబట్టి రూరల్ వాటర్ సప్లై ద్వారా, జిల్లాలోని గ్రామాల్లో కనుక బోర్లు వేసి, పైప్‌లైన్ల ద్వారా నీటిని గ్రామాల్లో వున్నటువంటి ట్యాంకులను నింపినట్లైతే, సమస్య కొంతవరకు పరిష్కారం కావచ్చు.

ఉ.11. 30

అధ్యక్షా, ఎండా కాలంలో నాయకులు ఊళ్లకు వెళ్లాంటే త్రాగునీటి సమస్య వలన కష్టమైన పరిస్థితి ఉంటుంది. ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మొన్న వచ్చిన ఫ్లడ్స్‌తో కొంత నీరు ఉన్నది. ఇప్పుడే బోర్లు వేసి, అక్కడక్కడ కొన్ని పైపు లైన్స్ వేసి ఉన్న ట్యాంకులకు నీరు అందించినట్లైతే కొంత డబ్బుతో almost దాదాపు గ్రామాలన్ని కవర్ అవుతాయని నేను మనవి చేస్తున్నాను. ఖచ్చితంగా ఇప్పుడే డబ్బు ఖర్చు పెట్టినట్లైతే ఎండ కాలంలో ఈ కష్టాలు ఉండవని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రాములు(అచ్చంపేట): అధ్యక్షా, కొత్తట బోర్లు వేయడం లేదు, నీటి సరఫరా చేయడం లేదు. దయచేసి ఏదైనా ఒకటి ప్రభుత్వం చేయాలి. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న బోర్లను రిపేర్ చేయడానికి ఎవరూ కూడా సిద్ధంగా లేరు. ఆ పనిని త్వరితగతిన పూర్తి చేయాలి. మా మహబూబ్ నగర్ జిల్లా రామన్‌పాడ్ నీటి పథకానికి రూ 63 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అచ్చంపేట నియోజక వర్గానికి సంబంధించిన పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఎప్పటిలోగా ఆ పనులు పూర్తి చేసి త్రాగునీటి సౌకర్యం కల్పిస్తారు? అదేవిధంగా గిరిజన ప్రాంతాలలో పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. అడవి ప్రాంతంలో ఉన్న గిరిజనులకు బోర్ల ద్వారా తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలి. అచ్చంపేట నియోజక వర్గంలోని ఆరు మండలాలకు ఒక డి.ఈ., ఉన్నారు, ఏ.ఈ.,లు మాత్రం లేరు. ఏ.ఈ.,లు లేకపోతే ఎట్లా పనులు చేస్తారో గౌరవ మంత్రి గారు ఒకసారి ఆలోచించాలి. దీనికి తోడు కరెంటు కొరత ఉంది. ఆ నీటి సరఫరా ఇచ్చేటటువంటి సమయాలలో కరెంట్ ఉండే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ వై. శ్రీనివాసరావు(గురజాల): అధ్యక్షా, గుంటూరు జిల్లాలోని పల్నాడు చాలా వెనుకబడిన ప్రాంతం. దానిలో గురజాల నియోజక వర్గంలో మంచి నీటి కొరత చాలా తీవ్రంగా ఉన్నది. బోర్లు అన్ని కూడా ఇప్పటికే ఎండిపోయి ఉన్నాయి. ఈ నెలలో బుగ్గబాయి రిజర్వాయర్ నుంచి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను కూడా నింపవల్సి ఉంది. అదేవిధంగా బుగ్గబాయి రిజర్వాయర్ నుంచి గురజాలకు రూ. 6 కోట్లతో ఒక స్కీమ్‌ను

ప్రతిపాదన చేసి ఇప్పటికి 11 సార్లు టెండరుకు పిలించారు. 11 వ సారి కూడా టెండరులో ఎవరూ participate చేయలేదు. దానికి వెంటనే పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గుంటూరు జిల్లాలో అనేక గ్రామాలలో ఇప్పటికి కూడా మంచినీటి సరఫరా స్కీమ్స్ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బోర్‌వెల్స్ అడిగితే మాత్రం ప్రభుత్వం బోర్‌వెల్స్‌కు పర్మిషన్ లేదని చెబుతున్నారు. లయన్స్ క్లబ్ రోటరీ వాళ్లు వేస్తే మాత్రం పర్మిషన్ ఇస్తున్నారు. ప్రభుత్వాన్ని నిధులు కావాలని అడిగితే బోర్‌వెల్స్‌కు పర్మిషన్ లేదని స్పష్టంగా చెబుతున్నారు. కనుక లయన్స్ క్లబ్ రోటరీ క్లబ్స్‌కు అనుమతి ఇచ్చినప్పుడు ప్రభుత్వం కూడా కొన్ని నిధులు బోర్‌వెల్స్‌కు కేటాయించి మంచి నీటి సరఫరా పథకం లేనటువంటి గ్రామాలకు ఇవ్వాలని మేము కోరుతున్నాం. ప్రత్యేకించి చిలుకలూరిపేటలోని అనేక గ్రామాలలో ట్యాంక్స్ ఉన్నాయి, పైపు లైన్ సిస్టమ్ లేదు. ఒగ్గేరు వాగు ద్వారా కొన్ని గ్రామాలకు నీళ్లు నింపవల్సిన అవసరం ఉంది. నాగార్జునసాగర్ ద్వారా ఒగ్గేరుకు నీరు ఇచ్చి, గ్రామాలలో నీటి కొరతను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ ఎన్.బాలూ నాయక్(దేవరకొండ): అధ్యక్షా, ఎక్కువ ఫ్లోరైడ్ ఉన్న జిల్లా నల్గొండ జిల్లా కాబట్టి అత్యధిక నిధులు కేటాయించినందుకు ముందుగా నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఫ్లోరైడ్ ఉన్నటువంటి మిగిలిపోయిన గ్రామాలలో మా ప్రాంతం ఉంది. కాబట్టి దయచేసి మిగిలిన గ్రామాలన్నింటికి కూడా కృష్ణా జలాలను అందించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి(హుస్నాబాద్): అధ్యక్షా, కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ నియోజక వర్గం మెట్ట ప్రాంతం. జిల్లాలో సగం మండలాలు మెట్ట ప్రాంతాలే. చాలా గ్రామాలలో ఒకటి, రెండు, మూడు బావులను ప్రజలు త్రొవ్వుకొని ఉన్నారు. వాటర్ టేబుల్ తగ్గి పోవడంతో వాటర్ లేకపోయింది. అది deepening చేయాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. Deepening చేయాలంటే లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయలు ఒక బావికి ఖర్చు అవుతాయి. దానిని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కవర్ చేసి deepening చేయాలని కోరుతున్నాను. కొన్ని బావులలో వాటర్ ఉన్నప్పటికి 24 గంటల పాటు కరెంట్ ఇవ్వలేని సందర్భంలో అక్కడ వాటర్ shortage కూడా అవుతున్నది. గనుక, అక్కడ డ్రింకింగ్ వాటర్ వెల్స్‌కు కూడా 24 గంటల పాటు కరెంట్ ఇచ్చే విధంగా మంత్రి గారు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా electricity problem. కరెంట్ ఇవ్వడం లేదు. గ్రామాలలోని వారికి ఏదో కరెంటు బకాయిలు వున్నాయనే నెపంతో డిపార్టుమెంటు అధికారులు విద్యుత్ సప్లైని నిలిపివేశారు. క్రొత్త విధానాలను అవలంభించి పూర్తిస్థాయిలో రోజుంతా విద్యుత్‌ను సరఫరా చేసే విధంగా సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలివ్వాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పి.రాజేశ్వరిదేవి(గన్నవరం) : అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, మా గన్నవరం నియోజకవర్గంలోని ముంగండ అనే గ్రామానికి స్వర్గీయ ముఖ్యమంత్రిగారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు త్రాగునీటి కొరకు అప్పడు ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. స్కీము కాలపరిమితి అయితే అయిపోయింది గానీ, ఇప్పటి వరకు గ్రామంలో ఇంకా పైప్‌లైన్లు మాత్రం వేయలేదు. నియోజకవర్గంలోని ఏడెనిమిది గ్రామాల ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారు. మొన్నీమధ్యనే ఆ గ్రామాల ప్రజలు రోడ్లెక్కి, త్రాగునీటి కొరకు ధర్నాలు కూడా చేయడం

జరిగింది. మీద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, ఆ స్కీము క్రింద ఆ యా గ్రామాల ప్రజల యొక్క దాహార్తిని తీర్చవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి (భూపాల్‌పల్లి): అధ్యక్షా, ఈ సంవత్సరం మంచినీటి సమస్య కొంత తీవ్రంగా వుండే పరిస్థితి కనబడుతోంది. అయితే, ఈ మంచినీటి సమస్య నివారణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా ఆయా జిల్లా కలెక్టర్ల వద్ద అత్యవసరంగా మంచినీటి సమస్యను పరిష్కరించడానికి కొంత డబ్బు పెచ్చించి, ఆ సమస్యను పరిష్కరించేందుకు బోర్లు వేయడానికి అవవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రజలకు మంచినీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాల్సి వుంది. జిల్లా కలెక్టర్లకు ఆ బాధ్యతను అప్పగించినట్లైతే, సమస్య పరిష్కారమవుతుందని, మీద్వారా ప్రభుత్వానికి నేను సూచిస్తున్నాను.

శ్రీ కె. శ్రీశైలం గౌడ్ (కుత్బుల్లాపూర్): అధ్యక్షా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎక్కువగా స్లమ్ ఏరియా వుంది. మంజీరా వాటర్ ఎక్కువగా ఆ యా ప్రాంతాల్లో సప్లై కావడం లేదు. ఎందుకంటే, అది పారిశ్రామికవాడ. అక్కడ త్రాగునీటి సమస్య వుంది. మంజీరా వాటర్ సప్లై ఎక్కువగా లేదు. కాబట్టి మీద్వారా మంత్రిగారిని కోరుతున్నదేమిటంటే, ఇప్పుడే ఈ విధంగా పరిస్థితి వుంటే, ఇంకో పదహేను రోజుల తరువాత ప్రజాప్రతినిధులు బస్తీల్లోకి వెళ్లలేనటువంటి పరిస్థితి వుంటుంది. దయచేసి మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యు. యాదగిరిరావు (Ðèþ$$¯èþ$-Vø-yæþ$): అధ్యక్షా, నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గం అత్యంత ఫ్లోరైడ్ ప్రాంతంగా గుర్తించబడింది. నియోజకవర్గంలో ముఖ్యంగా నారాయణాపురం మండలంలోని పన్నెండు తాండాలకు కృష్ణా వాటర్ రావడం లేదు. అట్లాగే చౌటుప్పల్, పోచంపల్లి మండలాల్లో కూడా కెమికల్స్ ఫ్యాక్టరీలు వచ్చిన మూలంగా ఫ్లోరైడ్ సోకి, అక్కడి ప్రజలు నీటిని కొనుగోలు చేసి త్రాగుతున్నారు. ఖచ్చితంగా చౌటుప్పల్, పోచంపల్లి మండలాల్లో మంచినీటి స్కీమ్‌ను ప్రభుత్వం ఎప్పటిలోగ మంజూరు చేస్తుందో మంత్రిగారు చెప్పాల్సివుంది. ఎందుకంటే గత సమావేశాల్లో గౌరవ స్వర్గీయ ముఖ్యమంత్రిగారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు సభలో చెప్పడం జరిగింది. ఏమిటంటే, నల్లగొండ జిల్లాలో ఏ ఒక్క గ్రామంలో ఈ ఫ్లోరైడ్ లేకుండా వుండేటట్టు చూస్తానని వారు చెప్పడం జరిగింది. నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా చేస్తానని ఆనాడు వారు చెప్పారు కాబట్టి ప్రభుత్వం సత్వరమే మంచినీటిని సమస్యను పరిష్కరించాల్సిందిగా నేను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉన్నారు. ముఖ్యమంత్రి గారే ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత దాదాపు 1128 మండలాలు ఉంటే వారే చొరవ తీసుకొని 1,068 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరువు మండలాలను ప్రకటించమని చెప్పితే కరువు మండలాలను ప్రకటించ లేదు. ఇప్పుడు 1,068 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. ఇప్పుడు ఉన్న బోర్‌వెల్స్ అంతా కూడా దాదాపు 10 సంవత్సరాలకు ముందు వేశారు. 150 ఫీట్స్, 200 ఫీట్స్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ కరువు వల్ల 250 ఫీట్స్, 350 ఫీట్స్, 400 ఫీట్స్‌కు కూడా వెళ్లిపోయాయి. కాబట్టి కొత్తగా బోర్లు వేయడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలి. ఈ కరువు నిధులు ఇచ్చినప్పుడు కొత్తగా బోర్లు వేయడానికి ఒప్పుకోవడం లేదు. అదేవిధంగా బోర్ హెడ్స్ చెడిపోయి ఉన్నాయి. వాటిని బిగించడానికి డబ్బులు లేవు. వాటర్ స్కేల్స్ చెడిపోయి ఉన్నాయి.

వాటిని బిగించడానికి డబ్బులు లేవు. కరువుకు మీరు కొత్తగా నిధులు కేటాయించండి. కొత్త బోర్లుకు, రిపేర్లుకు డబ్బులు వాడుకోవడానికి, transportationకి only for tie up కి ఇచ్చారు. RWS కు డబ్బులు ఇస్తేనే కొత్తగా బోర్ వేయడానికి వీలుపడుతుంది, వాటర్ స్కీమ్స్ రిపేర్లు చేయడానికి వీలుపడుతుంది. దయచేసి ప్రతి శాసన సభ్యుడికి కొన్ని నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆకుల రాజేందర్(మల్కాజగిరి): అధ్యక్షా, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి చేతుల మీదుగా అల్వాల్ ప్రాంతములో రెండు ట్యాంకులను ఓపెన్ చేయడం జరిగింది. ఆ ట్యాంకులను ఓపెన్ చేసిన తర్వాత ఆ ట్యాంకుల నుంచి మంచి నీళ్లు రావడం లేదు. మల్కాజ్‌గిరి ప్రాంతంలో కూడా చాలా నీటి ఎద్దడి ఉంది. చాలా స్లమ్స్ ప్రాంతాలు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం ముందు చూపుతో ఆలోచించాలని నేను తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, ప్రభుత్వానికి ఒక రెక్వెస్ట్ డ్రింకింగ్ వాటర్ సప్లయ్ అక్కడ సోర్స్ లేని ప్రాంతాలలో ఒకొక్క మనిషికి 15 లీటర్ల నీళ్లు సప్లయ్ చేస్తున్నారు. ఈ 15 లీటర్ల నీళ్లు ఏ మూలకు సరిపోవడం లేదు. దయచేసి నీళ్లు రవాణా చేసే ప్రాంతానికి కనీసం 40 లీటర్లు ఒక మనిషికి సప్లయ్ చేస్తే బాగుంటుందని మీ ద్వారా కోరుకుంటున్నాను.

మ.11.40

MR.SPEAKER : All personal issues, you can send them in writing or you can take care of them . జనరల్ ఆన్సర్ ఇచ్చెయ్యండి.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, ముందుగా గౌరవ సభ్యుల ఆవేదనతో నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే రాష్ట్రంలో చాలా తీవ్రమైన నీటి ఎద్దడి ఉందని అంగీకరిస్తున్నాను. రాష్ట్రంలో తీవ్రమైన ఉష్ణోగ్రతల వల్ల ఈ ఎద్దడి ఏర్పడింది. దానికి తోడు గతంలో 16 జిల్లాలలో వర్షాభావ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో సగటున 19 శాతం వర్ష పాతం నమోదు కావలసి వుండగా కొన్ని జిల్లాలలో మైనస్ 20 శాతం నుంచి 59 శాతం వరకూ వర్షపాతం ఉండటం ప్రధాన కారణం. వర్షాభావ పరిస్థితులలో 9 జిల్లాలలో భూగర్భ జలాలు 10 మీటర్ల కిందకు పడిపోయిందని సభ దృష్టికి తెస్తున్నాను , మెదక్, పశ్చిమ గోదావరి, నిజామాబాదు, అనంతపురం, కడప, కృష్ణా, చిత్తూరు, ఆదిలాబాదు, వరంగల్ జిల్లాలలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోయాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 114 గ్రామాలలో ట్యాంకర్ను ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తున్నాము. 120 ఆవాస గ్రామాలలో ప్రభుత్వానికి సంబంధించిన నీటి వనరులు ఎండిపోవడం వల్ల ప్రైవేటు నీటి వనరులను అద్దెకు తీసుకుని మంచి నీటిని సర ఫరా చేస్తున్నాము. పైన పేర్కొన్న నీటి ఎద్దడిని తట్టుకోవడానికి ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.24 కోట్ల 11 లక్షలను జిల్లా కలెక్టర్లకు తాత్కాలిక ఉపశమనం కోసం విడుదల చేయడం జరిగింది. అదే కాకుండా 22 జిల్లాలలో మిగిలిపోయిన చిన్న చిన్న పనుల నిమిత్తం రూ.77 కోట్ల 45 లక్షలను వివిధ జిల్లా కలెక్టర్ల అందు బాటులో ఉంచడం జరిగింది. ఈ నిధులతో జిల్లా కలెక్టర్లు 5,726 పనులు మంజూరు ఇచ్చి, ఆ పనులు చేప ట్టడం జరిగింది. ఇప్పటి వరకూ 735 పనులు పూర్తి చేయగా, మిగతావి పురోగతిలో ఉన్నాయి. ఈ వేసవిలో తగు చర్యలు తీసుకునే నిమిత్తం రూ.39 కోట్లతో ఒక కంటెన్జెన్సీ ప్లానును తయారు చేశాము. ఈ ప్లానును కమిషనర్, డిసాస్టర్ మేనేజ్‌మెంటుకు పంపించడం జరిగింది. ఈ రూ.39 కోట్లతో 12,549 గ్రామాలలో సిఆర్

పిఎఫ్ నారమ్ము ప్రకారం మంచి నీటి సరఫరా కోసం ఈ క్రింది చర్యలు తీసుకోబడతాయి. 1616 గ్రామాలలో రూ.17 కోట్ల 41 లక్షలతో ట్యాంకర్సుతో మంచి నీటి సరఫరా చేయడం జరుగుతుంది. 5257 గ్రామాలలో రూ.4 కోట్ల 1 లక్షతో 6,612 చేతి పంపులను పని చేయించడం జరుగుతుంది. 4395 గ్రామాలలో రూ.15 కోట్ల 39 లక్షలతో 4847 చేతి పంపులను డీపెన్ చేయడం జరుగుతుంది. 1278 గ్రామాలలో రూ.3 కోట్ల 2 లక్షలతో 1493 ప్రైవేటు బోర్సు అద్దెకు తీసుకుని త్రాగు నీరు సప్లయి చేయడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు అడిగేరు, చేతి పంపులు ఎన్ని వున్నాయని. రాష్ట్రంలో 3,29,497 చేతి పంపులున్నాయి, వీటిలో మంచి నీరు తగ్గిన పంపులు 7,854. మంచినీటి పథకాలు 50,486 ఉంటే నీరు తగ్గి పార్షియల్‌గా పని చేస్తున్నవి 295.

గౌరవ సభ్యులు నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య గురించి అడుగుతున్నారు. ఇప్పటికి 690 గ్రామాలను గుర్తిస్తే, దానిలో 534 గ్రామాలకు ఆల్‌రెడీ రక్షిత మంచినీటి పథకం కింద మంచినీరు సరఫరా చేస్తున్నాము. మిగిలిన గ్రామాలకు మొన్ననే రూ.58 కోట్లు కేటాయించడం జరిగింది.

అబ్రహాం గారు అలంపూర్ నియోజకవర్గం గురించి అడిగేరు. ఆ నియోజకవర్గం వరదలలో తీవ్రంగా నష్టపోయిన మాట వాస్తవం. అది కూడా కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచి ప్రత్యేక ప్యాకేజి కింద రూ.10 కోట్లు అలంపూరు నియోజకవర్గానికి శాంక్షను చేయడం జరిగింది.

అలాగే అనేకమంది సభ్యులు వెంకట వీరయ్య గారు, రాంబాబు గారు, బాబూనాయక్ గారు, రాములు గారు చాలా మంది కొత్త బోర్ల గురించి అడిగేరు.

మిస్టర్ స్పీకర్ : వీళ్లే కాక చాలా మంది సభ్యులు ఉన్నారు. Please send your representations or letters to the Minister, he will address you.

శ్రీ పి. విశ్వరూప్ : చాలా మంది సభ్యులు కొత్త బోరువెల్సు గురించి అడుగుతున్నారు. కొందరు పాత బోరువెల్సులో నీళ్లు లేవంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్చించడం జరిగింది. దీనిలో గౌరవ మంత్రి ధర్మాన ప్రసాదరావు గారు, గౌరవనీయులు వసంత కుమార్ గారు, నేను కూర్చుని ఫైనాన్సు డిపార్టుమెంటుతో మాట్లాడి, ఏ విధంగా బోరువెల్సు ఇవ్వవచ్చునేది చర్చించడం జరిగింది. ఉదాహరణకు సిఆర్‌ఎఫ్ నిధుల నుంచి కొత్త బోరువెల్సు ఇచ్చే అవకాశం లేదు. కాబట్టి కనీసం శాసన సభ్యులకిచ్చే ఎసిడిపి నిధులు రూ.కోటి నుంచి బోరువెల్సు శాంక్షను చేసే విధంగా ప్లానింగు వారితో డిస్కస్ చేయడం జరిగింది. వారికి ఫైలు పంపించడం జరిగింది. త్వరలోనె గౌ. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఎసిడిపి నిధుల నుంచి బోరువెల్సుకు ప్రావిజన్ వచ్చే లాగా చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : ఈ రోజు రాష్ట్రం మొత్తం కరువు జిల్లాలుగా ప్రకటించారు. కాని జిల్లాలకు రూ.1 కోటి కంటే ఎక్కువ కేటాయించే పరిస్థితి లేదు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకమన్నట్టుంది. మంచి నీటి ఎద్దడి పరిష్కారం కావడానికి కావలసిన పద్ధతిలో త్రాగునీటికి బడ్జెటు కేటాయించలేదు. ఇది

కరెంటు సమస్యతో ముడిపడి వుంది. కరెంటు కోత వల్ల ఎక్కడి స్కీములు అక్కడ ఆగిపోయాయి. మోటార్లు నడవటం లేదు. ఈ మంచినీళ్ల స్కీమ్సు నడవడానికైనా కరెంటు అదనంగా సప్లయి చేయాల్సిన అవసరం ఉంది.

రెండవది, ఎ.ఇ.లు 4-5 మండలాలకు ఇన్‌ఛార్జిలుగా ఉండి, తిరిగి పని చేయాల్సిన పరిస్థితి. దాని వల్ల కూడా ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయిన పరిస్థితి. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ గ్రామాలు ఎక్కువ ఉన్నాయి కాబట్టి, మీరు మంజూరు చేసిన స్కీములు కూడా నడవటం లేదు. కొన్ని మధ్యలోనే ఆగిపోయాయి. కొన్నిటికి పది పైసలు కూడా విడుదల చేయలేదు. అందువల్ల అవి ప్రారంభం కాలేదు.

నల్గొండ జిల్లాలో వేలాది మంది ఫ్లోరైడ్ వాటర్ వల్ల చేతులు వంకర పోయి, కాళ్లు వంకరపోయి, అనారోగ్యాలకు గురవుతున్నారు. మాజీ శాసన సభ్యులు నర్రా రాఘవ రెడ్డి గారు ఆ విధంగానే ఎఫెక్టు అయ్యాడు. ఇలా ఇంకా ఎంతమంది ఎఫెక్టు అయి చనిపోవాలి? బాధ పడాలి? దయచేసి మీరు కేటాయించిన బడ్జెటును మీరు వెంటనే విడుదల చేసి ఆ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : నల్గొండ జిల్లాలో 14 ప్రాజెక్టులు పురోగతిలో వున్నాయి. మొత్తం ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలలో ఏ ఏ గ్రామంలో ఎన్ని ప్రాజెక్టులు అవసరమో అన్నింటినీ టేకప్ చేయడం జరిగింది. ఒక సంవత్సర కాలంలో అన్ని ప్రాజెక్టులు పూర్తి అవుతాయి.

కొందరు సభ్యులు ఎ.ఇ.ల గురించి అడిగేరు. సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే. మొన్ననే 572 పోస్టులకు ఎపిపిఎస్‌సి ద్వారా ఇంటర్వ్యూలను కాల్‌ఫర్ చేశారు. త్వరలోనే వాళ్లు వస్తారు. ఈ లోపున సమ్మర్‌ను దృష్టిలో వుంచుకుని 395 ఎ.ఇ.లను పంచాయతీరాజ్ డిపార్టుమెంటు నుంచి డెప్యుటేషను మీద తీసుకు వచ్చే చర్యలు తీసుకున్నాము. తప్పనిసరిగా సిబ్బంది కొరత తీర్చి, మంచినీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తాము. అదే విధంగా రక్షిత మంచి నీటి కొరకు రూ.595 కోట్లు ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది. త్వరలోనే నిధులు గౌరవ సభ్యులు చెప్పినట్లు గ్రామాలకు తరలించి, మంచి నీటి సమస్యను పరిష్కారిస్తామని మనవి చేస్తున్నాను.

## సినిమా కేసెట్ల పైరసీ

ప్రశ్న నెం. 1739 (190)

శ్రీ గంగ్ర వెంకట రమణారెడ్డి – గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. రాష్ట్రంలో కొత్తగా విడుదలయిన చలన చిత్రాలకు సంబంధించి పైరేటెడ్ క్యాసెట్ల వల్ల చలన చిత్ర పరి

శ్రమ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, నమోదైన కేసులు ఎన్ని; ఇప్పటి వరకూ ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి;

ఇ. దీనిని నియంత్రించడానికి కఠినమైన చట్టాలు తీసుకువచ్చే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా;

ఈ. అయితే, ఆ వివరాలేమిటి?

**సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి (శ్రీమతి జె. గీత ) :**

అ. అవునండీ.

ఆ. 2004 వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు 6669 కేసులను నమోదు చేయడమయింది. 7453 మంది వ్యక్తులను అరెస్టు చేయడమయింది. రూ.2,26,49,743 ల విలువ గల 6,51,359 వీడియో క్యాసెట్లను, పరికరాలను స్వాధీనం చేసుకోవడమయింది.

ఇ. అవునండీ.

ఈ. 1993, ఆంధ్రప్రదేశ్ చలన చిత్రాలను వీడియో క్యాసెట్లు రికార్డరు ద్వారా టెలివిజను స్క్రీనుపై ప్రద

ర్శించడం (క్రమబద్ధీకరణ) చట్టాన్ని, పైరేటెడ్ వీడియో క్యాసెట్లను 'కొనుగోలు చేయడం', ' అద్దె కి

వ్వడం', ' విక్రయించడం', ' సరఫరా చేయడం' అను పదాలను చేర్చడం ద్వారా చట్టం పరిధిని విస్తృత పరుస్తూ 2005 సంవత్సరంలో సవరణ చేయడమయింది. అయితే, ఈ కొత్త చట్టం క్రింద

సోదా చేయు, స్వాధీనపరచుకొను అధికారాలను పోలీసు అసిస్టెంటు కమిషనరు, పోలీసు డెప్యూటీ

సూపరింటెండెంట్లకు అప్పగించడమయింది. ఈ విషయంలో పోలీసు సబ్-ఇన్స్‌పెక్టరుకు అధి కారం ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద ఒక ప్రతిపాదన ఉంది.

ఉ.11.50

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి : అధ్యక్షా, ఈ రోజు సభలో చాలా మంది సినిమా హీరోలు, సినిమా హీరోయిన్లు, సినిమా ప్రొడ్యూసర్స్, నిర్మాతలు, సినిమా హాళ్ల యజమానులు, సినిమా హాళ్లను అద్దెకి ఇచ్చుకొనే వారు చాలా మంది ఉన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి సినిమాలు తీసిన వారు నిర్మాతలు కాగా, కొంత మంది వాటిని కొని డిస్ట్రిబ్యూట్ చేస్తూ దీనిపైన జీవనం కొనసాగిస్తున్నారు. కానీ, నేడు ఉన్న దురదృష్టమేమంటే, సినిమా రిలీజ్ కంటే ముందే, కొత్త సినిమాల యొక్క సిడిలు, డివిడి లు మార్కెట్‌లోకి రావడం వల్ల, యావత్ సినిమా పరిశ్రమేకాక, దీనిపై జీవనం సాగిస్తున్న వారందరూ రోడ్డుపై పడే ప్రమాదం వచ్చింది. మంత్రి గారు చాలా స్పష్టంగా సమాధానం చెప్పారు. 6669 కేసులు పెట్టి, 7450 మందిని అరెస్టు చేసినట్లు మంత్రిగారు చెప్పారు. కానీ వీరిలో ఎంత మందికి శిక్ష పడింది? కోర్టు ద్వారా వీరికి ఏ రకమైన శిక్షలు పడ్డాయి? డి.ఎస్.పి., డి.సి.పి స్థాయి పోలీసు ఉన్నతాధికారులు దీన్ని పర్యవేక్షిస్తే ఇది సాధ్యం కాదు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్, ఎస్.ఐ. స్థాయిలో కూడా చేయాల్సిన అవసరం ఉంది. చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయకపోతే, రాబోయే రోజుల్లో సినిమా వ్యవస్థ మొత్తం మూతపడే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం పైరసీ విషయంలో కఠినంగా

వ్యవహరించాలని కోరుతున్నాను. సభలో సినిమా రంగానికి సంబంధించిన వారు ఉన్నారు. వారికి కూడా మాట్లాడ్డానికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీ కొణిదల చిరంజీవి : అధ్యక్షా, చాలా తక్కువ సమయం తీసుకొంటాను. ఈ పైరసి అన్నది సినిమా పరిశ్రమను అతలాకుతలం చేస్తున్నది. ఇది వాస్తవం. ఎన్నో మెమోరండాలను ప్రభుత్వానికి సినీ పరిశ్రమ వర్గాలు సమర్పించుకొన్నా, ప్రభుత్వం సినిమా పరిశ్రమ పట్ల ఉదాసీనముతో ఉందే తప్ప, పూర్తి స్థాయిలో వారి బాధలను ఏ విధంగా అధిగమించాలన్న దానిపై పూర్తిగా చర్యలు తీసుకోలేదన్న విషయం వాస్తవం. తమిళనాడు ప్రభుత్వం పైరసీపై చేపట్టిన చర్యలు, పోలీసుల నిఘా చాలా ఆదర్శవంతంగా ఉన్నాయి. సంక్షోభంలో పడిపోతోందన్న తమిళ సినీ పరిశ్రమను అక్కడ ఉన్న ప్రభుత్వం తీసుకొన్న చర్యల వల్ల, మళ్లీ వారు ఈ బాధ నుండి అధిగమించేలాగా ఉంది. ఇక్కడ మన దగ్గర ఉన్న ఖర్మ ఏమిటంటే, సినిమాలకై కోట్లాది రూపాయలు ఖర్చు పెడతారే తప్ప, దాని నుండి కోట్లాది రూపాయలు రావు. నిర్మాతలు వందల్లో సినిమాలు తీస్తారు. కానీ, లాభాలు సంపాదించేది సింగిల్ డిజిట్స్‌లోనే ఉంటుంది. ఏ కొద్ది మందో లాభాలు సంపాదిస్తారు. ఆ లాభాలు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. ఒక ప్యాషన్‌తో, ఒక క్రేజ్‌తో సినిమాలు తీస్తారే తప్ప... నిజంగా ఆ డబ్బు వస్తుంది, కోట్లాది రూపాయలు గడించవచ్చున్న ఉద్దేశ్యంతో ఎవరూ సినిమా ఇండస్ట్రీకి రారు. ఎవరైనా వచ్చినా సరే, లాభాలు సంపాదించే పరిస్థితి ఎన్నడూ లేదు. దాని కంటే, మన రాజకీయ నాయకులదెవరైనా అండదండలు చూసుకొని, చిన్న లాబీయింగ్ చేసుకొని, ఎక్కడైనా కాంట్రాక్ట్ సంపాదిస్తే, వారు సంపాదించే కోటాను కోట్లతో పోలిస్తే, నిజం చెప్పాల్సివస్తే, ఎవరైతే కాంట్రాక్ట్స్ సంపాదించారో పోలిస్తే కనుక......

(అంతరాయం)

MR. SPEAKER : Suggest how it should be done.

శ్రీ కొణిదల. చిరంజీవి : రైట్ అధ్యక్షా, ఇందులో కనుక నిజం లేదు అని మీరంతా ఆత్మసాక్షిగా అనుకొంటే, మీరు రికార్డుల్లోంచి తొలగించండి. మాకు అభ్యంతరం లేదు.

MR. SPEAKER : Chiranjeevi garu, my request is, suggest how it can overcome.

శ్రీ కొణిదల చిరంజీవి : అంటే, ఒక సినిమా పరిశ్రమపై వారు ఆధారపడ్డారంటే, లాభాలు అడ్డదిడ్డంగా వచ్చేస్తాయని కాదు. ఒక ప్యాషన్‌తో సినిమా ఇండస్ట్రీకి వెళుతున్నారు. 20, 25 కోట్ల రూపాయలను వెచ్చించి సినిమా తీసే ఒక నిర్మాత, ఆ సినిమా నిర్మించిన తరువాత, రూ.25లకు బయట మూడు సినిమా డి.వి.డి.లు లభ్యమౌతుంటే ఇదిక్రైమ్ కాదా? అది ఎలా ఉంటుందంటే, జేబులోని డబ్బు కాజేసిన దొంగతనం లాంటిదే ఈ క్రైమ్. దీన్ని ఖచ్చితంగా ఒక వైట్ కాలర్ క్రైమ్ క్రింద మనం పరిగణించాలి. ఆర్గనైజ్డ్ క్రైమ్ క్రింద మనం తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది. మనం ఏ రకంగా చట్టాలను బలోపేతం చేస్తున్నాము. ఇటువంటి క్రైమ్స్ ఏరకంగానూ జరగకుండా మనం చూడాలి. 1993వ సంవత్సరంలో ఈ పైరసీ నిరోధక చట్టం ఇదే శాసనసభలో పాస్ అయింది. దాని ప్రకారం ఒక డి.ఎస్.పి.ని ఇన్‌వెస్టిగేటింగ్ ఆఫీసర్‌గా పెట్టారు. ఈ రోజు మంత్రి గారి సమాధానం ప్రకారం, ఎస్.ఐ.కి కూడా ఆ ఇన్‌వెస్టిగేటింగ్ పవర్స్ ఇస్తున్నట్లు చెప్పారు. ఇది అభినందించతగ్గ విషయం. ఇంతవరకు ఆరువేల కేసులు పెట్టారని చెప్పారు. 1200 కేసులు ట్రయల్లో ఉన్నాయని చెప్పారు. 1080 కేసులను కొట్టిపారేసినట్లు చెప్పారు. 20 కేసుల్లో సింపుల్ ఫైన్ వేసి వదిలేశారు. ఇన్ని కోటాను కోట్ల

రూపాయలను వారు దోచుకునెళుతుంటే ఈ విధంగా సింపుల్‌గా వదిలివేయడం ధర్మం కాదు. ఇదే తమిళనాడులో అయితే, వీటికి సంబంధించి స్పెషల్‌గా ఒక డిపార్ట్‌మెంట్ ఉంది. వీరిని ఆదర్శంగా తీసుకొని, తమిళనాడులో అమలౌతున్న రూల్స్‌ని పరిగణలోకి తీసుకొని, వారు చేపట్టిన విధానాలతో మనం కూడా వెళితే ఈ పైరసీని కొంత వరకు నిరోధించవచ్చున్న ఆశా భావం నాకు ఉంది. దీనిపై దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాను. తమిళనాడులో దీన్ని 'గూండా' యాక్ట్ క్రింద ట్రీట్ చేస్తారు. నాన్ బెయిలబుల్ క్రైమ్‌గా వారు చూస్తున్నారు. కానీ మన రాష్ట్రంలో ఇది బెయిలబుల్ క్రైమ్. మన దగ్గర కూడా నాన్ బెయిలబుల్ క్రైమ్‌గా చేయాలని కోరుతున్నాను. వీడియో షాప్స్‌కి లైసెన్స్ ఉండాలి. మన దగ్గర లైసెన్స్ విధానం లేదు. 38వేల షాప్స్ ఉన్నాయి. ఈ షాప్స్, ఈ పైరసీకి అడ్డాల్లాగా మారుతున్నాయి. ఈ విషయంపై కూడా నిఘా పెట్టడం, ఇన్‌వెస్టిగేట్ చేయడం, ఇల్లీగల్‌గా ఉన్న షాప్స్‌ని లైసెన్స్‌డ్ చేసి, వారిని కట్టుదిట్టం చేసి చేయాలి. అమెరికా లో ఏమాత్రం పైరేటెడ్ క్యాసెట్స్ ఉన్నా, చాలా దారుణమైన శిక్షలు విధిస్తారు. అదే తరహాలో శిక్షలు మన దగ్గర విధించకపోతే ఈ సినిమా ఇండస్ట్రీని మనం చేజేతులారా చంపేసుకొన్న వారమౌతామని తెలియజేస్తున్నాను. ఆ రకంగా చర్యలుతీసుకోవాలి. పోలీసులకుఅధికారాలు ఇవ్వాలని, తమిళనాడులో ఉన్న మాదిరిగా గూండా యాక్ట్ క్రింద కేసులు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి జయసుధ కపూర్(సికింద్రాబాద్) : అధ్యక్షా, ఈ రోజు ఈ సినిమా పైరసీ వల్ల Film industry is struggling for life. ఇంతకు ముందు చిరంజీవి గారు చెప్పినట్లు almost the same I am telling, but I don't want to waste the time of the House. Government was kind enough to set up an exclusive Court for trail of video piracy offences in 2008. This was the first of its kind in the entire country. ఇంతకు ముందు గౌరవ మంత్రి గారు చెప్పారు. But out of 6,000 such cases, there was no conviction, not in a single case, despite the presence of the exclusive Court. At present, under the Act, the D..S.P. is the Investigating Officer and he must use his discretion to empower the Sub-Inspectors who are working under him, as Investigating Officers. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ఫిల్మ్ ఇండస్ట్రీ గవర్నమెంట్‌కి ఎంతోచేయూతను అందిస్తోంది. సపోర్ట్ చేస్తోంది. కాబట్టి today I request the Government ఈ క్రైసిస్ నుండి సినీ పరిశ్రమ బయట పడాలి. బయటకు తీసుకురావాలని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను.

DR. J.GITA : Sir, Tell them to ఇది చివరి ప్రశ్న. ఒకరోజు దీనిపై డిస్కషన్ పెట్టండి సార్.

MR.SPEAKER : We are already running short of time.

DR. J.GITA : You are again very generous even in the last question. We have to appreciate for that from my side. వెంకట రమణారెడ్డి గారు అన్నారు. How many are convicted అని.

మ. 12.00

ఇక్కడేమవుతున్నదంటే సార్, మాకు కేసులు చాలా బుక్ అవుతున్నాయి. అధికారులు వాళ్ల డ్యూటీ చేస్తూ బుక్ చేస్తున్నారు. కాని ఎవరైతే కంప్లైంట్ బుక్ చేశారో వారు మళ్లీ ...... they are not proceeding with the case. ఆ విధంగా మేం ఎన్ని కేసులను బుక్ చేసినా మాకు సమస్యలు వస్తున్నాయి సార్. That I accept in your presence and I also accept it to the House. అందుకని మేం మళ్లీ వేరే కొన్ని చట్టాలను రీ ఎనాక్ట్ చేయబోతున్నాము. చిరంజీవి గారు కూడా చాలా ఎమోషనల్‌గా మాట్లాడారు. Because it has been his way of life, till now and మా ప్రభుత్వం ఉదాసీనంగా వుంది అన్నారు. సినిమా వారి పట్ల, సినిమా రంగం పట్ల ఈ ప్రభుత్వం ఎంత ఉదారంగా వుందో మీరు చరిత్ర చూస్తే తెలుస్తుంది. ఈ రంగానికి ఈ ప్రభుత్వం చేసినంత ఎవరూ చేయలేదు. We have, always, been a friend. మిమ్మల్ని యిక్కడకు తెచ్చింది కూడా కాంగ్రెసు ప్రభుత్వమే. చైన్నై నుంచి యిక్కడకు తీసుకు వచ్చి మీకు ల్యాండ్సు యిచ్చి, ఇన్సెన్టివ్‌లు యిచ్చి , అన్ని విధాలుగా ఈ రోజు వరకూ మిమ్మల్ని ఆదుకుంటున్నది కాంగ్రెసు ప్రభుత్వం అని మీకు గుర్తు చేయవలసిన అవసరం చాలా వుంది. అలాగే సినిమా హాల్సుకు లాభాలూ అవీ లేవని వారు చెప్పారు. తమిళనాడును ఆదర్శంగా తీసుకోమని అంటున్నారు సార్. తమిళనాడును గురించి మా అఫిషియల్సును వెళ్లి కనుక్కోమని చెబుతాము. మంచి సజెషన్ చేశారు మీరు. తమిళ నాడు ప్రభుత్వం ఏంచేసిందో, ఎలా బెయిలబుల్ యాక్టు పెడుతున్నదో, వున్న యాక్టులను గురించి చెప్పడం జరిగింది. వీడియో షాపులన్నిటికీ లైసెన్సింగ్ యివ్వాలని చెప్పారు. వారు మంచి సజెషన్సు యిచ్చారు. You have made very good suggestions. అలాగే, అమెరికాలో కూడా స్ట్రింజెంట్ పనిష్మెంట్ అన్నారు. We will also try to get from there also.
జయ సుధ గారు కూడా దాదాపు సిమిలర్‌గా చెప్పడం జరిగింది. I would like to tell the Hon'ble Members through you, Sir that

(Interruptions)

నన్ను కంప్లీట్ చేయనీయండి.

MR. SPEAKER: A lot of people want to take a chance.

DR. J. GEETHA : Let me complete, Sir. On behalf of the Government please give a chance to answer. ఇప్పుడు మన దగ్గర రెండు యాక్ట్స్ వున్నాయి సార్. ఒకటి స్టేట్ యాక్ట్. రెండవది సెంట్రల్ యాక్ట్. ఒకటి కాపీరైట్ యాక్ట్ ఆఫ్ 1957. అందులో punishment is only for infringement. అంటే ఒక థియేటర్ యజమాని ఒక సినిమా వేస్తే , దానిని ఇల్లీగల్‌గా తీసుకు వచ్చినట్లైతే దాని మీద ఒక పనిష్మెంట్ వుంటుంది. 1993 లో We have brought a State Act. It is 'Andhra Pradesh Exhibition of Films on Television Screen through Video Cassette Recorder (Regulation) Act, 1993'. ఇది కూడా సరిపోదని దీనిని కూడా యింకా స్ట్రింజెన్ చేయాలని 2005 సంవత్సరంలో కాంగ్రెసు ప్రభుత్వం వున్నప్పుడే దీనికి అమెండ్‌మెంట్స్ తీసుకు రావడం జరిగింది. ఇందులో incorporating the words buying, letting, selling and supplying the pirated video cassettes. అని కూడా ఇన్వాల్వ్ చేశాము. ఇందులో మేం యింకా ఏమి చేయబోతున్నామంటే, ఇందులో వోన్లీ ఎసిపి, డిఎస్‌పి లకే ఆథరైజ్ వుండేది, to enter, search and seize such pirated cassettes. కాని డిఎస్‌పి లకు,ఎసిపి లకు వారి పరిధి చాలా ఎక్కువగా వుంటుంది. వారు ఉన్నతాధికారులు కాబట్టి ఫర్ క్విక్

యాక్షన్, సత్వర చర్య గురించి ఎస్ఐ ర్యాంకు వారికి కూడా యిందులో అవకాశం యివ్వాలి. టు ఎంపవర్ దెమ్ అని . అది ఇప్పుడు కన్సిడిరేషన్‌లో వుంది. దానిని దాదాపు పూర్తి చేయబోతున్నాము. ఇవి కాకుండా Earlier there used to be A.P Control of Organized Crime Act of 2001. This ceased effect from 2004 due to sun set clause, which was legislated in Andhra Pradesh. దానికి త్రీ యియర్స్ పరిధినే పెట్టారు. కాబట్టి, That has now ceased to exist. It is a dead Act. కానీ మళ్లీ యిది it is under active consideration of the Government to re-enact the said Act. హియర్ మిస్టర్ చిరంజీవి గారూ, Vedio piracy is an organized crime driven by profit having clandestine networks. It is being considered to include video piracy also under Organized Crime Act as and when the Act is amended. This is also under process, Sir. ఆ తర్వాత మళ్లీ ఒక స్పెషల్ కోర్టును కూడా మేం పెట్టడం జరిగింది. ఈ కేసులు సత్వరం పరిష్కరించబడాలి అని, వాళ్లను కన్విక్ట్ చేయాలని చెప్పి పెట్టడం జరిగింది సార్. I thank all the Hon'ble Members for taking interest. బికాస్ యింత మంది ఫిలిం రిలేటెడ్ వాళ్లు మన దగ్గరున్నారు. హీరోలూ, హీరోయిన్సూ, ప్రొడ్యూసర్స్,డైరెక్టర్సూ కూడా వుండి వుంటారు. Thank you very much for the opportunity, Sir.

(Interruptions)

MR. SPEAKER: We will leave it here. We will go to SNQ No.1528. Minister for Roads & Buildings. Dr. Geetha Reddy garu Hon'ble Minister can have a meeting with all the interested parties. She will have a meeting with interested parties when the law is being changed.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

### రైల్వే కోడూరులో రాఘవ రాజాపురం నుండి మైసూర వారి పల్లికి బైపాస్ రోడ్డు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 190 -ఎ (1828-వి)

శ్రీ కె. శ్రీనివాసులు(కోడూరు) - గౌరవనీయులైన రోడ్లు , భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) కడప జిల్లా, రైల్వే కోడూరు నియోజక వర్గంలోని రాఘవరాజుపురం నుండి మైసూరా వారి పల్లి, సబ్బు

ఫ్యాక్టరీల మధ్య బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వం వద్దపెండింగులో వున్నాయన్న

విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**రోడ్లు , భవనాల శాఖ మంత్రి(శ్రీమతి గల్లా అరుణ కుమారి ):**

అ) అవునండీ.

ఆ) పిపిపి పథకం కింద రేణిగుంట - కడప రోడ్డులో భాగంగా బైపాస్ రోడ్డును నాలుగు లైన్లుగా చేపట్టాలనే ప్రతిపాదన వుంది. ప్రతిపాదనలు ఖరారు దశలో వున్నాయి

కోడూరు బైపాస్ రోడ్డు అనుసంధానాన్ని ఆరంభించడం : రేణిగుంట – రాయలచెరువు రోడ్డు – 38.50 కి.మీ.

కోడూరు బైపాస్ రోడ్డు అనుసంధానం ముగింపు : రేణి గుంట – రాయల చెరువు రోడ్డు – 45.10 కి.మీ

బైపాస్ సమగ్రాకృతి : క్యారేజివే విభజనవతో నాలుగు లైన్లు

లైను వెడల్పు : 2 X 7.25

మీడియన్ : 1.5 మీ

వంతెనల సంఖ్య : 39.15, 43.55 కి.మీ. ల అనుసంధానాల వద్ద 2 భారీ వంతెనలు.

బైపాస్ వ్యయం సుమారు : రూ. 40.00 కోట్లు.

శ్రీ కె. శ్రీనివాసులు : అధ్యక్షా, రైల్వే కోడూరు రోడ్డు ఆ లైను దాదాపు హైవే రోడ్డు. చెన్నై టు ముంబయ్, నియరర్ టు బెంగుళూరు అండ్ చెన్నై. అక్కడ ఎపిఎమ్‌డిసి ప్రపంచంలోనే ఆధునికమైన గనులు వున్నాయి. ఇక్కడ మనకు వున్నది ఒకే ఒక్క రోడ్డు రైల్వే కోడూరు. అక్కడ దగ్గర దగ్గర లక్ష మంది ప్రజలున్నారు. ఒకే రోడ్డు వుండటం వల్ల అక్కడ నిరంతరం స్కూల్సుకు వెళ్లే పిల్లలు, వ్యాపారస్తులు వెళుతూ వుంటారు. అక్కడ నిరంతరం బస్సులు, వెహికల్సు, ప్రైవేట్ వెహికల్సు తిరుగుతూనే వుంటాయి. దాని మూలంగా ఎన్నో యాక్సిడెంట్సు ఆ రోడ్డు మీద జరుగుతున్నాయి. మినిష్టరు గారు చెప్పిన సమాధానం నాకు ఒక కాపీ వచ్చింది అధ్యక్షా. వారు అక్కడ రోడ్డును ఫోర్ లైన్సు కడుతున్నామన్నారు. మనం అక్కడ జరుగుతున్న యాక్సిడెంట్సును మనం అవాయిడ్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. కాబట్టి అక్కడ రోడ్డును ఎంత సత్వరంపూర్తి చేస్తే అంత మంచిదని ,ఈ యాక్సిడెంట్సును అవాయిడ్ చేయగలుగుతామని మనవి చేస్తున్నాను. కడప జిల్లా ఇన్ చార్జ్ మినిస్టరు ఆమె. అక్కడ ఆ నాలుగు రోడ్ల వంతెన నిర్మాణం చేస్తే అందరికీ ఉపయోగంగా వుంటుంది. దీనిని పూర్తి చేయడం మూలంగా వారికి కూడా వారి నియోజక వర్గానికి పోవడానికి ఈజీగా వుంటుంది. అన్ని విధాలుగా అందరికీ సదుపాయంగా వుంటుంది, కాబట్టి మంత్రి గారిని దానిని ఎంత తొందరగా పూర్తి చేస్తే అంత బాగుంటుందని,అందరికీ సదుపాయంగా వుంటుందని, తొందరగా పూర్తి చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ఈ రేణిగుంట – కడప రోడ్డు 137.5 కి.మీ లను సిపిజి పద్ధతిలో 4 లైన్ల విస్తరణగా మరియు అభివృద్ధి ప్రాజెక్టుగా చేపట్టాలనే ప్రతిపాదన వుంది. ఈ ప్రాజెక్టు వ్యయం వచ్చి రూ. 778.84 కోట్లు అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఈ పథకంలో కన్సెషనర్‌ను కాంపిటేటివ్ బిడ్డింగ్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. అతని ఈ క్విటీ లేదా ఋణంగా నిధులు సేకరించి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రభుత్వం ఆమోదించిన కన్సెషన్ పీరియడ్‌లో టోల్ వసూలు చేసుకుని తన పెట్టుబడిని రికవరీ చేసుకుంటాడు అధ్యక్షా. ఈ పద్ధతిలో మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 40 శాతాన్ని వయబిలిటీ గ్యాప్ ఫండ్‌గా , గ్రాంటుగా ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ వయబిలిటీ గ్యాప్ ఫండ్‌లో కేంద్ర ప్రభుత్వం 20 శాతం , యింకనూ అవసరమైన వయబిలిటీ గ్యాప్ ఫండ్‌లో గరిష్టంగా 20 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటుగా అందిస్తుంది అధ్యక్షా.

ఈ బైపాస్ రోడ్డు డిఎఫ్ఆర్ తయారీలో వుంది అధ్యక్షా.

MR. SPEAKER: I think she has clarified enough.

శ్రీ కె. శ్రీనివాసులు : అధ్యక్షా, జీవో ఖరారు దశలో అవుతుందాని అడుగుతున్నాను అధ్యక్షా. బైపాస్ రోడ్డు నిర్మాణం జీవో అడ్మిషన్ శాంక్షన్‌లో వుంది.

MR. SPEAKER: The request is to finish it as soon as possible.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : వయబిలిటీని బట్టి తొందరలో డెసిషన్ తీసుకోవడం జరుగుతుంది అధ్యక్షా.

## రామగుండంలో బొగ్గు ఉత్పత్తి

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.190-బి(1529-ఓ)

శ్రీ సోమారపు సత్యనారాయణ - గౌరవనీయయలైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) రామగుండంలో వార్షికంగా బొగ్గు ఉత్పత్తి పరిమాణం ఎంత;
ఆ) రామగుండంలో ఎ.పి.జెన్కోకు కేటాయించిన బొగ్గు ఎంత; ఉత్పత్తి చేసిన విద్యుత్తు ఎంత;
ఇ) ఎ.పి.జెన్కో ద్వారా విస్తరణలేదా కొత్త విద్యుత్తు ప్రాజెక్టు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

**ముఖ్యమంత్రి గారి తరఫున , భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల శాఖా మంత్రి( శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

అ ) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ 2008-09 లో కరీంనగర్ జిల్లా, రామగుండంలో వున్న తమ గనుల నుండి 162.93 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 182.92 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం వుంది.
ఆ) రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం - బి కోసం ఎ.పి జెన్కోకు ఏడాదికి 3 లక్షల టన్నుల బొగ్గును కేటాయించడమవుతున్నది. 90 శాతం ప్లాంట్ లోడ్ ఫాక్టర్ వంతున ఏడాదికి విద్యుత్ ఉత్పత్తి

493

మిలియన్ యూనిట్ల ఇంధనంగా వుంది.
ఇ) లేదండీ.

మ.12.10

శ్రీ సోమారపు సత్యనారాయణ: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడకు వెళ్లినా రామగుండంనుండి వచ్చామంటే, మీవద్ద కరెంట్ ఉత్పత్తి అవుతుంది కదా అని అడుగుతారు.

Ramagundam is noted for power generation. 1957లో హైదరాబాద్ స్టేట్‌లో నిజాం కాలంలో 30 మెగావాట్ కోసం ప్రయత్నించగా అది 1957లో కమిషన్ అయినది. అది పాతది అయిపోయింది కాబట్టి దానిని పూర్తిగా తీసివేయటం జరిగింది. 1978లో అమెరికన్స్ సహాయంతో 62.5 మెగావాట్స్ యూనిట్ ఒకటి పెట్టారు. అది సుమారు 32 సంవత్సరాలనుండి నడుస్తోంది. దాని లైఫ్ కూడా అయిపోయింది. ఎ.పి. జెన్‌కో తరపున ఆ తరువాతనుండి ఒక్క పవర్ ప్రాజెక్ట్ కూడా అక్కడ పెట్టటం జరగలేదు. ఆర్.టి.పి.పి.లో 1800 మెగావాట్లు, 1000 మెగావాట్ల ఎక్స్‌పాన్షన్ కూడా జరుగుతుందని, వాటర్ స్కేర్సిటి ఉందని చెప్పారు. వి.టి.పి.ఎస్.లో 1500 మెగావాట్లు ఉంది మరో 500 మెగావాట్ల ఎక్స్‌పాన్షన్ జరుగుతుంది, కొత్తగూడెంలో 1000 మెగావాట్లు ఉంది మరో 500 మెగావాట్ల ఎక్స్‌పాన్షన్ జరుగుతుందని చెప్పారు. కాని నోటెడ్‌గా పవర్ జనరేషన్‌కు పెట్టింది పేరైన రామగుండంలో ఎ.పి. జెన్‌కో పవర్ జనరేషన్‌కు చర్యలు తీసుకోవటంలేదు. మంత్రిగారు చెప్పారు. ఈరోజు 182.9 మెట్రిక్ టన్నులు బొగ్గు ఉత్పత్తి అయితే ఎ.పి. జెన్‌కో వాడేది 3 టన్నులు మాత్రమే, 2% కూడా కాదు. ప్రభుత్వం 13,612 మెగావాట్ల పవర్ ఈ సంవత్సరం జనరేట్ చేయటానికి ముందుకు వచ్చింది. ఇది చాలా శుభశూచకం. ఎక్కడైతే అభివృద్ధి జరుగుతుందో అక్కడ పవర్ రిక్వైర్‌మెంట్, పవర్ నీడ్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఎక్కడైతే బేసిక్ కోల్ ప్రొడక్షన్ ఉందో అటువంటి రామగుండంలో పి.టి.హెడ్ పవర్ హౌస్ ఒక్కటి కూడా ప్రపోజ్ చేయకపోవటం చాలా అన్యాయం. పర్టిక్యులర్‌గా ఈ తెలంగాణా రీజియన్‌లో ఎక్కడైతే కోల్ ఉత్పత్తి జరుగుతుందో అక్కడ చాలా అన్యాయం జరుగుతుంది. పవర్ ట్రాన్స్‌మిషన్‌లో జనరల్ ఇంప్రెషన్ ఏమంటే పి.టి.హెడ్‌వద్ద పవర్ హౌస్ పెట్టాలి. ట్రాన్స్‌మిషన్ లాసెస్ అవుతాయి కాబట్టి అక్కడక్కడ బూస్టర్ పవర్ ప్లాంట్లు పెట్టాలి. కాని చూస్తే కోల్ జనరేషన్ చేసేచోట కనీసం 25% కూడా ప్రాజెక్ట్‌లు లేవు. చాలా అన్యాయం జరుగుతోంది. మంత్రిగారిని, ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను. కోల్ ట్రాన్స్‌మిషన్‌లో రాయలసీమ పవర్ స్టేషన్‌కు సంవత్సరానికి ఎంత ఖర్చవుతుంది? ఎందుకంటే 3 లక్షల టన్నులకు 493 మిలియన్ యూనిట్లు తయారవుతుంది. అంటే ఒక టన్ను కోల్‌కు 1650 యూనిట్లు అవుతాయి. ట్రాన్స్‌పోర్ట్ కాస్ట్ ట్రాన్స్‌మిషన్ కంటే ఇరవై ఇంతలు ఎక్కువ అవుతుంది. రాయలసీమ పవర్ స్టేషన్‌లో టోటల్‌గా ట్రాన్స్‌పోర్టేషన్ కాస్ట్ ఎంతవుతుంది? అదేవిధంగా రాయలసీమ పవర్ స్టేషన్‌లో మాన్యుఫ్యాక్చరింగ్ కాస్ట్ ఎంతవుతుంది, రామగుండం పవర్ స్టేషన్‌లో ఎంత జరుగుతుంది? అక్కడ బి.పి.ఎల్. పవర్ స్టేషన్, ప్రైవేట్ పవర్ స్టేషన్ వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వంకంటే ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని అప్రూవ్ చేసింది. అది తెలుగుదేశం ప్రభుత్వం కేన్సిల్ చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం క్లియర్ చేసిన తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మరల దానిని కేన్సిల్ చేసింది. దాదాపుగా గత 20 సంవత్సరాలనుండి ఈ ప్రపోజల్ పెండింగ్‌లో ఉంది. ఈ బి.పి.ఎల్. ప్రాజెక్ట్‌ను ఎప్పటిలోగా పూర్తిచేసి కమిషన్ చేస్తారో తెలియచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ సోమారపు సత్యనారాయణగారు మాట్లాడుతూ రామగుండం ప్రాంతంలో బొగ్గు అధికం గా ఉత్పత్తి అవుతున్నది, ఎ.పి. జెన్‌కో తరఫున విద్యుచ్ఛక్తి ఉత్పాదన తక్కువగా ఉన్నది, దీనిగురించి ఏమి చేస్తున్నారని అడిగారు. ఎ.పి.జెన్‌కో కేవలం 62 1/2 మెగావాట్ల సామర్ధ్యంగల ప్లాంట్ నిర్వహిస్తున్న నేపధ్యంలో, రామగుండంలో బొగ్గు లభ్యత ఉన్న కారణంగానే ఎన్.టి.పి.సి.ద్వారా దాదాపు 2,650 మెగావాట్ల ఉత్పాదనకు దాదాపు 12,70,000 టన్నుల బొగ్గును ఇక్కడ క్యాప్టివ్ ప్లాంట్‌కు సరఫరా చేయబడుతోంది. అదేవిధంగా ఎ.పి. జెన్‌కోకు 3,30,000 టన్నుల బొగ్గు సరఫరాచేయబడుతోంది. ముద్దనూరు ప్లాంట్‌కు ఎంత ఇస్తున్నారని వారు అడిగారు. I am sorry sir, all that is in million tonnes. ముద్దనూరుకు 3.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా అవసరమున్నది, సరఫరా చేయబడుతోంది. బి.పి.ఎల్. విషయంలో ఏమైనా స్టెప్ తీసుకుంటారా అని అడిగారు. 1994నుండి ఇప్పటివరకు మధ్యలో న్యాయస్థానాలు, వివాదాలు, అన్నీ అధిగమించి ప్రస్తుతం ఎ.పి.ఆర్.సి. వద్ద ఉన్నది. 2009లో అగ్రిమెంట్ చేసుకోవటానికి ఒప్పందం కుదిరింది. పి.పి.ఎ. కూడా పూర్తి అయినది. ఎ.పి.సి.సి.నుండి ఎ.పి.ఆర్.సి. డైరెక్షన్స్ ప్రకారం వెంటనే చేపడతామని దీనికి వారు అభయం ఇచ్చారు.

శ్రీ ఆరేపల్లి మోహన్: అధ్యక్షా, ఎక్కడైతే బొగ్గు ఉత్పత్తి జరుగుతుందో అక్కడే పవర్ ప్రాజెక్ట్ పెడితే ప్రభుత్వానికి కూడా ఎక్కువ వ్యయం కాకుండా మంచి పవర్‌ను ఉత్పత్తిచేసే అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి ఈ పరంగా ఆలోచన చేయాలి. కరీంనగర్, రామగుండం, బెల్లంపల్లి, ఇల్లందువంటి బొగ్గు ఉత్పత్తిచేసే ప్రాంతాలలో పెడితే మంచిదనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ సోమారపు సత్యనారాయణ: మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఎకనామికల్ పవర్‌ను మనం ప్రొడ్యూస్ చేయాలి. పవర్ డిమాండ్ ఎక్కువగా ఉన్నది. వాటర్ సోర్స్ కూడా ఉన్నది. అన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న దాని లైఫ్ కూడా అయిపోయింది కాబట్టి 2 x 600 మెగావాట్ ప్లాంట్లు రెండు రామగుండంలో పెట్టాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: హైదరాబాద్ చుట్టుప్రక్కల విపరీతమైన ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఉన్నాయి. హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలను కూడా కలిపితే ఈనాడు కోటివరకు జనాభా ఉంటుంది. హైదరాబాద్‌కు సంబంధించి ఎక్స్‌క్లూసివ్‌గా శంకరపల్లిలో థర్మల్ విద్యుత్ కేంద్రం పెట్టాలని ప్రతిపాదనలు వచ్చి ల్యాండ్ కూడా ఎక్వైర్ చేయటం జరిగింది. కాని ఇంతవరకు దానికి సంబంధించి ఏ రకమైన చర్యలు తీసుకోలేదు. హైదరాబాద్‌లో ఉన్నటువంటి విద్యుత్ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని, పెరుగుతున్న జనాభా యూసేజ్‌ను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌కు

ఎక్స్‌క్లూజివ్‌గా థర్మల్ విద్యుత్ కేంద్రం హైదరాబాద్‌లో ప్రారంభించవలసినదిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: ఎ.పి. జెన్‌కోకు, అన్ని యూనిట్‌లకు, రామగుండం ఫేజ్-బికే దాదాపు 3 లక్షల మిలియన్ టన్నుల కోల్ ఇస్తున్నామని అంటున్నారు. ఈ రాష్ట్రంలో జెన్‌కోకు ఎంత ఇస్తున్నారు? 'Whether there is any proposal for expansion of power projects by A.P. Genco' అని ప్రశ్న రూపంలో అడిగితే ' లేదండీ' అని సమాధానమిచ్చారు. ఇంతకుముందే మంత్రిగారు జవాబుచెబుతూ జెన్‌కో తరుపున 8,000 మెగావాట్లు, 11,000 మెగావాట్లు మేము ఉత్పత్తి చేయబోతున్నామని చెప్పారు. సమాధానంలోనేమో ' లేదండీ' అంటున్నారు. ముద్దనూరులో 810 మెగావాట్ల ప్లాంట్ వస్తుందని వారే చెప్పారు. వాటర్ కూడా బ్రహ్మంగారి సాగర్‌నుండి వస్తుందని చెప్పారు. అదేవిధంగా భూపాలపల్లిలో 500 మెగావాట్ల ప్లాంట్ వస్తుంది. రామగుండంలోక్రొత్త యూనిట్లు వస్తున్నాయి. సింగరేణి కాలరీస్‌వారు కోల్ ఇస్తున్నారా, లేదా? మీ ప్లాన్ ఏమిటి? మన స్టేట్‌లో ఉన్న జెన్‌కోకు దాదాపు 163 లక్షల మిలియన్ టన్నులు ఉత్పత్తి అవుతుంటే, ఈరోజు 180 లక్షల మిలియన్ టన్నులు ఉత్పత్తి అవుతుంటే, జెన్‌కోకు మీరు మేజర్ షేర్ ఇవ్వవచ్చు. ట్రాన్స్‌పోర్టేషన్ కూడా తగ్గుతుంది. దీనిపై ఏమి చేస్తున్నారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: బొగ్గు ఉత్పత్తి జరిగే ప్రదేశాల దగ్గరే క్యాప్టివ్ పవర్ ప్లాంట్ పెట్టాలనే గౌరవసభ్యుల సూచనలను సాధారణంగా ప్రభుత్వాలు పరిశీలిస్తూ ఉంటాయి. రామగుండంలో బొగ్గు లభ్యత రీత్యా ఇకముందు ఎక్స్‌పాన్షన్‌కు అవకాశాలు లేవనేది ఒక విషయం. రెండవ విషయం ఏమంటే రామగుండంలో 2 x 600 మెగావాట్ ప్లాంట్లు కావాలనే గౌరవసభ్యుల డిమాండ్‌ను మరొక్కసారి పరిశీలించి వారికి తెలియచేస్తాము. హైదరాబాద్ పట్టణంలో పవర్ ప్లాంట్‌గురించి గౌరవసభ్యులు ప్రస్తావించారు. దీనిగురించి కూడా వారికి సమాచారం పంపిస్తాను. గౌరవసభ్యులు ముద్దు కృష్ణమనాయుడుగారు జవాబుగురించి అడిగారు. ఈ జవాబు రామగుండంకు సంబంధించినంతవరకే, వేరే విషయానికి సంబంధించినది కాదు. అందుకే దీనికి ' లేదండీ' అని సమాధానమిచ్చాము. ఎ.పి.జెన్‌కోకు కోల్ సప్లైస్ ఏవిధంగా ఉన్నాయని అడిగారు. రామగుండం ఎన్.టి.పి.సి.కి 12.7 మిలియన్ టన్నులు. అదేవిధంగా కొత్తగూడెంలో నిర్మించే కె.టి.పి.ఎస్.కు 8.24 మిలియన్ టన్నులు, ఇంతకుముందే నేను చెప్పినట్లు ముద్దనూరుకు 3.88 మిలియన్ టన్నులు, ఇది ఎ.పి. జెన్‌కోకు సంబంధించినది.

మ. **12.20**

ఇక ఎన్టిపిసికు సంబంధించి..... ఐ డోన్ట్ థింక్ ఐ హేవ్ ది పర్టికులర్స్ హియర్..... సబ్జెక్ట్ టు కరెక్షన్.... ఐ డోన్ట్ హేవ్ ది ఫిగర్స్ హియర్... సర్..... ఎందుకంటే ఎన్టిపిసికు సింగరేణి కాలరీస్ నుండి కాకుండా మహానది కోల్ ఫీల్డ్స్ నుండి వస్తున్నాయి....అందువల్ల రైట్ నౌ ఆ ఫిగర్స్ నా వద్ద లేవు.

మిస్టర్ స్పీకర్: యుకెన్ సెండ్ ది పర్టికులర్స్ లేటరాన్....

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఎస్ సర్, ఐ విల్ సెండ్ ది పర్టికులర్స్ లేటరాన్.... టు ది హానరబుల్ మెంబర్....

మిస్టర్ స్పీకర్: బ్రేక్ ఫార్ టెన్ మినిట్స్.......

(The House then adjourned for Ten minutes at 12.21P.M. )

మ.12.30

(After break, the House reassembled at 12.36 p.m. with Mr Deputy Speaker in the Chair.)

MR. DEPUTY SPEAKER : Good after-noon. We will begin with Zero Hour. Today, we are starting Zero Hour with Congress. Malladi Vishnu garu, please speak.

## జీరో అవర్

శ్రీ మల్లాది విష్ణు : సార్, ఈరోజు అసెంబ్లీ ప్రాంగణంలో కొన్ని pamphlets పంచడం నా దృష్టికి రావడం జరిగింది. ఈవిధంగా pamphlets పంచుతూ ప్రాంతాల మధ్య, కులాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నట్లుగా వుంది. ఈ pamphlet ను మీకు పంపిస్తున్నాను. ఈ pamphlet వేసిన వారి మీద యాక్షన్ తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇందులో వున్న రెండు వాక్యాలను మీకు చదివి వినిపిస్తాను సార్. " శ్రీకాకుళంలో నిర్వహించే దశ-దిశ కార్యక్రమంలో మన తెలంగాణా ప్రాంతం......

MR. DEPUTY SPEAKER: Vishnu garu, don't get into the details. If something is published and distributed in the House, it is not proper. We will definitely take action.

శ్రీమని వి. సునీతా లక్ష్మారెడ్డి (చిన్నతరహానీటిపారుదలశాఖమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి ద్వారా సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ జె. జగన్నాయకులు: అధ్యక్షా, మానవ శరీరంలో అత్యంత ప్రధానమైన అవయవం కిడ్నీ. ఇది చెడిపోతే మానవ జీవితమే ముగిసిపోతుంది. అలాంటి వ్యాధి శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువగా సముద్ర తీర ప్రాంతాలలో సుమారు పది మండలాలలో విపరీతంగా విస్తరించింది. ఈ వ్యాధి మూలంగా చిన్న పెద్ద, ఆడ మగ అనే తేడా లేకుండా అనేక మంది చనిపోతున్నారు. ఈ వ్యాధి మధుమేహంతో బాధపడుతున్న వారికి ఎక్కువగా వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. కానీ మా జిల్లాలో మధుమేహంతో సంబంధం లేకుండా తీర

ప్రాంతాలలో ఎక్కువగా ఈ కిడ్నీ చెడిపోయే వ్యాధి అధికంగా వుంది. ఈ వ్యాధి దేనివల్ల వస్తుందో ఇంతవరకు ఎవ్వరూ చెప్పడం లేదు. ఈ వ్యాధిగ్రస్తులు రక్తమార్పిడి కోసం డయాలిసిస్ చేసుకుంటే కొంత కాలం జీవిస్తారని డాక్టర్లు చెబుతున్నారు. ఆ డయాలిసిస్‌ను మా ప్రాంతం నుంచి విశాఖపట్నంకు వెళ్లి చేయించుకోవాలి.

మ.12.40

మాకు విశాఖపట్టణం 200 కిలోమీటర్సు దూరంలో ఉండడం వల్ల ఈ వ్యాధిగ్రస్థులు అంతదూరం వెళ్లి రావడానికి చాలా ఇబ్బంది అవుతుంది. శ్రీకాకుళం జిల్లాలో 5యూనిట్లు పెడతామని సంబందిత మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు తెలియచేయడం జరిగింది. కాని ఇప్పటి వరకు ఆ యూనిట్సు పెట్టే ప్రాసెస్ కనపడడం లేదు. వెంటనే ఆ యూనిట్సును ఏర్పాటు చేసి వైద్యం అందే ఏర్పాటు చేస్తారని ముఖ్యమంత్రిగారిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణః భవిష్యత్తులో ఆరోగ్యశ్రీ క్రింద డయాలసిస్ యూనిట్సు పెట్టాలని చూస్తున్నాము సభ్యులు చేసిన సూచన ప్రకారం తప్పకుండా. ఆ ప్రాంతంలో కూడా ఏర్పాటు చేస్తాము.

శ్రీ డి.వై.దాస్(పామర్రు)ః స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లో మినిమమ్ ఒక లిమిట్ లేకుండా మాగ్జిమమ్ జుఛీజీజ5కోట్ల వరకు ఇండస్ట్రీస్ స్థాపించడం జరుగుతుంది. ఇవి ఇనిషియల్ స్టేజ్‌లో ఉండగానే స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ ఎంటర్‌ప్రెన్యూర్స్ వారు తెచ్చుకున్న ఆర్డర్స్, ఫైనాన్షియల్‌గా ఫేస్ చేసే ప్రాబ్లమ్స్, ఎంప్లాయ్‌మెంట్ ప్రొక్యూర్‌మెంట్ విషయంలో అనేక బాధలు పడుతున్నారు. ఇండస్ట్రీ ఎస్టాబ్లిష్ అవడానికి నాలుగైదు సంవత్సరాలు పడుతుంది. ఈ లోపల లేబర్ డిపార్ట్‌మెంట్ వారు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారు, ఇఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ వారు కొద్ది కాలంలో రైడ్ చేయడం వల్ల వారు చాలా ఇబ్బందిపడుతున్నారు. అన్‌ఎంప్లాయ్‌మెంట్ తీర్చే ఆలోచనలో ఇండస్ట్రీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఉండగానే, వారు ఒక స్టేజ్‌కు రాకుండానే సరైన పద్ధతిలో స్టేబుల్ కాకముందే చాలా ఇబ్బంది పెడుతున్నారు.

శ్రీమతి కె.సునీత లక్ష్మారెడ్డిః గౌరవ సభ్యులు చెప్పినవి నోట్ చేసుకున్నాను. సంబర్భ్ంఊత మంత్రి ద్వారా సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ జి. ప్రసాద్‌కుమార్(వికారాబాద్) ః రంగారెడ్డి జిల్లా వికారాబాద్‌లో 40 సంవత్సరాల క్రిందట గిరిజనులకు ప్రభుత్వం అసైండ్ భూములను ఇవ్వడం జరిగింది. ఆ భూములను పోలీస్ ట్రెయినింగ్ సెంటర్ గురించి ప్రభుత్వం తీసుకున్నది. ప్రభుత్వం తీసుకున్న చర్య వల్ల గిరిజనుల బ్రతుకులు రోడ్లపైకి వచ్చాయి. భూములు కోల్పోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇప్పిస్తామని, వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మాజీ హోమ్ మంత్రిగారు చెప్పారు. ఇంతవరకు ఏమి చొరవ తీసుకోలేదు. ప్రస్తుతం హోమ్ మినిస్టర్‌గారికి కూడా ఈ విషయం తెలుసు. ఆ సర్వే నెంబర్స్. 243/9, 243/12 . దీనికి సంబంధించిన ఫైల్ ప్రభుత్వ అధీనంలో ఉంది. అతిత్వరలో దీనిపై నిర్ణయం తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి కె.సునీత లక్ష్మారెడ్డిః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. మంత్రిగారి ద్వారా తగు సమాధానం పంపడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

శ్రీ కె. మధుసూదన్(గుంతకల్)ః అధ్యక్షా, హెచ్ఎల్సి క్రింద జిబిసి క్రింద, జిఎస్పి క్రింద గుంతకల్ బ్రాంచ్ కెనాల్, గుత్తి సబ్ బ్రాంచ్ కెనాల్ క్రింద మాప్రాంతంలో గుంతకల్ మండలం, గుత్తి మండలం, పామిడి మండలం ఉన్నాయి. ఈ మండలాలకు నీళ్లు రావలసి ఉంది. దానికి కేటాయింపులు జరిగాయి. కాని గత 20 సంవత్సరాలుగా అందులో నీళ్లు పారలేదు. మన ప్రభుత్వం గత సంవత్సరంలో ఒక అక్విడక్ట్ నిర్మాణం కొరకు శాంక్షన్ ఇచ్చి ఉన్నారు. దాని కోసం చర్యలు తీసుకోవలసి ఉంది. మా ప్రాంతంలో త్రాగునీటి కొరకు సుమారుగా .5టిఎమ్సి నీటిని కేటాయించడం జరిగింది. అందువల్ల వారు సాగునీరు పొందే అవకాశం లేకుండా పోతుంది. జిబిసి, జిఎస్బిని ఆధునీకరించాలని , లైనింగ్ చేయాలని కోరుతున్నాను. దీనికి సంబంధించిన పిటిషన్ను మీకు అందచేస్తాము.

మిస్టర్ స్పీకర్ః కాపీ పంపించండి. ఒ.కె. ఐ విల్ టేక్ కేర్.

## జీరో అవర్(కొనసాగింపు)

శ్రీ ఎస్. వెంకట వీరయ్యః మా జిల్లా మంత్రిగారున్నారు. కన్సర్న్డ్ మంత్రిగారు లేరు. 2009 జనవరి 16వ తేదిన కెటిపిఎస్ నుండి రెండు టిఎమ్సి నీరు గోదావరి డెల్టాకు వదలడం వల్ల మన రాష్ట్రంతోపాటు, నాలుగు రాష్ట్రాలకు విద్యుత్ ఉత్పత్తిని ఇచ్చే రెండు కెటిపిఎస్ యూనిట్సు మూతపడ్డాయి. ఇంకో వారం రోజులలో ఇంకో యూనిట్ మూతపడి రాష్ట్రం అంతా అంధకారం అయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్ల వచ్చే వేసవి కాలంలో ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉంది. 3.50 లక్షల మంది కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలలో నీళ్లు లేక 5 రోజుల నుండి చాలా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. సింగరేణి వారిని ఒప్పించి కొత్తగూడెం, పాల్వంచకు మంచినీరు అందించాలని కోరుతున్నాను. రూ.80 కోట్లతో మంచినీరు అందించాలి. నామినేషన్ పద్ధతి ద్వారా గోదావరి నుండి కెటిపిఎస్కు నీరు తరలించే పనిని ఒక కంపెనీకి ఇచ్చారు. త్వరితగతిన పని పూర్తి చేయడానికి చర్యలు తీసుకొని రాష్ట్రం అంధకారం కాకుండా చూడాలి. కొత్తగూడెం, పాల్వంచ ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కిన్నెరసాని ద్వారా మంచినీరు అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలి. సింగరేణి వారిని ఒప్పించి కొత్తగూడెం, పాల్వంచకు మంచినీరు అందించాలని కోరుతున్నాను. మా జిల్లా మంత్రిగారు, ఆర్డబ్ల్యుఎస్ మంత్రిగారు ఉన్నారు. పబ్లిక్ హెల్త్, సింగరేణి, కెటిపిఎస్లను మూడింటిని సమన్వయం చేస్తే తప్ప ఈ రెండు పట్టణాలలో వారికి మంచినీటి కొరత తీరదు.

శ్రీ పి. విశ్వరూపుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి.వెంకట సీతారామ ఆంజనేయులు(వినుకొండ)ః ఈ రోజు రాష్ట్రంలో అనేక చోట్ల రైతులకు వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. క్వింటాల్కు రూ.900 అన్నా దిక్కు లేకుండా

పోయింది. అసలు కొనే నాధుడే లేడు. రైతులను వెంటనే ఆదుకోవాలి. ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇచ్చి వెంటనే కొనుగోలు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అనేక గోడౌన్సు ఖాళీగా ఉన్నాయి. రైతులు స్టాక్ పెట్టుకుంటామంటే పెట్టుకోనివ్వడం లేదు. పేదవాడు నివసించే చిన్న ఇల్లు వారికే సరిపోక చాలా ఇబ్బంది పడుతున్నాడు. ప్రభుత్వం మార్కెట్ యార్డ్ ద్వారా గోడౌన్‌లో పెట్టుకోవడం లేదు. అందువల్ల రైతు తక్కువ ధరకు అమ్ముతున్నాడు. అమ్మినా కొనే వాడు లేడు. రాష్ట్రంలో దళారులు బాగుపడుతున్నారు. పోయిన సంవత్సరం రూ.1300లకు ధాన్యం కొన్నారు.

మ 12.50

దళారుల చేతులలోకి వెళ్లిన తరువాత ధాన్యం రేటు 2000, 2100 రూపాయలు అయిపోయింది. రైతులకు ఈ లాభాన్ని ఎందుకు చేకూర్చకూడదని నేను అడుగుతున్నాను. దళారులను ప్రోత్సహించకుండా వుండాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కాబట్టి గోడౌన్‌లు పెట్టి రైతులకు రుణాలు ఇవ్వాలని కోరుతున్నాను. గోడౌన్‌లు విస్తారం చెయ్యాలి. గోడౌన్‌లలో రైతులు ధాన్యం పెట్టుకొనే అవకాశం కలుగజెయ్యాలి.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి ద్వారా సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ జి. కమలాకర్ (కరీంనగర్): అధ్యక్షా, కరీంనగర్ కార్పోరేషన్‌లో సుమారు మూడున్నర సంవత్సరాల నుండీ అండర్ గ్రౌండ్ పనులు చేపడుతున్నారు. సుమారు 70 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ 2010 సంవత్సరం మార్చిలో కంప్లీట్ కావాలి. కానీ ఇంతవరకూ 30 శాతం పనులు జరగలేదు. గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. అది ఎప్పటిలోగా కంప్లీట్ అవుతుంది? అది కంప్లీట్ కావాలంటే వున్న రోడ్లు మొత్తం కూడా కట్ చేయాలి. దాని ద్వారా గత సంవత్సరం అందులో వాటర్ స్టాగ్నేషన్ అయ్యి డెంగ్యూ ద్వారా సుమారు 30 నుండి 40 మంది చనిపోవడం జరిగింది. బహుశా ఈ 70 శాతం పనులు పూర్తి కావాలంటే 3,4 సంవత్సరాల టైం అవసరమవుతుంది. నేను గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. ఇప్పుడు ఎక్కడైతే రోడ్లు కట్ చేశారో దానికి మళ్లీ కొత్త రోడ్లు వేయాలంటే ఇన్‌స్పెక్షన్ ఛాంబర్ కట్టాలని అంటున్నారు. ఇన్‌స్పెక్షన్ ఛాంబర్‌కు డబ్బులు లేవు కాబట్టి ఈ పనులు నిలుపుదల చేశామని చెబుతున్నారు. ఇన్‌స్పెక్షన్ ఛాంబర్‌కు మీరు నిధులు ఎప్పుడు ఇస్తారు? అవి త్వరగా కంప్లీట్ చేసేందుకు మంత్రిగారిని ఒకసారి కార్పోరేషన్‌ను విజిట్ చేయాలని చెప్పి మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి ద్వారా తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ పి. అబ్దుల్ ఘని(హిందూపూర్) : అధ్యక్షా, మా నియోజక వర్గం హిందూపురంలో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేశారు. ఒకటి చిలమత్తూరు మండలంలో, ఇంకొకటి హిందూపూర్ రూరల్ మండలంలో. హిందూపూర్ రూరల్ మండలంలోని తూముకుంటలో సుమారు 1075.87 ఎకరాలు ఎక్వైర్ చేశారు.

అందులో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు వున్నప్పుడు కొన్ని పరిశ్రమలు ఏర్పాటు చేశారు. ఇంతవరకూ అక్కడ ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చెయ్యలేదు. అదే విధంగా 350 ఎకరాలు రెహెజా కంపెనీకి కట్టబెట్టారు. వారు ఇంతవరకూ అక్కడ ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు చెయ్యలేదు. అప్పుడు లక్షా 50 వేల రూపాయలతో రైతుల దగ్గర నుండి భూమిని ఎక్వైర్ చేశారు. అది పారిశ్రామికులకు 6 లక్షలకు ఇచ్చారు. ఇప్పుడు 20 లక్షల రూపాయలు రేటు అక్కడ పలుకుతుంది. వాళ్లు అమ్మేదానికి చూస్తున్నారు. కాబట్టి దాని మీద ప్రభుత్వం దృష్టిని మళ్లించి ఆ భూములను మళ్లీ రైతులకు ఇవ్వాలని చెప్పి కూడా నేను తెలియజేస్తున్నాను. చిలమత్తూరు మండలంలో 13,300 ఎకరాలు ఎక్వైర్ చేశారు. అక్కడ కూడా ఇంతవరకూ ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చెయ్యలేదు. అక్కడ ఎవరైతే రైతులు భూములు కోల్పోయారో వాళ్లకు ఇంతవరకూ నష్టపరిహారం 16,64,70,651 రూపాయలు ఇవ్వవలసి వుంది. అది ఎప్పటిలోగా ఇస్తారో మినిస్టరు గారు తమ ద్వారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (భారీపరిశ్రమలశాఖమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ గొల్ల బాబూరావు : అధ్యక్షా, విశాఖ నగరంలో నీటిఎద్దడి చాలా తీవ్రంగా వుంది. జనవరి 15వ తారీఖున DVMC వారు 13,93,70 వేల రూపాయలకు ఈ నీటి ఎద్దడి నివారణ కోసం నేషనల్ ప్లాన్ తయారుచేసి పంపించడం జరిగింది. అదే రకంగా జనవరి 29వ తారీఖున డిస్ట్రిక్ట్ రివ్యూ మీటింగులో కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఇంజనీర్-ఇన్-చీఫ్ గారు 9 కోట్ల రూపాయలకు రికమెండ్ చేయడం జరిగింది. ఏది ఏమైనా గానీ ఒక్క రూపాయి కూడా ఇప్పటి వరకు శాంక్షన్ రాలేదు. విశాఖ నగరంలో నీటి ఎద్దడి నివారణ ఎదుర్కోవడం కోసం ఇమ్మీడియట్‌గా శాంక్షన్ చేయవలసిందిగా కోరుకుంటున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, మార్కెట్ యార్డ్‌లలో సుమారు 2,500 మంది సెక్యూరిటీ గార్డ్స్‌గా పని చేస్తున్నారు. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వీళ్లను రెన్యువల్ చేసుకోవడం జరుగుతుంది. వీళ్లు 15,20 సంవత్సరాల నుండీ పనిచేస్తున్నారు, వీళ్లకు వేతనాలు చాలా తక్కువగా వున్నాయి. వీళ్లు చేసేటటువంటి పనులు మామూలుగా చెక్ పోస్టుల దగ్గర వాళ్లు సెక్యూరిటీ గార్డ్స్‌గా వుండి, టైపిస్ట్‌లుగా, ఆపరేటర్స్‌గా, జీపు డ్రైవర్స్‌గా, వాచ్‌మెన్‌లుగా రకరకాల పనులు వీళ్లతో చేయిస్తున్నారు. రోజుకు 12 గంటలు పనిచేస్తున్నారు. జీవో నెం.6 ప్రకారంగా వీళ్లకు వేతనాలు కూడా చెల్లించే పరిస్థితి లేకుండా పోతుంది. తక్కువ వేతనాలతో ఎక్కువ గంటలు, ఎక్కువ శ్రమ చేయడమనేది జరుగుతా వుంది. వీళ్లకు సంబంధించినటువంటి ESI సౌకర్యం గానీ, ఆరోగ్య భీమా, పెన్షన్, గ్రాట్యూటీ వంటివి ఏవీ కూడా చట్టపరమైనటువంటివి వర్తించే పరిస్థితి లేదు. ఒక రకంగా వెట్టి చేసినట్లుగా చేస్తున్నారు. కాబట్టి కొన్ని సంవత్సరాల నుండీ ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. 2,500 మందికి సంబంధించినటువంటి సెక్యూరిటీ గార్డ్స్ విషయంలో వీళ్లను పర్మినెంట్ చేసుకోవాలి. తరువాత చట్టపరమైనవన్నీ కూడా వీళ్లకు వర్తింపజేయాలి. వీళ్లలో చదువుకున్నటువంటి వాళ్లకు ప్రమోషన్‌లు కల్పించి అదే

డిపార్టుమెంట్‌లో పర్మినెంట్ చేసుకోవలసిన అవసరం వుంది. చాలా కాలం నుండి నీళ్లు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. దయచేసి ప్రభుత్వం కాస్త సానుకూలంగా, సానుభూతితో ఆలోచించి ఈ 2,500 మందికి న్యాయం చెయ్యాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి ద్వారా తగు సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి (భువనగిరి): అధ్యక్షా, ఇది రూరల్ వాటర్ సప్లయ్ మినిష్టరు గారికి సంబంధించినది. మా నల్గొండ జిల్లాకు ఫ్లోరిన్ సమస్య చాలా తీవ్రంగా వుంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు 1054 గ్రామాలకు నీళ్లు ఇచ్చే ప్రాజెక్టును ఆ రోజు చేపట్టాము. అది ఇప్పుడు గత 6 సంవత్సరాల నుండి కూడా పూర్తి కాకుండా వున్నది. దాని పనులు నత్తనడకన నడుస్తున్నాయి. నా భువనగిరి నియోజక వర్గం, మునుగోడు నియోజక వర్గానికి సంబంధించి పోచంపల్లి మండలంలో, చౌటుప్పల్ మండలంలో ఫ్లోరిన్ నీటి సమస్య చాలా తీవ్రంగా వుంది. అదే విధంగా చౌటుప్పల్ మండలంలో మూసీ కాలుష్యంతో నీరు పొల్యూషన్ అయింది. అక్కడి ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. దానికి సంబంధించి నాబార్డ్‌కు 37 కోట్ల రూపాయలతో ఒక ఎస్టిమేట్ పంపించడం జరిగింది. నాబార్డ్ దగ్గర అది పెండింగ్‌లో పెట్టడం జరిగింది. మంత్రిగారిని ఒకసారి ఆలోచించమని చెబుతున్నాను. ప్రతిపక్ష సభ్యులు వున్నారని అక్కడ పొల్యూషన్ వున్నా కూడా ఇవ్వద్దని అనుకుంటే అది ఇబ్బందికరమైన పరిస్థితి. ప్రతిపక్ష సభ్యులు ఒక్కళ్లే అక్కడ లేరు. అన్ని పార్టీల వాళ్లూ వున్నారు. అందుకని మా జిల్లా మంత్రిగారు ప్రతి మీటింగ్‌లో ఆరు నెలల్లో వస్తుందని చెబుతున్నారు. అది ఇంతవరకూ శాంక్షన్ కాలేదు. అది శాంక్షన్ చేయవలసిందిగా కూడా నేను కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తొందరలోనే ఆ ప్రాజెక్టు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ ఎం. శ్రీధర్ కృష్ణారెడ్డి (నెల్లూరుసిటి): అధ్యక్షా, నెల్లూరు నగరంలో ప్రధానమైన ఇరిగేషన్ కాలువలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారిపోయాయి. 5 లక్షల మంది జనాభాలో ఈ సమస్య వలన 20,30 వేల మందిదాకా చికెన్‌గున్యా, డెంగ్యూ వల్ల చాలా బాధపడ్డారు. నెల్లూరు నగరంలో ప్రధానంగా జాఫర్‌సాబ్ కాలువ, సర్వేపల్లి కాలువ, ఈ రెండు కాలువలు ప్రధానంగా పారుదల కాలువలుగా వున్నాయి. అదే విధంగా నెల్లూరు చెరువు నుండి 8 ప్రధానమైన కాలువలు ఇయ్యాల కాలువ, మల్లప్ప కాలువ, రామిరెడ్డి కాలువ మొదలైన 8 ప్రధానమైన కాలువలు పారుదల లేక అవన్నీ కూడా అబెండెంట్ కెనాల్స్‌గా అయిపోయాయి. ఆ కెనాల్స్‌లో 6 అడుగుల లోతున సిల్ట్ పూడిపొయ్యి, ఆ పూడిక తీసేదానికి అవకాశం లేక ఈ రోజు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా

మారిపోయి నెల్లూరు నగరంలో 5 లక్షల మంది జనాభా ఇబ్బంది పడుతున్నారు. ఆ కెనాల్స్ అన్నీ కూడా పూడ్చేసి మామూలు చిన్న డ్రెయిన్స్‌గా కట్టేదానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారు తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది.

మ. 1.00

శ్రీ వి. యాదగిరి రావు: అధ్యక్షా, నల్గొండ జిల్లాలో ప్రధానంగా వంద ఎకరాల లోపు చెరువులు, కుంటలకు సంబంధించి ప్రభుత్వ నిర్వహణ జరగడం లేదు. దాని వల్ల ఆ చిన్ననీటి వనరుల కింద ఉన్నటువంటి ఆయకట్టు పడిపోయింది. ప్రాజెక్టులు లేని ప్రాంతాలలో చిన్న నీటి వనరులను ఆధునికీకరించడం వల్ల ఆ ప్రాంత మెట్ట రైతులకు ఉపయోగపడుతుంది. నా నియోజకవర్గంలోని చండూరు మండలానికి సంబంధించి కడ్తాల, తుమ్మలపల్లి, గుండ్రపల్లి గ్రామాలలో మంచినీటి ఎద్దడి వచ్చింది. శేషిలేటి వాగు నుండి ఒక ఫీడర్ ఛానల్‌ను మళ్లించడం వల్ల ఆ గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చడానికి అవకాశం ఉంటుంది. ఎస్.సి, ఎస్.టి ఆవాసాలలో చిన్న నీటి వనరులను అభివృద్ధి చేయడం వల్ల వారికి చాలా ఉపయోగంగా ఉంటుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి వి. సునీతాలక్ష్మా రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి తగు సమాధానాన్ని పంపించడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన విషయం. గ్రామీణ జీవన వ్యవస్థకు ప్రతిరూపాలైన, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలైనటువంటి గ్రామీణ చేతి, కుల వృత్తులకు సంబంధించిన విషయం ఇది. గ్రామీణ ప్రాంతాలలోని చేనేత, గీత, మత్స్య కార్మికులు, గంగపుత్రులు, విశ్వ బ్రాహ్మణులు, నాయి బ్రాహ్మణులు, చర్మకారులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, మేదరి, సన్నాయి, రజక, గొర్రెల పెంపకం దారులు వంటి అనేక కులాలు ఈరోజు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. రజక, నాయిబ్రాహ్మణుల, వడ్డెర , ఉప్పర, బోయ, భట్రాజ సహకార సంఘాల కార్పొరేషన్‌లకు సంబంధించి కేవలం 25 లక్షల రూపాయలు ఇచ్చారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలైనటువంటి, లక్షల మంది తమ ఉపాధి సొంతంగా చూసుకునే వారిని ప్రోత్సహించడం కోసం ఈ కార్పొరేషన్లకు లక్షా పదమూడు వేల కోట్ల రూపాయలలో రెండు కోట్ల రూపాయలు కూడా కేటాయించ లేదు. ఈ గ్రామీణ చేతివృత్తులను, కులవృత్తులను ఆదుకోవలసిందిగా, ఉదారంగా ముందుకు రావలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి సంబంధిత మంత్రి ద్వారా సమాధానం పంపిస్తాను.

శ్రీమతి కె. లలితకుమారి(శృంగవరపుకోట): అధ్యక్షా, విజయనగరం జిల్లా, నెల్లిమర్ల నియోజకవర్గం, పూసపాటి రేగ మండలం, కొవ్వాడ అగ్రహారానికి చెందిన కోట్ల పైడినాయుడనే ఒక రైతు ఈరోజు ఉదయం మరణించడం జరిగింది. అప్రకటిత విద్యుత్ కోత కారణంగా, పగలంతా కరెంట్ ఉండడం లేదు. ఈరోజు తెల్లవారుజామున విద్యుత్ సప్లై రావడంతో పొలానికి అతను నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. ఉదయం మూడు గంటల ప్రాంతంలో పాముకాటుకి గురై చనిపోవడం జరిగింది. ఈ కుటుంబానికి ఇతనే ఆధారం. ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగానే ఈయన మరణించడం జరిగిరిది. విద్యుత్ పైన ప్రభుత్వానికి సరైన విధానం ఉందా లేదా అని అడుగుతున్నాను. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతాలక్ష్మా రెడ్డి : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పింది నోట్చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి ద్వారా సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ ఆరేపల్లి మోహన్ : అధ్యక్షా, కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గానికి సంబంధించి గత నెలలో 22, 23 వ తేదీన వచ్చిన భారీ వర్షం వల్ల దాదాపు 12 గ్రామాల రైతుల యొక్క పంట నష్టపోయింది. రైతులకు దయచేసి వెంటనే నష్టపరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరీంనగర్ పట్టణంలోని మహిళా డిగ్రీ కాలేజీలో ఉర్దూ మీడియంకి సంబంధించిన ఉపాధ్యాయులు లేరు. గత నాలుగు సంవత్సరాల నుండి విద్యావాలంటీర్లతోనే నడిపిస్తున్నారు. ఉర్దూ మీడియంకి సంబంధించిన ఉపాధ్యాయులను నియమించాలని మీ ద్వారా గౌరవ ఉన్నత విద్యా శాఖా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : దయచేసి సింగిల్ సబ్జెక్ట్‌కి కన్‌ఫైన్ అవ్వండి.

శ్రీమతి వి. సునీతాలక్ష్మా రెడ్డి : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రుల ద్వారా సమాధానం పంపించడం జరుగుతోంది.

## అర్జీల సమర్పణ (కొనసాగింపు)

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, ఇది పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న శ్రీ ఆరోగ్య కార్యకర్తల వేతన సవరణకు సంబంధించి పిటీషన్.

(ఈ సందర్భంగా సదరు పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ బండారు సత్యానందరావు : అధ్యక్షా, గోపాల మిత్ర ద్వారా సేవలు అందిస్తున్న వారికి సంబంధించిన పిటీషన్ ఇది. దీనికి సంబంధించి సుమారు రెండు వేల మంది రాష్ట్రంలో పనిచేస్తున్నారు. వారు పన్నెండు వందల రూపాయల గౌరవ వేతనం పొందుతున్నారు. వారు 24 గంటలూ పనిచేస్తున్నారు. జీతం వస్తుందనే ఆలోచనతో రైతులు కూడా వీరికి ఏ విధమైన రుసుం చెల్లించే అవకాశం లేదు. వాళ్ల కుటుంబాన్ని పోషించడానికి ఇబ్బంది పడుతున్నారు. చాలీ చాలని జీతంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి వీరికి కనీసం అయిదు వేల రూపాయల వేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా సదరు పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ ఎల్. రమణ (జగిత్యాల): సార్, .............

MR. DEPUTY SPEAKER: Please don't do like that. If you want to give the petition, you need to inform the House earlier.

శ్రీ ఎల్. రమణ (మైక్ లేకుండా) : అధ్యక్షా, చేనేత కార్మికులు ఆందోళనలో ఉన్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుంది. . We will take it up.

శ్రీ ఎల్. రమణ (మైక్ లేకుండా) : రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత కార్మికులకు ...........

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : రమణ గారూ, I am advising you, the Government is ready with the Statement. మినిస్టర్ గారు రావాలి. You please wait ... It is in the agenda. We will do it.

MS. CHRISTINE LAZARES: Speaker Sir, ever since Obama has become the President of the United States of America, there has been a lot of change. Sir, I know that you are very particular about the petitions. So, I expect that you take action with regard to this petition. Sir, the Members of the HIV Legislators' Forum have attended a very very interesting programme where the women of the oldest profession have come together wanting a change. I am giving their petition to you in the form of a proposal where you can have a pilot project. I hope you take personal interest and see that it is done for them.

(The petition was sent to the Chair)

శ్రీమతి పి. ఎం. కమలమ్మ (బద్వేలు): థాంక్యూ సార్. ఎన్.జి.ఓస్ కమిటీ, ఏ.ఎన్.టి.యు.సి, కాంట్రాక్ట్ యూనైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ నుండి వచ్చిన విన్నపం. ఈ విన్నపం ప్రకారం 2001 సంవత్సరం నుండి రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలో 3640 కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించడం జరిగింది. ఇందులో కడప జిల్లాలో 129 మంది మగ ఆరోగ్యకార్యకర్తలు, 45 మంది ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్ట్స్ అపాయింట్ అయ్యారు. వీరికి 8 నెలల నుండి సాలరీస్ లేవు. పులివెందులకు సంబంధించి పిదనంచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చవ్వారిపల్లి .............

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : బ్రీఫ్‌గా మెన్షన్ చేసి పిటీషన్ ఇవ్వండమ్మా.

శ్రీమతి పి. ఎం. కమలమ్మ: హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్ మీద వీలైనంత త్వరగా వీరికి సాలరీస్ ఇవ్వాలని కోరుతున్నాను. దైనందిన జీవితం గడపాలంటే వారికి సాలరీస్ తప్పనిసరి అధ్యక్షా. కాబట్టి తప్పకుండా కన్సిడర్ చేసి as early as possible ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా సదరు పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ కె.వి. నాగేశ్వర రావు(తణుకు): అధ్యక్షా, రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి సంక్షేమ హాస్టల్స్ చాలా ఉన్నాయి. కొద్దిగా పవర్‌కట్ వల్ల మెరిట్ స్టూడెంట్స్ నాన్ మెరిట్ అవుతున్నారు. కంపార్ట్‌మెంట్ డివిజన్‌లో పాస్ అయ్యే వారు ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది. ప్రతి హాస్టల్‌లో సోలార్ లైట్స్ అరేంజ్ చేస్తే దానిని అధిగమించవచ్చు. దీనివల్ల పాస్ ఉత్తీర్ణత పెరిగే అవకాశం ఉంది. వారికి మంచి అవకాశం ఇచ్చినట్లు ఉంటుంది. కాబట్టి తొందరగా కార్యరూపం దాలిస్తే చాలా మందికి మంచి చేసిన వారం అవుతామని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని , మంత్రి గారిని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా సదరు పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ పి. రామకృష్ణారెడ్డి(మాచర్ల): అధ్యక్షా, గుంటూరు జిల్లా మాచర్ల నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. విద్యా పరంగా జిల్లాలో 67 శాతం తో చివరి స్థానంలో ఉంది. మా ప్రాంతంలో విద్యాసంస్థను నెలకొల్పడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. విద్యాదాతలు కొంతమంది ధైర్యం చేసి ఒక విద్యాసంస్థను నెలకొల్పడం జరిగింది. ఆ విద్యాసంస్థలో 450 మంది విద్యార్థులు

చదువుకోవడం జరుగుతుంది. అందులో 300 మంది ఆడపిల్లలు చదుకోవడం జరుగుతోంది. ఆ కాలేజీకి ఎడమ వైపు ఒక బార్ అండ్ రెస్టారెంట్కి, కుడి వైపు ఒక బార్ అండ్ రెస్టారెంటుకి అనుమతులు ఇవ్వడం జరిగింది.

మ.1.10

దేవాలయానికి, కాలేజిలకు కనీసం వంద మీటర్ల దూరంలో మాత్రమే మద్యం షాపులకు, బార్లకు అనుమతులివ్వాలి. కానీ ఇక్కడ కేవలం పది నుంచి ఇరవై మీటర్ల దూరంలోనే అనుమతులు ఇవ్వడం జరిగింది. అలా అనుమతించిన అధికారులపై తక్షణం తగిన చర్యలు తీసుకోవాలి. వెంటనే అటువంటి బార్లను తీసివేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(గౌరవ ఉపసభాపతికి పిటీషన్ పంపించారు)

శ్రీ ఎ.సురేష్(ఎర్రగొండపాలెం): అధ్యక్షా, ఈ పిటీషన్ ప్రకాశం జిల్లా దోర్నాల మండల ప్రజలకు సంబంధించినది. దోర్నాల మండల ప్రజలు రాజధాని నగరమైన హైదరాబాదుకు రావడానికి వయా మార్కాపురం గానీ, కర్నూలు నుంచి గానీ ప్రయాణిస్తుంటారు. మార్కాపురంనుంచి హైదరాబాదుకు వయా శ్రీశైలం బస్సు సౌకర్యం కల్పిస్తే వారికి ప్రయాణఖర్చు తగ్గడంతోబాటు ప్రయాణ దూరం కూడా తగ్గుతుందని వారు పిటిషన్ అందించారు. దోర్నాల మండల ప్రజల సౌకర్యార్థం దోర్నాల నుంచి వయా శ్రీశైలం హైదరాబాదుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా దోర్నాలలో బస్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి వెంటనే నిర్మాణం ప్రారంభించాలని ఆర్టీసి ఉన్నతాధికారులను కోరుతున్నాను. ఈ పిటీషన్ను మీకు పంపిస్తున్నాను.

(గౌరవ ఉపసభాపతికి పిటీషన్ పంపించారు)

శ్రీ ఎ.కాళీ కృష్ణ శ్రీనివాస్(ఏలూరు)(ఆళ్ల నాని): అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో జిల్లా కేంద్ర ఆసుపత్రి గురించి మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకరావాలనుకుంటున్నాను. జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణానికి గతంలో దివంగత ముఖ్యమంత్రిగా మా ప్రియతమ నేత డా.రాజశేఖరరెడ్డిగారు ఉన్న కాలంలో అప్పటి వైద్య, ఆరోగ్య శాఖమంత్రి అయిన ప్రస్తుత ముఖ్యమంత్రిగారి చేతులమీదగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి ఇప్పటివరకు కూడా నిధులు పూర్తి స్థాయిలో విడుదల కాకపోవడంవల్ల నిర్మాణం ఆగిపోయింది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం ఆగిపోవడంవలన జిల్లాలోని రోగులందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడ నిర్మాణం పూర్తి కాకపోవడంతో దుమ్ము, ధూళి ఎక్కువగా ఉండడంతో రోగులకు ఇబ్బందిగా తయారైంది. ఇది చాలా ముఖ్యమైన విషయం. గత ఆర్థిక సంవత్సరంలో కొద్ది మొత్తంలో మాత్రమే నిధులు విడుదల చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అయినా పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను. సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో పూర్తి స్థాయిలో అనగా మిగిలిన మూడు కోట్ల రూపాయలను విడుదల చేసినచో జిల్లా ఆసుపత్రి పనులు పూర్తవుతాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః నానిగారూ, మీరు మెన్షన్ చేసి పిటిషన్ పంపించాలి.

శ్రీ ఎ.కాళీ కృష్ణ శ్రీనివాస్(ఆళ్ల నాని)ః అధ్యక్షా, మరొక అంశముంది. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఐదారు ట్రామా కేర్ సెంటర్లను మంజూరు చేస్తే వాటిలో ఒకటి పశ్చిమ గోదావరి జిల్లాకు కేటాయించారు. దీనికి సంబంధించి సుమారు కోటీ యాభై లక్షల రూపాయలు మంజూరు చేయడంతో భవన నిర్మాణం పూర్తయింది. కానీ ఆ సెంటరుకు అవసరమైన డాక్టర్లను, ఇతర సిబ్బందిని నియమించకపోవడంవల్ల అక్కడున్న బిల్డింగ్, వైద్య పరికరాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. కావున వెంటనే డాక్టర్లను నియమించాలని కోరుతున్నాను.

(గౌరవ ఉపసభాపతికి పిటీషన్ పంపించారు)

శ్రీ ఎం .లింగారెడ్డి(ప్రొద్దుటూరు)ః అధ్యక్షా, కడప జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలోని పద్నాలుగు మండలాలలోని 69 వేల ఎకరాలలో సాగుచేసిన శనగపంట అనగా బెంగాల్‌గ్రామ్ వేరుకుళ్లు తెగులు వలన పూర్తిగా నాశనమయ్యింది. దానికి నష్టపరిహారంగా ప్రభుత్వం నుంచి ఇన్‌పుట్ సబ్సిడీ కోసం జిల్లా కలెక్టర్‌గారిద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ముఖ్యమంత్రిగారు నిర్వహించిన రెవ్యూ మీటింగ్‌లో కూడా ఈ విషయమై కోరడం జరిగింది. రైతులు 69 వేల ఎకరాలలో పంట పూర్తిగా నష్టపోయారు. దయచేసి ఆ రైతులకు నష్టపరిహారం మంజూరు చేయవలసిందిగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

(గౌరవ ఉపసభాపతికి పిటీషన్ పంపించారు)

# ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం)ః అధ్యక్షా, రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో వార్డు సభ్యుల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ వరకు సుమారు 82 వేల మంది మహిళా ప్రతినిధులున్నారు. ఈ మధ్య కాలంలో చట్టసభల్లో కూడా మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించేందుకు రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టడం, ఆమోదం పొందడం జరిగింది. మహిళా ప్రజాప్రతినిధుల గురించి అనేక సందర్భాల్లో చర్చకు వచ్చినపుడు మహిళలు పరిపాలనలో ఫెయిలయ్యారని అందరూ చెబుతుంటారు. ప్రభుత్వానికి నా కోరిక ఏమంటే, మహిళా ప్రజాప్రతినిధులకు పంచాయతీరాజ్ సంస్థలద్వారా అవసరమైన శిక్షణ ఇచ్చి, ప్రజా సమస్యలను ఎలా పరిష్కరించాలో వారికి కట్టుదిట్టంగా తెలియజేసేందుకు జిల్లా స్థాయిలో ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రజాప్రతినిధులకు అనేక రకాలైన సమస్యలు ఉన్నాయి. కానీ అవిద్య, అవగాహన లేకపోవడం, రాజకీయ కారణాలు, కట్టుబాట్లు, సంప్రదాయాల వలన మహిళలకు చట్టపరంగా అవకాశాలు ఇచ్చినప్పటికీ కూడా వారు పూర్తిగా ఆ అధికారాలను సద్వినియోగం చేసుకోకపోవడంవల్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రతి జిల్లాలో కూడా శిక్షణ సంస్థలను నెలకొల్పి, మహిళా ప్రజాప్రతినిధులకు వారికున్న వారి అధికారాలను ఎలా ఉపయోగించాలి, అభివృద్ధి కార్యక్రమాలు ఎలా చేపట్టాలనే అంశాలపై శిక్షణ ఇప్పించాలని పంచాయతీరాజ్ శాఖమంత్రిని కోరుతున్నాను. ఎందుకంటే "మహిళలు నేర్వగరాని విద్య గలదే ముద్దార నేర్పించగన్" అన్నట్లుగా ఏ రంగంలో అయినా కూడా మహిళలు మంచి పేరు

తెచ్చుకోవడానికి, పట్టుదలతో పనిచేయడానికి అవకాశం ఉంది. కావున మహిళా ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇప్పించే విధంగా కృషి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.జైపాల్ యాదవ్(కల్వకుర్తి)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం అతి ప్రధానమైనది. ఈరోజు రాష్ట్రంలోని పది శాతం జనాభాకు సంబంధించిన సమస్య. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యుత్ విధానంలో సరైన పద్ధతి లేనందువల్ల మన రాష్ట్రంలో విద్యుత్ కొరత తీవ్రంగా ఏర్పడింది. రాష్ట్రంలోని చిన్న తరహా పరిశ్రమదారుల సంఘం నిన్న ఒక సమావేశం పెట్టుకొని ఒక తీర్మానం చేశారు. ప్రభుత్వం పరిశ్రమలకు అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయకపోతే చిన్న తరహా పరిశ్రమలన్నింటిని మూసివేస్తామని వారు గట్టిగా చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కలిపి చిన్న తరహా పరిశ్రమలు వేల సంఖ్యలో ఉన్నాయి. వీటిలో లక్షలాది మంది కార్మికులు ఉన్నారు. ఈ పరిశ్రమలను యజమానులు మూసివేస్తే లక్షలాది మంది కార్మికులతోబాటు, దినసరి వేతనం మీద ఆయా పరిశ్రమల్లో పనిచేసేవారు రోడ్డున పడతారు. తత్ఫలితంగా ఆయా పరిశ్రమల్లో ఉపాధి పొందుతున్నవారు, ఆధారపడ్డవారు ఆదాయం కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురై రోడ్డున పడే స్థితి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పరిశ్రమలకు ఒక రోజు పవర్ హాలిడే ప్రకటించింది. అలాగే పరిశ్రమలకు ప్రతి రోజూ సాయంత్రం నాలుగు గంటల నుండి విద్యుత్ కోత విధిస్తున్నది. పవర్ హాలిడేను మూడు రోజులకు పెంచడంవలన పరిశ్రమలు ఎక్కువ సంఖ్యలో మూతపడే అవకాశముంది. విద్యుత్ రంగ విషయంలో ప్రభుత్వానికి దూరదృష్టి లేక, సరైన భవిష్యత్తు అంచనాలు లేకపోవడంతో తీవ్ర ఒడిదుడులకు గురవుతున్నది. వ్యవసాయాధారిత పరిశ్రమలు, కోళ్ల పరిశ్రమలు, పాడిపరిశ్రమలు, పాలశీతలీకరణ కేంద్రాలతో సహా పాల కేంద్రాలన్నీ ఇబ్బందుల పాలవుతున్నాయి. రాష్ట్రంలో పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కరెంట్ కోతవల్ల వ్యవసాయం పూర్తిగా దెబ్బతింది. విద్యార్థులు పరీక్షలకు బాగా ప్రిపేర్ కాలేక, సరిగా రాయలేకపోతున్నారు. రంగారెడ్డి జిల్లాలోని వాటర్ స్కీములకు, హాస్పిటల్స్‌కు, హాస్టళ్లకు విద్యుత్ కోత విధించడంవలన ప్రజలు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యమంత్రిగారి తరపున శ్రీ పొన్నాల లక్ష్మయ్యగారు మొన్న శాసనసభలో ప్రకటన చేసిన తరువాత కూడా విద్యుత్ సరఫరా పరిస్థితి దుస్థితిలో, దీనావస్థలో ఉంది. ఎక్కడా కూడా సమస్యలను రెక్టిఫై చేయలేదు. ఏడు గంటలపాటు వ్యవసాయానికి విద్యుత్ ఇస్తామని చెబుతున్నా గానీ ఎక్కడ కూడా అయిదు గంటలకు మించి ఇవ్వడంలేదు. దానితో అసలు సమస్య ఎదురవుతున్నది. రంగారెడ్డి జిల్లాలో విద్యుత్ కోతకు నిరసనగా సబ్‌స్టేషన్ల ఎదుట రైతులు, ప్రజలు ధర్నా చేస్తున్నందున వికారాబాదు రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ విధంగా రాష్ట్రంలో జటిలంగా తయారైన విద్యుత్ సమస్య కారణంగా అనేక పరిశ్రమలు మూతపడి లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయి, ఉపాధి కోల్పోయి బాధలు పడుతున్నారు. కార్మికులకు పని దొరక్కపోవడం ఒక వైపు, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసే శక్తి లేకపోవడం మరోవైపు–వీటివల్ల తినడానికి రెండు పూటలా తిండి కూడా కరవు అయ్యే పరిస్థితి ఏర్పడింది.

మ.1.20

ఇది ఒక్కరికి సంబంధించిన సమస్య కాదు. ప్రభుత్వానికి సంబంధించిన సమస్య. దీన్ని ఛాలెంజ్‌గా తీసుకొని, ప్రెస్టేజీగా తీసుకొని ఈ విద్యుత్ సమస్యను తీర్చి పరిశ్రమలు మూత పడకుండా చూడవలసిన బాధ్యత ఈరోజు ప్రభుత్వం పైన ఉంది. వ్యవసాయాన్ని కాపాడాలి, పరిశ్రమలను కాపాడాలి, విద్యను కాపాడాలి,

మంచి నీటి సమస్యను తీర్చాలి. రాష్ట్రంలో మొత్తం అన్ని సక్రమంగా చేసి ప్రభుత్వం పేదలకు, కార్మికులకు, కర్షకులకు అన్ని విధాలా రక్షణ కల్పించాలని నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి దీనిపైన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రి గారు స్పందించి ఆదేశాలు జారీ చేసి ఈ పద్ధతిని సక్రమమైన మార్గంలో పెట్టడానికి కృషి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER : Kishan Reddy garu on Special Mention.

(INTERRUPTIONS)

If you want to submit a petition, you need to give it to in advance and take the approval. There is a procedure. ఎవరన్నా సీనియర్ మెంబర్లను అడగండి. లేకపోతే పిటీషన్‌ను నాకు పంపించండి. I will definitely give you an opportunity. Send me the petition. I will give you an opportunity.

శ్రీ జి.కిషన్ రెడ్డి : సార్ ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఇటీవల కోపెన్‌హెగెన్ లో ప్రపంచ దేశాలకు సంబంధించి ప్రముఖుల సమావేశం జరిగింది. ఈరోజు ప్రపంచంలో గ్లోబెల్ వార్మింగ్ పెరిగి పోతున్నది. హీట్ పెరుగుతున్నది. సముద్ర మట్టం పెరగనున్నది. వర్షాలు తగ్గుతున్నాయి, వాతావరణ సమతుల్యం తగ్గుతున్నది. కాబట్టి అనేక దేశాలు ఈ ప్రపంచంలో వస్తున్న గ్లోబల్ వార్మింగ్‌ను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలని... మన ప్రధాన మంత్రి గారైన మన్మోహన్ సింగ్ గారు కూడా ఆ సదస్సుకి వెళ్లి రావడం జరిగింది. వచ్చిన తరువాత ఢిల్లీలో సమావేశం పెట్టారు. అనేక రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలో ఇంత వరకూ ఆ దిశలో ఏ రకమైన చర్యలు తీసుకోలేదు. అడవులను రక్షించాలని, చెట్లను నరక కూడదని, విద్యుత్, నీరు, పెట్రోలు, డీజిల్ వీటన్నింటిని సేవ్ చేయాలని, పచ్చదనాన్ని పెంచాలని, ప్లాస్టిక్‌ను నిషేధించాలని అనేక రకాలుగా అంతర్జాతీయ సదస్సులో యునైటెడ్ నేషన్స్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరిగింది. నిన్న నేను మీరిచ్చిన అనుమతితో ఈ స్పెషల్ మెన్షన్ ద్వారా 9000 చెట్లను నరికేస్తున్నారని మీ దృష్టికి తీసుకు రావడం జరిగింది. గత నెల 22 వ తేదీన హైకోర్టు ఆ చెట్లను నరకకూడదని ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘిస్తూ స్పష్టంగా నిన్న తీసిన ఫొటోలు కూడా సాక్ష్యంగా ఉన్నాయి (ఫొటోలను చూపిస్తూ).

(ఫొటోలను గౌరవ ఉపసభాపతికి పంపడం జరిగింది)

చెట్లను నరికేసారు, కాబట్టి మీరు జోక్యం చేసుకొని హైకోర్టు ఆదేశాలను, వాల్టా చట్టాన్ని, సుప్రీం కోర్టు ఆదేశాలను, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఆ చెట్లను నరుక కుండా......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారూ ఒక్క నిమిషం. Let us leave the High Court Order aside. I request the Hon'ble Minister to convene a meeting in this regard. It is a serious issue. దయచేసి మీరు దాన్ని వెంటనే ప్రయారిటీలోకి తీసుకోండి. Now we will go onto discussion on Demands. Gampa Govardhan garu………….

(INTERRUPTIONS FROM SRI L.RAMANA, TDP)

రమణా గారూ, నేను మీకు ఇంతకు ముందే చెప్పాను. Listen to me. I have advised you already. The Government is prepared with the Statement. Let us move on to the Demands. Let the discussion on Demands come then we will take it up.

(INTERRUPTIONS)

ఏమని చెబుతారు. ఇప్పుడు మీరు అడిగేది స్టేట్‌మెంటు గురించే కదా. చెప్పండి.

శ్రీ ఎల్.రమణ : అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికుల ఆకలి చావుల ఆత్మహత్యలకు ఆనాడు స్వర్గీయ వైస్.రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నల్గొండ జిల్లాలో మీ అప్పులన్నీ మాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 2008లోనే రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత సంఘాల అప్పులన్నింటికీ సంబంధించిన సమాచారాన్ని సేకరించుకొని 2009 ఫిబ్రవరి ఓట్ ఆన్ అకౌంట్‌లో రూ.365 కోట్లను ప్రవేశ పెట్టి, సాధారణ బడ్జెట్‌లో కూడా రూ.365 కోట్లను కేటాయింప చేసి కూడా నిధులను ఇవ్వక పోవడం వలన.....

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : మీ ఇస్యూకి సంబంధించి స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం రెడీగా ఉంది. They will give it at the right time. I have already advised you.

శ్రీ ఎల్.రమణ : వాళ్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

MR.DEPUTY SPEAKER : We understand your concern. We will definitely take it up.

(INTERRUPTIONS)

Please sit down Gampa Govardhan garu. రమణా గారు కూర్చోండి. We will go onto the Demands first then we will take it up. We will take it up. I have told you we will take it up.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

Janardhan Reddy garu, you have asked for an Adjournment Motion. వాయిదా తీర్మానంలో మీరు లేవనెత్తిన సమస్యను ప్రభుత్వం స్పందించి స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. That itself is a relief. You should be flexible. వాయిదా తీర్మానంపై ప్రభుత్వమే స్పందించి మీకు తప్పకుండా స్టేట్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చాక మీరు పట్టుదలతో ఉంటే ఎట్లా? స్టేట్‌మెంట్ వస్తుందని చెబుతున్నాను గదా. మీరు కూర్చోండి. Please sit down. The day is not over. Please sit down.

(అంతరాయం కొనసాగించారు)

It's very unfortunate. వాయిదా తీర్మానంలో మీరు అడిగిన దానికి గవర్నమెంటు ఒప్పుకొని స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పిన తరువాత మీరు ఫ్లెక్సిబుల్‌గా ఉండాలి.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, subject to correction, సంబంధిత మంత్రి నిన్న మాట్లాడారు. స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేసుకొని స్పీకర్ గారికి చెప్పి వారు ఎప్పుడు అనుమతిస్తే అప్పుడు స్టేట్‌మెంట్ చేయమని చెప్పాను. కనుక స్టేట్‌మెంట్ చేస్తామని సభలో కమిట్ అయిన తరువాత చేయకుండా ఉండే ప్రశ్నే లేదు. నేను కనుక్కుంటాను.

డా.నాగం జనార్ధన్ రెడ్డి (మైకు లేకుండా) : స్టేట్‌మెంట్ ఈరోజు ఇస్తామన్నారు.

డా.కె.రోశయ్య : కాదండీ (శ్రీ జనార్ధన్ రెడ్డిని ఉద్దేశించి) నేను నిన్ననే చెప్పాను అంటున్నాను. ఈరోజు స్టేట్‌మెంట్ చేస్తామని అన్న మాటకే మీరు వివరంగా తయారు చేసుకొని స్పీకర్ గారికి లెటర్ ఇచ్చి రేపు చేయండని నిన్న చెప్పాను. కాబట్టి వారిని కనుక్కొంటాను. వారు ఇప్పుడు సభలో లేరు కనుక్కొని చెబుతాను. ఒకవేళ బయటకు వెళ్లి ఉంటే వచ్చే వర్కింగ్ డే 17 వ తేదీ అవుతుంది. ఆరోజు స్టేట్‌మెంట్ చేస్తారు.

(మరలా పండగ వస్తుందని టిడిపి సభ్యులు అన్నారు)

అధ్యక్షా, స్టేట్‌మెంటుకి సంబంధించి వారందరూ అడిగారు. మంత్రి గారు ఇప్పుడు సభలో లేరు కాబట్టి 17వ తేదీన స్టేట్‌మెంటు చేయిస్తాను.

## 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై చర్చ(కొనసాగింపు)

శ్రీ గంపా గోవర్ధన్ (కామారెడ్డి) : సార్, డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చిన మా నాయకులు చంద్రబాబు నాయుడు గారికి, మీకు....

(అవకాశం ఇచ్చింది స్పీకర్ గారు అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

ఆగండి, ఆగండి, తొందర పడకండి (అధికార పక్ష సభ్యులనుద్దేశించి). స్పీకర్‌గా మీకు మొదటగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER : No interruptions please.

శ్రీ గంపా గోవర్ధన్ : మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ఒక పక్క సంతోషంగా ఉంది, మరొక పక్క ప్రస్తావించే అంశాలు చాలా బాధాకరంగా ఉన్నాయి. లక్షా పదమూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్ అని గొప్పగా చెప్పుకుంటున్నటువంటి ప్రభుత్వం రాష్ట్ర జనాభాలో సుమారు మూడొంతుల జనాభా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమాన్ని కేంద్రంలో ఉన్నటువంటి, రాష్ట్రంలో ఉన్నటువంటి పాలకులు విస్మరించడం మూలాన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి సంబంధించినటువంటి నిధులు అంకెల గారడీ లాగా కేటాయింపులు

మాత్రం ఘనంగా ఉన్నాయి. ఖర్చు మాత్రం చాలా తక్కువ చేస్తూ బడుగు, బలహీన వర్గాలను ఈ ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని మీ ద్వారా తెలియచేస్తున్నాను. 2010–11 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగానికి చెప్పుకోదగ్గ స్థాయిలో నిధులు కేటాయించ లేదు. ఒక లక్షా పదమూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్ అని చెప్పుకున్న ఈ సంవత్సరంలో సంక్షేమ రంగానికి రూ.4774.22 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే 4.22 శాతం నిధులనే కేటాయించడం జరిగింది. 80 శాతం ఉన్న ఈ వర్గాలకు మొత్తం బడ్జెట్‌లో కేవలం 4.22 శాతం కేటాయించడం ఈ రంగం పై ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉన్నదో దీని వలన తెలుస్తున్నది.

మ.1.30

అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత అయిదు సంవత్సరాల నుంచి ప్రతి బడ్జెట్‌లో అంకెలను ఘనంగా చూపుతున్నది తప్ప ఖర్చు మాత్రం చేయడం లేదని ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2003-2004 సంవత్సరానికి రూ.1538.26 కోట్లు కేటాయిస్తే ఖర్చు చేసింది రూ.1630.93 కోట్లు అంటే కేటాయింపుల కంటే ఖర్చు ఎక్కువ చేసిందనే సంగతి గుర్తు చేస్తున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2004-2005 సంవత్సరానికి రూ. 1711.75 కోట్లు కేటాయిస్తే , రూ. 1550.47 మాత్రమే ఖర్చు చేశారు. 2005-2006 సంవత్సరానికి రూ.2004.82 కోట్లు కేటాయిస్తే, రూ.1475.35 మాత్రమే ఖర్చు చేశారు. 2006-2007 సంవత్సరానికి రూ.2670.67 కోట్లు కేటాయిస్తే రూ.1972.25 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ రకంగా లెక్కలు చూస్తే గత అయిదు సంవత్సరాలలో అంటే 2004-2005 నుంచి 2008-2009 వరకు సంక్షేమ రంగానికి కేటాయించిన బడ్జెట్ రూ.13705.50 కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది కేవలం రూ.1174.2 కోట్లు, ఇరవై శాతం అంటే రూ. 2,631.26 కోట్లు ప్రభుత్వం కోత విధించింది. ఈ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను గత అయిదు సంవత్సరాల కాలంలో ఏ విధంగా అణగదొక్కుతున్నదనేది తెలుస్తున్నది. బడుగు, బలహీన వర్గాలకు మేలు చేస్తుందని చెప్పుకునే ఈ ప్రభుత్వం కేటాయింపు, ఖర్చు చూస్తే ఏ విధంగా వ్యత్యాసం చూపుతున్నారనేది స్పష్టంగా కనబడుతున్నది.

అదే విధంగా, బలహీన వర్గాల విద్యార్థులకు సంబంధించిన ఉపకార వేతనాలు, బోధనా ఫీజుల చెల్లింపులకు 14 వందల కోట్ల రూపాయలు అంచనా వేయగా ప్రభుత్వం కేటాయించింది ఒక వెయ్యి ముప్పై రెండు కోట్ల రూపాయలు మాత్రమే. ఏ విధంగా ఇది విద్యార్థులకు ఉపయోగపడుతుంది, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ఏ విధంగా ఇది తోడ్పడుతుంది, ఏ విధంగా విద్యార్థులు పైకి రావడానికి ఉపయోగపడుతుందనేది ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరమున్నది.

అదే విధంగా 2009-2010 సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన నిధులకంటే 2010-2011 సంవత్సరం బడ్జెట్‌లో యస్.సిలకు డెబ్బై కోట్లు, ఇబిసిలకు డెబ్బై కోట్లు తక్కువ కేటాయించడం జరిగింది. అదే విధంగా యస్.టి విద్యార్థులకు 2009-2010 సంవత్సరంలో రూ.600 కోట్లు కేటాయించగా 2010-2011

సంవత్సరంలో రూ.536 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలే తప్ప ప్రభుత్వం రూ.74 కోట్లు కోత విధించిన సంగతి కూడా గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా ఇబిసి విద్యార్థులకు 2009-2010 సంవత్సరంలో రూ.350 కోట్లు కేటాయిస్తే 2010-2011 సంవత్సరంలో కేవలం రూ.300 కోట్లు మాత్రమే కేటాయించింది. అంటే గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి ప్రభుత్వం కోత విధించిందన్న సంగతి గుర్తు చేస్తున్నాను. ఇప్పుడు జనాభా ప్రాతిపదిక పెరిగింది, బడ్జెట్ పెరిగింది, విపరీతంగా ధరలు పెరుగుతున్నందున బడుగు బలహీన వర్గాలవారు ఒక ప్రక్క అలమటిస్తున్నారు. ఈ ప్రభుత్వం పెంచాల్సిన బడ్జెట్‌ను తగ్గిస్తూ కోతలు విధిస్తుంటే ఏ విధంగా బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా, బలహీన వర్గాల కార్పోరేషన్‌లకు నిధుల కొరత చూస్తే, అన్ని సంక్షేమ రంగాలను ముందుకు తీసుకుపోతామని చెప్పుకునే ఈ ప్రభుత్వం ఉద్యోగుల జీత భత్యాలకు సరిపడే కేటాయింపులే తప్ప సమాజంలోని అన్ని సంక్షేమ వర్గాల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా బడ్జెట్ కేటాయింపులు లేవని స్పష్టంగా కనబడుతున్నది.

అదే విధంగా, చేనేత రంగానికి 2009-2010 ఆర్థిక సంవత్సరంలో ఎలక్షన్‌ల సమయంలో ముఖ్యమంత్రి గాని నాయకులు గాని మంత్రులు గాని ప్రతి నియోజక వర్గంలో తిరుగుతూ ప్రతి బహిరంగ సభలో చెప్పిందేమిటంటే సిరిసిల్లలో గాని చీరాలలో గాని (ఇది ముఖ్యమంత్రి గారి స్వంత నియోజక వర్గం) రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు గత అయిదు సంవత్సరాలలో 700 మందికి పైగా చనిపోయారు. వారిని అన్ని విధాలుగా ఆదుకొంటామని చెప్పిన ప్రభుత్వం వారి గురించి పట్టించుకోలేదు. స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి గారు చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేస్తామని కూడా చెప్పారు. ఈ ప్రభుత్వం రూ.312 కోట్లు చేనేత కార్మికులకు బడ్జెట్‌లో కేటాయించి ఈరోజు వరకు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇంకా ఎంత మంది చేనేత కార్మికులు చనిపోవాలో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరుతున్నాను. దయచేసి ఇప్పటికైనా చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా, ఉపాధి హామీ పథకంలో పేదలకు వంద రోజుల పని కల్పించడం కొరకు మరో ఆరు వేల కోట్ల రూపాయలను ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. కాని రాష్ట్రంలో జనవరి వరకు రూ.3,200 కోట్లు మాత్రమే వినియోగించుకోవడం జరిగింది. అయితే, జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద 2009 సంవత్సరంలో రూ.6 వేల కోట్లు కేటాయించడం జరిగింది. అంటే పది శాతం రాష్ట్రం వాటాగా రూ.300 కోట్లు కేటాయించారు. 2009-2010 సంవత్సరంలో రూ.6 వేల కోట్లు ఇచ్చింది. 2010-2011 సంవత్సరంలో అన్ని నిధులు కేటాయించినా రాష్ట్ర వాటా రెట్టింపు చేయాల్సిన అవసరమున్నది. ఆ విధంగా రాష్ట్ర వాటాను రెట్టింపు చేసినట్లైతే వంద రోజుల పని కల్పించి, గ్రామాలలో కరవుతో అల్లాడుతున్న ప్రజానీకాన్ని ఆదుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులను కేటాయించాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

గ్రామాలలో గ్రామ సభలు పెట్టి నిర్దేశించిన పనులను, కార్యక్రమాలను గ్రామ సభల ద్వారా చేయమంటే చేయడం లేదు. హైదరాబాదు నుంచి జి.ఓలను తయారు చేసి గ్రామ సభలను విస్మరించి కాంగ్రెస్ కార్యకర్తలకు పనలు కల్పించడానికి మాత్రమే ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతున్నదని తెలియజేస్తున్నాను. నేను మంత్రి గారికి గుర్తు చేసేదేమంటే ఇరవై కోట్ల రూపాయలను స్వంత నియోజక వర్గానికే కేటాయించిన సంగతి గుర్తుచేస్తున్నాను. మా జిల్లాలో ఒక్క నియోజక వర్గానికి కాంగ్రెస్ కార్యకర్తల కోసం రెండున్నర కోట్ల రూపాయలను కేటాయించిన సంగతి గుర్తుచేస్తున్నాను. ఈ విధంగా ఉపాధి హామీ పథకం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఉపాధి కల్పించే పథకంగా మారిందని గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా ప్రోత్సాహకాలు, రాయితీల కోసం రూ.150 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.50 కోట్లు మాత్రమే విడుదల చేశారు. రాయితీల కోసం, ప్రోత్సాహకాల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అంటే ఏ విధంగా బలహీన వర్గాల వారిని ఇబ్బందులు పెడుతున్నారన్నది, ఏ విధంగా సమాజంలో అన్ని వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందడానికి ఈ చర్యలు ఉపయోగపడతాయనేది ఒకసారి ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. యస్.సి వ్యవసాయిక పారిశ్రామికవేత్తలకు పూచీకత్తు లేని రుణం మంజూరు కోసం రూ.250 కోట్లతో ప్రత్యేక ట్రస్టు రిజర్వ్ బ్యాంకు అనుమతించినా నిధులు కేటాయించడంలో మాత్రం జీరో ఉందనే సంగతి గుర్తుచేస్తున్నాను. స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డిగారు గతంలో యస్.సి, యస్.టిలను కూడా అందరు పారిశ్రామిక వేత్తల మాదిరిగా మేం ముందుకు తీసుకపోతామని చెప్పడం జరిగింది. రిజర్వ్ బ్యాంకు రూ.250 కోట్లతో ప్రత్యేక ట్రస్టును ఏర్పాటు చేసుకోమని అనుమతించినా గాని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదన్న సంగతి గుర్తుచేస్తున్నాను.

మ. 1.40

యస్.సి.లకు బడ్జెట్‌లో రూ.1580.00 కోట్లు కేటాయించి, విడుదల చేసింది కేవలం రూ.500.00 కోట్లు మాత్రమేననే విషయాన్ని కూడా గుర్తుచేస్తున్నాను. ఈరోజున మనం మన, మన జిల్లాల్లో నియోజకవ ర్గాల్లో చూస్తున్నాం ఏమిటంటే, యస్.సి., యస్.టి., లకు, మహిళలకు సంబంధించిన, వికలాంగులకు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన కార్పొరేషన్ల పరిస్థితిని చూస్తున్నాం. మనం ఏ ఒక్క కార్పొరేషన్ ద్వారా కూడా ఏ ఒక్కరికి కూడా లబ్ధిచేకూర్చే విధంగా చేయలేనటువంటి పరిస్థితి వుంది. ఏ ఒక్కరికి కూడా మనం ఏ ఒక్క కార్పొరేషన్ ద్వారా కూడా రుణాన్ని ఇప్పించలేకపోతున్నాం. మనం ఈరోజున గ్రామాలకు వెళ్లి ఎక్కడ సమావే శాలు పెట్టినా, అక్కడి ప్రజలు తమకు యస్.సి., యస్.టి., బి.సి. కార్పొరేషన్ ద్వారానైనా, వికలాంగుల కార్పొరే షన్ ద్వారా గానీ, మైనారిటీ కార్పొరేషన్ ద్వారానైనా రుణాలు ఇప్పించమని మనల్ని కోరుతున్నారు. ఈరోజు వరకు ఏ ఒక్క లబ్ధిదారునికైనా మనం న్యాయం చేసినామా, రుణం ఇప్పించామా ఆలోచించాల్సిందిగా నేను కోరు తున్నాను.

అదేవిధంగా సంక్షేమ హాస్టళ్ల విషయానికొస్తే, కొన్ని, కొన్ని నియోజకవర్గాల్లోని సంక్షేమ హాస్టళ్లలో మనతో పాటుగా కొంత మంది మంత్రులు కూడా రాత్రిళ్లు అక్కడే నిద్రపోయి, అక్కడి పరిస్థితులను కళ్లారా చూశారు. అక్కడ ఎంత దుర్భర పరిస్థితి వుందంటే చెప్పనలవికాదు. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైన కూడా, ఈ విధంగా విద్యార్థులు బాధపడుతున్నారంటే మనం అందుకు తలదించుకునే పరిస్థితి వుందనేది

మీకు స్పష్టంగా తెలియజేస్తున్నాను. కొన్ని హాస్టళ్లలో బాత్‌రూమ్‌లుంటే కరెంటు వుండదు, కరెంటు వుంటే బాత్ రూమ్స్ వుండవు. అలాగే విద్యార్థులకు చెల్లించాల్సిన మెస్ చార్జీలను వార్డన్లు తప్పుదారి మళ్లించే వారిని సరుకులను స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్న వారిని అజమాయిషి చేసే విధంగా, వారిపైన చర్యలు తీసుకునే విధంగా, అందుకు అవసరమైన యంత్రాంగం కూడా ప్రభుత్వానికి సరిగా లేదనే విషయాన్ని పరిస్థితినైనా ఒప్పుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వానికి ఎంతైనా వుందని నేను కోరుతున్నాను.

ఈవిధంగా సంక్షేమానికి సంబంధించిన బడ్జెట్‌ను చూసినట్లైతే, ఇదివరకే, సంక్షేమ హాస్టళ్ల మరుగుదొడ్లకు, మరమ్మత్తులకు సంబంధించి పాతబకాయిలే ఇంకా రూ.80.00 కోట్ల మేరకు ప్రభుత్వం చెల్లించాల్సి వుంది. ఈ పాత బకాయిలకే కేటాయించిన రూ.80.00కోట్లు పోతే, ఇంకా మరమ్మత్తులకోసం, వేరే ఇతర వాటికి ఉపయోగపడే విధంగా ముందుగు వెళ్లడానికి ఏవిధంగా నిధులు పెంచుతారో, ఏ విధంగా ఆ యొక్క విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వుండి వారి చదువును కొనసాగిస్తారో, విద్యలో విద్యార్థులు ఏ విధంగా ముందుకుపోతారో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం వుంది.

అదేవిధంగా మహిళా సంక్షేమానికి సంబంధించి, స్వయం సహాయక బృందాలకు సంబంధించిన పావలా వడ్డీ పథకానికి రూ.550.00కోట్లు అవసరమని అంచనా వేయగా, కేవలం రూ.200.00 కోట్లు మాత్రమే ఈ సంవత్సరపు బడ్జెట్‌లో కేటాయించారు. ఈ కేటాయించిన మొత్తం పాత బకాయిలకే ఈ నిధులు సరిపోతాయి తప్ప, ఈ సంవత్సరానికి పావలా వడ్డీ పథకానికి ఏ విధంగా ప్రభుత్వం న్యాయం చేస్తుందో తెలియజేయాల్సిన అవసరం వుంది. ఇప్పటికే బయట ఎక్కడ చూసినా, టి.వి.ల్లో చూసిన, పత్రికల్లో చూసినా పెద్ద, పెద్ద ప్రకటనలిస్తుందీ ప్రభుత్వం. కానీ, బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు చూస్తే మాత్రం, పాత బకాయిల చెల్లింపులకే పావలా వడ్డీ పథకం నిధులు వున్నాయి తప్ప, క్రొత్తగా మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ఏ విధంగా కట్టుబడి వుందో తెలియజేయాల్సిందిగా నేను కోరుతున్నాను.

అదేవిధంగా పెన్షన్ల విషయంలో ఒకసారి మనం ఆలోచన చేసినట్లైతే, ఈరోజున రేషన్ కార్డుల ఏరివేత విషయంలోగానీ అదేవిధంగా పెన్షన్ల ఏరివేత కార్యక్రమంలోగానీ, ప్రభుత్వం ఏ ఒక్కరికి అన్యాయం చేయదని చెబుతున్నారు. కానీ, జిల్లాలో జరిగే డి.ఆర్.సి. సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ఆ విషయంపై అధికారులను నిలదీస్తే, వాళ్లు మాకు ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాల మేరకే మేము నడుచుకుంటున్నామని, నిలుపుదలచేయమని ఆదేశాలొచ్చాయని, వాటి ప్రకారంగానే మేము నడుచుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు. మొత్తం క్యాన్సిల్ చేయడంలేదని అధికారులు చెబుతున్నారు. పెన్షన్ల విషయంలో ఈరోజు వరకు మా వద్ద వున్న సమాచారం ప్రకారం, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లను మంజూరు చేసింది, ఈరోజున ఆ అవసరం తీరిపోయింది, అధికారాన్ని కట్టబెట్టారు కాబట్టి, వారికిచ్చే మొత్తం 1,78,000 పెన్షన్లను రాష్ట్ర వ్యాప్తంగా నిలిపివేయడం జరిగిందనే సంగతిని నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికల తరువాత ఇంకోమాటప్రజలకు చెబుతూ, ఏ విధంగా ఈ ప్రభుత్వం వారిని మోసం చేస్తోందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

తరువాత పావలా వడ్డీ పథకంలో ప్రభుత్వం దాదాపు తొమ్మిది శాతం వడ్డీని భరించాల్సి వుంటుంది. ఈ తొమ్మిది శాతం వడ్డీని ప్రభుత్వం భరించాలంటే, రూ.800.00 నుంచి రూ.900.00 కోట్ల మేరకు నిధులు అవస

రమవుతాయి. కానీ బడ్జెట్‌లో దాని నిమిత్తం కేటాయించిన రాయితీ మొత్తం మాత్రం, కేవలం రూ.200.00 కోట్లే. ఇది ఏవిధంగా సరిపోతుందో ఒకసారి ఆలోచించాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సంక్షేమం విషయంలో, రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలకనుగుణంగా, మొత్తం నిధుల్లో షెడ్యూల్డ్ కులాలకు 16.20 % నిధులు, షెడ్యూల్డ్ తెగలకు 6.60%, అదే విధంగా వికలాంగులకు 3% శాతం నిధులను ప్రభుత్వం ఇవ్వాల్సినటువంటి అవసరం వుంది. కానీ, కేటా యింపులు మాత్రం భారీగా చూపిస్తూ, నిధుల ఖర్చుకు వచ్చేటప్పటికి మాత్రం ఈ దామాషా పద్ధతిని తుంగలో తొక్కుతుందీ రాష్ట్ర ప్రభుత్వం అనే సంగతిని నేను గుర్తు చేస్తున్నాను. ఇప్పటికైనా గానీ, నేను ప్రభుత్వాన్ని కోరు తున్నదేమిటంటే, రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలకనుగుణంగా, యస్.సి., యస్.టి., వికలాంగుల సంక్షేమానికి కల్పించినటువంటి హక్కులను మనం కాలరాయకుండా, వాళ్లకు న్యాయం చేయాల్సివుంది. సమాజంలో వేరే వర్గాల వారు ఆర్థికంగా ఏ విధంగా ముందంజలో వున్నారో, వీళ్లనుకూడా అన్ని రంగాల్లో ముందుకుతెచ్చే విధంగా వారిని ప్రోత్సహించాల్సినటువంటి అవసరం వుందని, సరైన పద్ధతుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుని, వాళ్ల సంక్షేమానికి దామాషా పద్ధతిన నిధులు కేటాయించి వారికి చేయూతనివ్వాలని, నేను ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

అదేవిధంగా, 2010-11వ సంవత్సరపు బడ్జెట్‌లో దళితులకు రూ.6530.00 కోట్లు, గిరిజనులకు రూ.2660.00 కోట్ల నిధులు కేటాయించి, యస్.సి., యస్.టి., నోడల్ ఏజెన్సీలో జమ చేయాలని చాలా స్పష్టంగా వుంది. కానీ, ఈ రకంగా కేటాయింపులు లేకపోవడంతో యస్.సి., యస్.టి., వర్గాల అభ్యున్నతి ఆశించిన స్థాయిలో లేదన్నది మన కళ్లకు కొట్టొచ్చినట్టు కనబడుతోంది. అందుకే నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేదేమిటంటే, ఏదైతే ప్రభుత్వం వారి సంక్షేమానికి నిధులు కేటాయించిందో, ఆ నిధులను పూర్తిగా ఖర్చుచేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని నేను మీద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా ''రాజీవ్ యువ శక్తి పథకం'' విషయానికొస్తే, ఎన్నికలకు ముందు ఆ పథకం ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి, రాష్ట్రంలో ఎంతో మంది యువకులకు మేలు చేసి, వాళ్లకు ఉపాధి కల్పిస్తామని చెప్పినటు వంటి ఈ ప్రభుత్వం, ఎన్నికల్లో ప్రజలచేత, యువకుల చేత ఓట్లు గడించి, అధికారం చేపట్టిన తరువాత, నిరు ద్యోగ యువతకు శిక్షణ ఇప్పించేందుకు సంస్థలను ఎంపిక చేసింది. వేల మంది పేద విద్యార్థి యువకులు ఎంతో ఆశతో, ట్రైనింగ్‌చేసినట్లైతే మాకు భవిష్యత్తు బాగుంటుంది, మాకు ఉపాధి దొరకుతుంది, మా కాళ్లమీద మేం నిల బడతామనే ఆశతో ముందుకు వచ్చి ఇంటర్వ్యూలకు వస్తే, ప్రభుత్వం సంస్థలనైతే ఎంపిక చేసింది కానీ, ఆ తరు వాత ఆ విషయంలో నిధులు కేటాయించక ఇచ్చిన మాటను ప్రభుత్వం విస్మరించి, ఎంతో మంది నిరుద్యోగులకు నిరాశ కల్గించిందనే సంగతిని నేను ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. ఇప్పటికైనా అలాంటి నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకోకుండా, వారికి న్యాయం జరిగే విధంగా సంస్థలకు నిధులను కేటాయించి, వారికి ట్రైనింగ్ క్లాసులు మొదలయ్యే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. రెండే ళ్లలో పది లక్షల మంది యువతీయువకులకు ఉపాధి కల్పిస్తామని ఈ ప్రభుత్వం 2007వ సంవత్సరంలో ''ఉద్యోగ శ్రీ'' పథకాన్ని ప్రారంభించింది. కానీ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇప్పుడు ప్రభుత్వం చూపి స్తున్నటువంటి మార్గాలు చూస్తే, ఇంకో పది, పదహేనేళ్లైనా ఆ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితి లేదనే విషయం స్పష్టంగా కనబడుతోంది. అందుకే నేను ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేదేమిటంటే, గతంలో ప్రభుత్వం ఈ యొక్క బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సంబంధించి చాలా కార్పొరేషన్లు, ఫెడరేషన్లను ఏర్పాటు చేసింది.

ప్రతి కులానికి ఒక కార్పొరేషన్, ఒక ఫెడరేషన్‌ను ప్రారంభించింది. మత్స్యకారుల అభివృద్ధి సహకార ఫెడరేషన్ గానీ, గొర్రెల,మేకల కాపర్ల అభివృద్ధి ఫెడరేషన్‌గానీ, అదేవిధంగా వడ్డెర కులాల ఫెడరేషన్‌గానీ, పూసల, దాసరి, కృష్ణ బలిజ ఫెడరేషన్స్ గానీ, సగర సహకార సంస్థ గానీ, అదేవిధంగా వాల్మీకి, బోయ ఆర్థిక సహకార సంస్థలు గానీ, బట్రాజుల సహకార సంఘంగానీ ఈరకంగా గతంలో వున్నవే గాకుండా, రజక, నాయిబ్రాహ్మణ సహకార సంఘాలు, ఫెడరేషన్లు రాష్ట్రంలో వచ్చాయి. ఆ యొక్క ఫెడరేషన్లకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రభుత్వ కేటాయింపులు చూసినట్లైతే, కేవలం మీద తిరిగే ఫ్యాన్లకు, క్రింద కూర్చున్నే ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతుంది తప్ప, ఏ ఒక్కరికి కూడా ఆ ఫెడరేషన్స్ ద్వారా ఉపాధిని కల్పించలేనటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వానికి వుంద నేది స్పష్టంగా మనకు బడ్జెట్ కేటాయింపుల్లో కనబడుతోంది.

(ప్రతిపక్షసభ్యుల నుంచి చప్పట్లు)

ఇప్పటికైనా ఈ ప్రభుత్వాన్ని నేను దయచేసి కోరేదేమిటంటే, అన్ని కులాల వారికి ఈ ఫెడరేషన్స్‌లో న్యాయం జరిగే విధంగా వాటికి నిధులను కేటాయింపులు పెంచాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఉదాహరణకు మత్స్యకారుల సహకార అభివృద్ధికి సంబంధించిన ఫెడరేషన్‌ను మనం చూసినట్లైతే, నీటిలో నుంచి చేపను ఒడ్డుకేస్తే, అది ఏ విధంగా గిలగిలా కొట్టుకుంటుందో, ఆ ఫెడరేషన్ కూడా ఆవిధంగా గిలగిలా కొట్టుకునేటటువంటి పరిస్థితిని ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించిందనే సంగతిని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అందుకే "అద్దంలో చందమామను చూపించినట్టుగా" రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల అభి వృద్ధిని చూపిస్తోంది. దయచేసి నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, దయచేసి ఆ ఫెడరేషన్‌కు ఇప్పటికైనా నిధులు కేటాయించి మత్స్యకారులను ఆదుకోవాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా గొర్రెల, మేకల కాపర్ల సహకార అభివృద్ధి ఫెడరేషన్ విషయంలో, గొర్రెల,మేకర్ల కాపర్ల అభివృద్ధికి సంబంధించి, "గొర్రె తోక బెత్తెడే" అన్న చందాన, ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపు వుంది. దయ చేసి మంత్రివర్యులు, ప్రభుత్వం ఆలోచించి, వెంటనే గొర్రెల, మేకల కాపర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారికి ఇదివరకు "గొర్రె కాపర్ల ఎక్స్‌గ్రేషియా పథకం" ఏవిధంగా వుండేదో, దాన్ని మరల పునరుద్ధరించి, ఆ పథ కానికి నిధులను మంజూరు చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. గతం లో వున్న గొర్రెల బీమ పథకాన్ని కూడా ప్రభుత్వం రద్దు చేసింది. దయచేసి ఆ రద్దు చేసిన గొర్రెల బీమ పథకాన్ని మరల పునరుద్ధ రించండి. పునరుద్ధరించి మళ్లీ గొర్రెల కాపర్లకు గొర్రెలు చనిపోతే ఎక్స్‌గ్రేషియ వచ్చే విధంగా చర్యలు తీసుకోవ ల్సిందిగా నేను ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

గతంలో అధికారంలో వున్నప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

మ.1.50

అధ్యక్షా, ఏదైతే వారికి గొర్రెల బీమా పథకం వర్తిస్తుందో దానిని కూడా రద్దు చేశారు. దయచేసి మీరు ఆ రద్దును ఉపసంహరించుకోండి. మళ్లీ వారికి ఎక్స్‌గ్రేషియా వచ్చే విధంగా మీరు చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం హయాంను మేము గుర్తు చేస్తున్నాం, ఆ రోజు జన్మభూమి కార్యక్రమములో ఊరూరా క్యాంప్‌లు పెట్టి నట్టల మందులు అందించి మేము గొర్రె కాపరులను ఆదుకున్న

సంగతిని మేము గుర్తు చేస్తున్నాము. దయచేసి మీరు రద్దును మానండి. దయచేసి వారికి న్యాయం జరిగే విధంగా మీరు చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. వడ్డెర ఫెడరేషన్ విషయానికి వస్తే బుల్డోజర్ మరియు ప్రొక్లైనర్‌ల క్రింద నలిగిపోతున్నటువంటి ఈ వడ్డెర్ల బ్రతుకులను మార్చడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ఈ అణగారిన వడ్డెర్లను ముందుకు తీసుకొని వెళ్లడానికి వారికి నిధులు కేటాయించి, వారికి సహకరించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా భూసర, దాసరి, కృష్ణ బలిజా ఫెడరేషన్ వారికి 25 లక్షలు రూపాయలు కేటాయించారు. తాంబూలం ఇచ్చాం తన్నుకు చావండి అనే రకంగా ఈ ప్రభుత్వం ఆలోచన ఉందనే సంగతిని నేను గుర్తు చేస్తున్నాను. నేను ముఖ్యమంత్రి గారిని ఒకటే కోరుతున్నాను, ఇలాంటి చేతి వృత్తులు, కుల వృత్తుల మీద బ్రతుకుతున్నటువంటి వారిని మీరు ఆదుకోవల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు దాటి పోయినా మీరు ఇంకా అణగారిన కులాల వారిని ఈ సమాజంలో ఛీత్కారాలకు గురి చేస్తున్నారు. దయచేసి వీరిని అన్ని రంగాలలో ముందుకు తీసుకొని వెళ్లే విధంగా ఈ ప్రభుత్వం ఆలోచించి నిధులు కేటాయించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. రజక సహకార సంస్థ గురించి సార్, అర చేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకమని అన్నట్లు ఈ బడ్జెటు కేటాయింపు ఉంది. నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఇప్పటికైనా దయచేసి. ఈ రజక సహకార సంస్థకు తగినన్ని నిధులు ఇచ్చి ఆదుకోవాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. వాల్మీకి, బోయ ఫెడరేషన్ వారికి 25 లక్షలు రూపాయలు కేటాయించారు. కేవలం ప్రతి దానికి వారి జీతా భత్యాలు, ఆఫీసుల అద్దెలు చెల్లించడానికి తప్ప ఆ సంఘం వారికి ఎలాంటి ఉపాధి కల్పించే పనులు దీనిలో లేవు, దయచేసి బడ్జెటును పెంచండి. అన్ని వర్గాలను ముందుకు తీసుకొని పోయే విధంగా చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భట్రాజుల సహకార సంఘం వాళ్లను ఊళ్లలో చూసినట్లైతే వాళ్లు కూలీలుగా ఉన్నారు, బస్తీలలో చూసినట్లైతే అడ్డా జీవనం గడుపుతున్నారు. అలాంటి వారికి కూడా కేవలం 25 లక్షలు రూపాయలు అనవాయితీగా ఇస్తున్నామని చెప్పుకోవడానికే ఇస్తుంది తప్ప, ఈ ప్రభుత్వం వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. దయచేసి నిధులను పెంచి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని నేను కోరుతున్నాను. నేను చిన్న సూచనలు చేస్తున్నాను. ఈ రోజు ప్రత్యేక సామాజిక రక్షణ చట్టం జనాభా ప్రాతిపదికన నిధులు, ఈ వృత్తిలోకి బహుళ జాతి సంస్థలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెద్ద పెద్ద బహుళ జాతి సంస్థలు ఈ రోజు ఈ వృత్తిలోకి ప్రవేశించి కుల వృత్తుల, చేతి వృత్తుల వారి జీవితాలను దుర్భరం చేస్తున్నారు. దయచేసి వాళ్లను కట్టడి చేసి వీరికి న్యాయం చేయాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. వారి పిల్లలకు విద్య, ఉపాధి కల్పించడంతో పాటు వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి బడుగుల జీవితాలలో వెలుగులు నింపవల్సిందిగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

మధ్యాహ్న భోజన పథకం గురించి సార్. మధ్యాహ్న భోజన పథకం పేద పిల్లలు ఎవరైతే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారో వారిని కూలీకి పోకుండా చేసి, మధ్యాహ్న భోజనం పెట్టినట్లైతే డ్రాప్ అవుట్స్ తగ్గుతాయనే మంచి ఉద్దేశంతో ఈ పథకాన్ని చేపడితే దానికి కొన్ని నెలల నుంచి నిధులు ఇవ్వకుండా, బిల్లులు చెల్లించడం లేదనే ఒకే ఒక కారణంతో విద్యార్థులకు నీళ్లతో కూడిన చారు పోసి భోజనం పెడుతున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలను హాస్టళ్లలో వంటలు వండడానికి నియమించడం జరిగింది. అలాంటి మంచి కార్యక్రమానికి కూడా నిధులివ్వకుండా, ప్రభుత్వం సుమారు రూ. 400.00 కోట్ల బకాయిలు వుందన్న సమాచారాన్ని మనం నిత్యం టి.వి.ల్లో, పత్రికల్లో వార్తా కథనాలను చూస్తున్నాం. బిల్లుల చెల్లింపు విషయమై బాధితులు కలెక్టర్ల కార్యాలయాలకు వెళ్లితే, పోలీసులతో లాఠీచార్జ్ చేయించింది ప్రభుత్వమనే సంగతిని నేను ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను. అంతేగాకుండా వాళ్లపై అక్రమ కేసులను బనాయించింది ఈ ప్రభుత్వమనేది కూడా నేను

స్పష్టం చేస్తున్నాను. దయచేసి హాస్టళ్లలో విద్యార్థులకు వంటలు వండిపెట్టిన డ్వాక్రా మహిళా సంఘాలకు బకాయిపడ్డ మొత్తాన్ని వెంటనే చెల్లించేందుకు, అదేవిధంగా విద్యార్థులకు మంచి పౌష్టికాహారం, కోడిగుడ్లను అందించేందుకు చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. అదేవిధంగా విద్యార్థులకు సంబంధించిన మెస్ చార్జీలుగానీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ గానీ, గతంలో ప్రభుత్వం బకాయిపడిన అన్నింటిని వెంటనే చెల్లించాలని కూడా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి ఒక విషయాన్ని తీసుకువస్తున్నాను, ఏమిటంటే, గతంలో స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, ప్రభుత్వం అన్నివర్గాల వారి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తుందని, ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేస్తుందని చెప్పారు. కానీ, వారు ప్రజలకు చెప్పిన మాటలను ఈ ప్రభుత్వం ఎందుకు తుంగలో త్రొక్కుతుందని నేను అడుగుతున్నాను. ఇప్పటికైనా వారి ఆత్మకు శాంతి చేకూరాలంటే, వారు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాన్ని చిత్తశుద్ధితో నెరవేర్చి, మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

అలాగే హౌసింగ్ విషయంలో, ఈనాడు పెరుగుతున్న ధరల పరిస్థితిని మనం చూసినట్లైతే ఇనుము, ఇసుక, ఇటుక మరియు సిమెంట్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. యూనిట్‌కాస్ట్‌ను మాత్రం ప్రభుత్వం పెంచడం లేదు. ఈయొక్క పెరుగుతున్న ధరలకనుగుణంగా పేదవాడు ఏవిధంగా ఇంటిని నిర్మించుకోవాల్సి వుందో, ఏ విధంగా పెరుగుతున్న ధరలకు భిన్నంగా ప్రభుత్వం ఇచ్చే యూనిట్‌కాస్ట్ ధరకు ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందో కూడా ఒకసారి ప్రభుత్వం ఆలోచన చేసుకోవాల్సిన అవసరం వుందని నేను కోరుతున్నాను.

దయచేసి, ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారి దృష్టికి మీద్వారా ఒకటే విషయాన్ని తీసుకువస్తున్నాను. ఏమిటంటే, దేశంలోని ఈ రాష్ట్రంలో ఒక మంచి ఉద్దేశంతో పూరిగుడిసెల్లో నివాసం వుంటున్న నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఆలోచన చేసిన ఈ గృహ నిర్మాణ పథకాన్ని, మనం పెరిగిన ధరలకు అనుగుణంగా యూనిట్‌కాస్ట్‌ను పెంచి పేదవాడికి ఒక గూటిని సమకూర్చవలసిన కనీస బాధ్యత ప్రభుత్వంపైనా వుంది. ఆ విధంగా యూనిట్ కాస్ట్‌ను పెంచాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

అదేవిధంగా, ఏదైతే నేను ఇప్పటికే ప్రస్తావించానో, ఆ ఆర్థికంగా వెనుకబడిన బలహీనవర్గాల వారికి ఆనాటి ప్రభుత్వం, స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారి నాయకత్వంలోని ప్రభుత్వం 1982వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత, ఆరోజు రాజకీయంగా, ఆర్థికంగా వాళ్లను ముందుకు తీసుకుపోవాలనే ఒకే ఒక ఉద్దేశంతో, 33% రిజర్వేషన్ పద్ధతిని స్థానికసంస్థల్లో కల్పించినటువంటి ఘనత, అదే విధంగా 20% రిజర్వేషన్ కల్పించిన ఘనత స్వర్గీయ ఎన్.టి.రామారావు గారికే చెందిందని నేను ప్రభుత్వం దృ ష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా సామాజికంగా వాళ్లను ముందుకుతీసుకుపోవాలనే ఉద్దేశంతో మంత్రిమండలిలో మరియు పార్టీ పదవులలో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కూడా అవకాశం కల్పించి, కేవలం అవకాశం కల్పించడమే గాకుండా మంచి, మంచి శాఖలను కూడా వాళ్లకు కేటాయించిన సంగతిని, వారి గౌరవాన్ని కాపాడినటువంటి ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన మంచి పనిని ఈ సందర్భంగా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడు నేను ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తిచేస్తున్నాను.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి అరవై సంవత్సరాలు దాటినప్పటికి, ఈనాటి రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పేదల సంక్షేమం కోసం కేవలం అంకెల గారడితోటే కేటాయింపులు చేస్తుందే తప్ప, ప్రభుత్వం కేటాయింపులకు అనుగుణంగా నిధులను ఖర్చుపెట్టడం లేదు. ఆ విషయంలో ఏ కేటాయింపులైతే యస్.సి., యస్.టి., మైనారిటీస్ సంక్షేమానికి ప్రభుత్వం కేటాయించిందో, ఆ డబ్బులను నిజానికి ఖర్చుపెట్టడం లేదు. మనం ఏ సబ్ ప్లాన్ గురించి మాట్లాడుకుంటున్నామో, ఆ యొక్క ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించి, వాటితో హుస్సేన్‌సాగర్ సుందరీకీకరణను, ఔటర్ రింగ్ రోడ్డ్ పనులకు, హుస్సేన్‌సాగర్‌లోని మురికి నీటి శుద్ధికి నిధులను ఖర్చుచేస్తున్నారు. అందుకే నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేదేమిటంటే, బడుగు, బలహీన మరియు యస్.సి.,యస్.టి.,మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన నిధులను వారి సంక్షేమానికే వినియోగించి, వారిని అన్ని రంగాల్లో ముందంజవేసే విధంగా చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

సార్, ఇప్పటికే వున్న పరిస్థితిని రాజకీయంగా చూసినట్లైతే, రాష్ట్రం తరుపున కేంద్ర మంత్రి వర్గంలో ఏ ఒక్క బి.సి. వర్గానికి చెందిన వారికి స్థానం కల్పించలేదనే విషయాన్ని నేను ఈ సందర్భంగా మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతటి దౌర్భాగ్యపరిస్థితి మన రాష్ట్రానికి కల్గిందని కూడా నేను తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER You should not comment about the Government of India. That is not correct.

శ్రీ జి. గోవర్ధన్ః అధ్యక్షా, ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను, ఏమిటంటే, మైనారిటీల సంక్షేమ విషయంలో సచార్ కమిటీ స్పష్టంగా ఒక నివేదికను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు, పది కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చుచేసి, వారి కోసం ప్రత్యేకంగా ఆనాడు పబ్లిక్‌గార్డన్ ఎదురుగా హజ్ భవనాన్ని నిర్మించింది. కానీ ఆ హజ్ భవనాన్ని మార్చివేసి స్టార్ హోటల్ నిర్మాణం చేయాలనేవిధంగా ఈనాటి ప్రభుత్వం పూనుకుంటే, ప్రతిపక్షంగా మేము ఆ ఆలోచనకు వ్యతిరేకంగా పోరాడడం జరిగిందనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అదేవిధంగా ఈనాడు వున్నటువంటి మైనారిటీ సోదరులు, మైనారిటీ వర్గాలు ఈనాటికి కూడా నూటికి తొంభై శాతం ఇంకా కడుబీదపరిస్థితిలో, కటిక దారిద్ర్యంలోనే బ్రతుకు జీవితాన్నిగడుపుతున్నారనే విషయాన్ని కూడా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.2.00

వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఇప్పటికైనా పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఏ విధంగా వున్నాయో అంతకు ఎక్కువ ఖర్చు చేయాలి. నేను ఈ ప్రభుత్వాన్ని ఒకటే డిమాండు చేస్తున్నాను, 5 సంవత్సరాల నుంచి ఒక ప్రాధాన్యత గల రంగంగా సంక్షేమ రంగాన్ని తీసుకోలేదు. వాళ్లకు కొన్ని ప్రాధాన్యతలను పెట్టుకుని, పూర్తిగా సంక్షేమ రంగాన్ని విస్మరించింది. తెలు గుదేశం ప్రభుత్వ హయాములో సంక్షేమ రంగాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకుపోతే, ఈ 5 సంవత్సరాల కాంగ్రెసు ప్రభుత్వ హయాములో సంక్షేమ రంగాన్ని కాస్తా సంక్షోభ రంగంగా మార్చేరు. నేను ముఖ్యమంత్రి గారిని రిక్వెస్టు చేస్తున్నాను, సమాజంలో అన్ని వర్గాల వారికీ ఏ విధంగా మనము నిధులు కేటాయిస్తున్నామో వీరికి కూడా ఆ విధంగా కేటాయించి, వీరికి సమాజంలో ఒక మంచి జీవితం విద్య, ఉద్యోగ రంగాలలో

కల్పించాలని కోరుతున్నాను. జనాభాలో 80 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాల సంక్షేమ రంగాన్ని విస్మరిస్తే రాబోయే రోజులలో ఈ ప్రభుత్వం ఖచ్చితంగా సంక్షోభంలో కూరుకుపోతుందని హెచ్చరిస్తూ, ఈ అవకాశం ఇచ్చి నందుకు మీకు మరో సారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER: Now, the House is adjourned to meet again at 9-00 a.m. on Wednesday the 17th March, 2010.

(Then at 2.02 p.m. the House adjourned to meet again at 9-00 a.m. on Wednesday the 17th March, 2010. )